The
Andhra Pradesh Legislative Assembly
Debates

[Part II-Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

50th day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 24th March 1958

The House met at Half Past Eight of the Clock.

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(See Part I)

BUSINESS OF THE HOUSE

శ్రీ బసవమానయ్య (అందోలు) :- 74వ రూలు క్రింద ఈ నెల 14వ తేదీన నేనొక తీర్మానమిచ్చాను. దానినిగురించి ఏమైనా చెబుతారా ?

మిస్టర్ స్పీకర్ :- నేను ఈ విషయము పరిశీలించాను. శ్రీ బసవమానయ్యగారిచ్చిన తీర్మానం డిజ్ఎలవ్ చేస్తున్నాను. It is a question relating to one individual.

శ్రీ బసవమానయ్య :- నేనిచ్చిన తీర్మానమును చదివి సభవారికి వినిపించ గోరుతాను.

మిస్టర్ స్పీకర్ :- దా[illegible]వలసిన ఆవశ్యకత నాకైలేదు. ఆ తీర్మానమును డిజ్ఎలవ్ చేస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం): On a point of information, Sir, ఇప్పుడు (రాజ్యసభకు) జరుగుతున్న ఎన్నికలలో, అధ్యక్షులవారు ఓటు వేయుట జరిగిందా ? అటుల జరగవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ :- జరగవచ్చును. నేను ఆ పార్టీనుంచి రిజైన్ చేయలేదు. కనుక నా ఇష్టముచొప్పున వోట్ ఇవ్వవచ్చును.

ఆర్థికమంత్రి (డాక్టర్ బి. గోపాలరెడ్డి) :- ఏమైనప్పటికీ అసెంబ్లీ సభ్యులు కాబట్టి ఇవ్వవచ్చును. As a member of the Assembly, you are entitled to vote.

మిస్టర్ స్పీకర్ :- ఆలోచిస్తాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :- అధ్యక్షులు నిష్పక్షపాతంగా ఉండాలి కనుక అన్ని పార్టీలకు ఓటు యివ్వమని కోరుతున్నాము. (నవ్వు.)

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్) :- అసెంబ్లీలో ఓట్లు కాన్వాస్ చేయవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ :- ఇక్కడ చేయకూడదు.

Statement of Supplementary Demands for Grants 1957-1958.

Dr. B. Gopala Reddy: Mr. Speaker, Sir, I beg to present the Statement showing Supplementary Demands for Grants in respect of the Budget for 1957-58.

దీనిలో ప్రత్యేకంగా చెప్పవలసిన విషయాలు ఏమిలేవు. ముఖ్యంగా 70 లక్షల రూపాయలు Famine Relief Item ఉన్నది. Flying club కు యిచ్చిన విషయాలు ఉన్నవి. మొత్తంమీద అన్ని డిపార్టుమెంట్సులో కొత్తగా యిచ్చిన అలవెన్సు రు. 12 లు. దానివల్ల అదనంగా అయ్యే ఖర్చుకు సొమ్ము కావలసియున్నది. Irrigation క్రింద K. C. Canal improvement కు కావలసిన మొత్తాలు ఈ సప్లిమెంటరీ స్టేటుమెంట్సులో యిచ్చారు. దీనినిగురించి ప్రత్యేకించి దీర్ఘోపన్యాసము చేయవలసిన అవసరం లేదు. మొదట అనుకున్న మొత్తాలు చాలక కొత్త items క్రింద తీసుకొన్నప్పుడు కొత్త సప్లిమెంటరీ డిమాండ్సు చేయడం కాన్‌స్టిట్యూషన్ క్రింద రివాజు అయింది. దానిక్రింద ఇది ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker: Statement presented to the House.

BUDGET-DEMANDS FOR GRANTS

Demand No. XXVIII-Civil Works-Rs. 6,41,89,800.

Demand No. XLV-Capital Out-lay on Civil Works
Rs. 3,74,41,400

The Minister for Communications (Sri M. Narsing Rao): Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 6,41,89,800 under Demand No. XXVIII-Civil Works."

"That the Government be granted a sum not exceeding Rs. 3,74,41,400 under Demand No. XLV - Capital Outlay on Civil Works."

Mr. Speaker: Motion moved.

శ్రీ యమ్. నరసింగరావు: అధ్యక్షా! రెండు డిమాండ్సు ప్రతిపాదించినాను. డిమాండు 28 క్రింద రు 6,41,89,800 చూపించబడినది. ఇందులో కొన్ని వివరాలు మనవిచేస్తాను. రోడ్లపైన ఎక్కువడబ్బు ఖర్చు అవుతుంది. కొద్దిడబ్బు బిల్డింగ్సుపైన ఖర్చు అవుతుంది. డిమాండ్ 45 క్రింద ఖర్చుఅయ్యే డబ్బులోనుంచి ఎక్కువ భాగము బిల్డింగ్సుకు ఖర్చు అవుతుంది. కొద్దభాగము రోడ్లకు ఖర్చు అవుతుంది. డిమాండు 28లో ఏ ఏ పద్దుక్రింద ఎంతడబ్బు కేటాయించబడినదీ సభ్యులు చదివే వుంటారు. నేషనల్ హైవేస్ క్రింద రు. 1,34,15,000; స్టేట్ హైవేస్ రు. 2,86,000 లు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్సు రు. 17,12,000లు; ఇతర డిస్ట్రిక్ట్ రోడ్లు రు. 95,000; సెంట్రల్ రోడ్ ఫండ్ వర్క్సు రు. 11,00,000లు; Inter State roads of economic importance Rs. 9,40,000; Roads in sugar cane areas రు. 20,00,000; Ordinary roads & evenues Rs. 2,95,000. షుమారు 2 కోట్ల రూపాయలు construction గురించి కేటాయించబడింది. Maintenance కు 2 కోట్ల 12 లక్షల రూపాయల చిల్లర కేటాయించబడింది. తెలంగాణాకు రు. 53,28,000లు; ఆంధ్రప్రాంతానికి రు. 1,51,98,000 రోడ్ల మైంటెనెన్సుకు కేటాయించబడింది. క్రిందటి సంవత్సరం అంకెలతో పోల్చిచూస్తే, కొంతడబ్బు యీ సంవత్సరం ఎక్కువ కేటాయించబడినట్లు సభ్యులు గమనించి ఉండవచ్చు.

నిరుటి సంవత్సరం sugar-cane areas లో ఖర్చు చేయడానికి, అక్కడ రోడ్ల మరమ్మతులకు వేరే కేటాయించలేదు. ఈ సంవత్సరం రు. 20 లక్షలు కేటాయించబడింది. Maintenance గురించి ఈ సంవత్సరం రు. 40 లక్షలు ఎక్కువ పెట్టారు. తెలంగాణా ప్రాంతం రోడ్లకు రు. 10 లక్షలు, ఆంధ్ర ప్రాంతం రోడ్లుకు రు. 30 లక్షలు- ఖర్చు పెట్టెదరు. ఇవిగాక డిస్ట్రిక్టుబోర్డు రోడ్లకు గ్రాంటుగా రు. 25 లక్షలు యివ్వాలని ప్రభుత్వం అంగీకరించింది. ఈ విధంగా రోడ్ల construction కు గాని, maintenance కు గాని ఈ సంవత్సరం ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టాలని ప్రభుత్వ ఉద్దేశం. మనది చాలా పెద్ద రాష్ట్రమైనప్పటికి రోడ్ల పరిస్థితి సక్రమంగా లేదు. ఒక లక్ష చదరపు మైళ్లకంటె ఎక్కువ వైశాల్యం కలిగి, మూడుకోట్లకుపైన జనాభా ఉన్న రాష్ట్రంలో రోడ్లు ఉండవలసినన్ని లేవని ప్రభుత్వానికి తెలుసు. ఇండియా మొత్తంమీద averageన ఒక లక్ష జనాభాకు 82 మైళ్ళ పొడవుగల రోడ్లు ఉన్నవి. ఆంధ్ర ప్రదేశ్‌లో 64 మైళ్ళ పొడవుగల రోడ్లే ఉన్నవి. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు విడివిడిగా చూస్తే తెలంగాణాలో 42 మైళ్ల పొడవుగల రోడ్లు, ఆంధ్రలో 76 మైళ్ళ పొడవుగల రోడ్లు ఉన్నవి. Average న ఆంధ్రప్రదేశ్‌లో 64 మైళ్ల పొడవుగల రోడ్లు మాత్రమే ఉన్నవి. Average న భారతదేశంలో కంటె, ఆంధ్ర ప్రదేశ్‌లో 1 లక్ష జనాభా చొప్పున దామాషాగా చూస్తే తక్కువ రోడ్లు ఉన్నవని తేల్తోంది. ఇతర దేశాలు- బ్రిటన్, ఆస్ట్రేలియా, అమెరికా, కెనడా—అక్కడ రోడ్లతో పోలిస్తే భారతదేశంలో చాలా తక్కువ రోడ్లు ఉన్నవని తెలుస్తుంది. అందులో మన రాష్ట్రంలో యింకా తక్కువ. అయితే దీనికి ఒక చరిత్ర ఉన్నది గడచిన 10 సంవత్సరముల నుంచి మాత్రమే రోడ్లను గురించి ఎక్కువశ్రద్ధ చూపిస్తున్నారు. అంతకు పూర్వం రోడ్లు, రైల్వేస్ గురించి ఆ కాలపు బ్రిటిష్ ప్రభువులు గాని యిక్కడ హైదరాబాదు ప్రభువులుగాని ఎక్కువ ప్రాముఖ్యత యివ్వలేదు. Strategic importance ను బట్టి వారు రోడ్లు, రైల్వేలున్నూ వేసేవారు. హైదరాబాదు ఒక స్వతంత్రరాజ్యంగా ఉన్నప్పుడు ప్రక్కన ఉన్న బ్రిటిష్ రాష్ట్రాలతో సంబంధాలు తక్కువ ఉండవలెనని, రాకపోకల సౌకర్యాలు తక్కువ[illegible]వలెననే ఉద్దేశం వారికి ఉండేది. చాలావరకు నదులపైన కూడా వంతెనలు లేవు. పది సంవత్సరములనుంచి మాత్రమే యీ రహదార్ల సౌకర్యం విషయమై చాలా ప్రయత్నాలు జరుగుచున్నవి. రెండుఎడ్ల బండి economy ఉన్నప్పుడు రోడ్లయొక్క అవసరం లేకుండా ఉండియుండవచ్చును. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయినవి. ఇప్పుడు వేగముగా పోయే వాహనములు వచ్చిన తరువాత ట్రాన్స్‌పోర్టు పద్ధతులు మారి, రోడ్లకు ప్రాముఖ్యత [illegible] పెరిగింది.

మన దగ్గర ఉన్న అంచనాల ప్రకారం రోడ్లమీదనడిచే బళ్ళు సుమారు పది లక్షలు ఉంటాయి. అందులో 25 వేలు మోటార్ కార్లు, బస్సులు, మోటార్ వెహికిల్స్ ఆంధ్రప్రదేశ్‌లో నడుస్తున్నవి. ఇన్ని బళ్ళు నడుస్తున్నప్పుడు, ఇంత ట్రాఫిక్ ఉన్నప్పుడు రోడ్లు మంచి పరిస్థితిలో ఉండటం కొంచెం కష్టమే. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ తక్కువగా ఉంటుంది. మరికొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ కారణాలవల్ల రోడ్లు మంచి పరిస్థితిలో ఉండటం కష్టము. కాబట్టి రోడ్లను హెచ్చించటము, రోడ్లను మంచి పరిస్థితిలో ఉంచటము అవసరము. మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి మొత్తం రోడ్లలో, మైలేజ్ ప్రకారం చూస్తే, 15 పర్సెంటు సిమెంట్, బ్లాక్ టాప్ రోడ్లు వున్నవి. మెటల్ రోడ్స్ 63. 2 పర్సెంటు ఉన్నవి. అన్ మెటల్ రోడ్సు, గ్రావెల్ రోడ్సు వగైరా 21 పర్సెంట్ వున్నవి. వీటిని మనం ఇంకా మెటల్ చేసుకోవలసి వున్నది. కొన్ని చోట్ల రోడ్లు వున్నవి కాని వంతెనలు లేవు. చిన్న చిన్న వాగులు, నదులు, కాలువల పైన వంతెనలు కట్టవలసి ఉన్నది. కల్వర్ట్స్, రోడ్ డామ్స్, ఎన్నో కట్టవలసిన అవసరం ఉన్నది వీటి నిర్మాణం గురించి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నది. ఇప్పుడు ఒక్కొక్కటే తీసుకొని పనిచేయబడుతున్నవి. బెజవాడ దగ్గర కృష్ణపైన ఒక వంతెన కట్టబడినది. ఈ మధ్యనే దానిని ట్రాఫిక్ కొరకు ఓపెన్ చేసినారు. నాగార్జునసాగర్ దగ్గర కృష్ణపైన ఒక వంతెన తయారైనది. కడప జిల్లాలో చెన్నూరు దగ్గర పెన్నార్ బ్రిడ్జి తయారు అయినది. దానినికూడ ఓపెన్ చేస్తున్నారు. విశాఖపట్నం జిల్లాలో రెండు వంతెనలు తయారైనవి. ఇంకా కొన్ని రోజులలో కొన్ని వంతెనలు తయారుకానున్నవి. ఇవిగాక, ఇప్పుడు తయారవుతూన్న వంతెనలుకూడ ఉన్నవి. గౌతమి నదిపైన, తుంగభద్రపైన నిరుటి సంవత్సరం వంతెనలు కట్టుట ప్రారంభించారు. వశిష్టానదిపైన వంతెన కట్టుటకు భారతప్రభుత్వమువారి అంగీకారము కొరకు వ్రాసినాము. వారి అంగీకారము రాగానే, వశిష్టానదిపైన కూడ వంతెన కట్టుటకు పని ప్రారభించబడుతుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో రంగాపురం దగ్గర కృష్ణానదిపైన వంతెన కట్టుటకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి అంగీకారం కొరకు వ్రాసినాము. భారతప్రభుత్వంవారి అంగీకారం రాగానే యీ సంవత్సరంలోనే వాటి పని ఆరంభం చేస్తామని అనుకొంటున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణపైన, కర్నూల్‌లో తుంగభద్రపైన వంతెనలు తయారైతే హైదరాబాద్ కేపిటల్ నుండి మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటకు వెళ్లవచ్చును. ఆంధ్రప్రదేశ్ ప్రాంతమే కాదు. మద్రాసుకు, మద్రాసు మొదలుకొని కన్యాకుమారిఅగ్రం వరకు వెళ్ళటానికి అవకాశం కలుగుతుంది. మనం ఎన్నో పనులు ఈ విధంగా చేస్తున్నాము.

45వ నెంబరు డిమాండ్ క్రింద 3 కోట్ల రూపాయల చిల్లర ఉన్నది. ఈ డిమాండ్‌లోని డబ్బు బిల్డింగ్స్ పైన ఖర్చు అవుతుంది. ఈ బిల్డింగ్స్‌కొరకు కేటాయించిన డబ్బుతో నిరుటి సంవత్సరం మనం కొన్ని బిల్డింగులు కట్టించాము. ఇంకా కొన్ని బిల్డింగులు పూర్తి కానున్నవి. ఆంధ్రప్రదేశ్‌కు కేపిటల్ అయిన తర్వాత, హైదరాబాదుకు మద్రాస్‌నుండి, కర్నూల్‌నుండి, గుంటూరునుండి, వచ్చిన స్టాఫ్ కొరకు కట్టించిన 11 వందల ఇళ్ళల్లో వంద ఇళ్ళు జూనియర్ స్టాఫ్ కొరకు ఉన్నవి. ఈ బిల్డింగ్స్ నిర్మాణం ఏప్రియల్ మాసాంతంనాటికి పూర్తి కావచ్చునని ఆశిస్తున్నాము. ఆఫీసర్స్ స్టాఫ్ కొరకు కడుతూన్న ఇళ్ల నిర్మాణం పూర్తిఅయింది. ఆఫీసర్స్ స్టాఫ్ అందరు వాళ్లకు కేటాయించిన ఇళ్లల్లో గృహప్రవేశం అయినారు.

హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ కేపిటల్ అయినతర్వాత రాజభవనముకు కొన్ని మరమ్మతులు జరగవలసిఉండెను. ఆ మరమ్మతులు జరిగినవి. హైకోర్టు భవనాలకు కూడ కొన్ని మరమ్మతులు జరుగవలసిఉండెను. ఆ మరమ్మతులుకూడ జరిగినవి. హైకోర్టుబిల్డింగ్స్‌కు ఎక్స్‌టెన్షన్ కావలసి ఉండెను. ప్రస్తుతం ఆ పని జరుగుతున్నది.

పోలీసు క్వార్టర్స్ నిర్మాణం ఒక పెద్ద స్కీము. హైదరాబాదులో, కర్నూల్‌లో, అనంతపురంలో, హిందూపురంలో పోలీసు క్వార్టర్స్ నిర్మాణం మొదలుపెట్టబడింది. కొన్ని స్థలాల్లో ఆ పని పూర్తిఅయినది. ఇంకా కొన్ని స్థలాల్లో ఆ పని పూర్తి కావలసిఉన్నది.

హాస్పటల్స్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్, బిల్డింగ్స్ ఎక్స్‌టెన్షన్ పనులు ఉన్నవి. హైదరాబాదులోని ఉస్మానియా హాస్పటల్, సికింద్రాబాద్‌లోని కె. ఇ. యమ్ హాస్పటల్, గుంటూర్ విశాఖపట్నం హాస్పటల్స్ భవనాల ఎక్స్‌టెన్షన్ పనులు జరుగుతున్నవి. అవి చాలావరకు పూర్తి అయ్యాయని మనవిచేస్తున్నాను. కర్నూలులో, విశాఖపట్నంలో, మెడికల్ కాలేజి భవనాల నిర్మాణం పూర్తి కాగా, వాటి ఎక్స్‌టెన్షన్ పనులు కొనసాగుతున్నవి.

ఇక్కడ ఇంజనీరింగ్ రిసర్చి ఇన్‌స్టిట్యూట్ ఉన్నది. అది పి. డబ్ల్యు. డి. కు సంబంధించింది. కాని దానియొక్క ఖర్చు ఇందులో చేరి ఉన్నది. అది ఆంధ్ర ప్రాంతంలో లేదు. ఇక్కడ, తెలంగాణాలో ఉన్నది. మనరాష్ట్రంలో జరిగే ఇంజనీరింగ్ పనులు, ఇరిగేషన్ పనులు, బిల్డింగ్స్ పనులు, రోడ్డు పనులు హైవేస్ రోడ్స్ పనులు గురించి, ఇంజనీర్స్ యీ ఇన్‌స్టిట్యూట్‌లో రిసర్చి

చేస్తారు. అక్కడ రిసర్చి చేసిన తర్వాత, రిసర్చి రిజల్ట్స్ డిపార్ట్ మెంట్స్‌కు పంపుతారు. ఆ రిజల్ట్స్ ప్రకారంగా డిపార్ట్ మెంట్ వారు ఫీల్డ్ వర్క్ నడుపుతారు.

మరొక విషయము. మనవద్ద Aero-club అని ఒకటి ఉన్నది. ఆ club నడపవలెనని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్లబ్ కొరకు ఈసంవత్సరము 40 వేల రూపాయలు కేటాయించబడినవి. ఆక్లబ్‌ను గురించి out motions ప్రతిపాదించారు. వాటినిగురించి చర్చించినప్పుడు, దానిని గురించిన వివరాలు అన్నీ సభవారికి విశదపరుస్తాను.

మిస్టర్ స్పీకర్ : ఈ క్లబ్‌ను గురించి ఇప్పుడే చెబితే గౌరవ సభ్యులకు కొంత లాభకరముగ ఉంటుంది. అందును గురించి మీ యొక్క అభిప్రాయాలు వారికి చాలా ముఖ్యమైనవిగదా.

శ్రీ యమ్. నరసింగరావు : అవి అన్నీ out motions వచ్చినప్పుడు చెబుతాను.

ఇక మన రాష్ట్రములో Minor Ports ను గురించి ఈ బడ్జటులో లెక్కలు చూపించలేదు. Minor Ports ను గురించిన లెక్కలు కేంద్ర ప్రభుత్వమువారు ఇవ్వాలి. అందువల్ల యీ బడ్జటులో ఆ లెక్కలు కనబడవు. మన State Budget కు Minor Port లెక్కలకు ఏలాంటి సంబంధములేదు, వాటికి అయ్యే ఖర్చు కేంద్రప్రభుత్వము ఈ ప్రభుత్వానికి నేరుగా ఇస్తుంది. ఈ Minor Ports యొక్క లెక్కలు నాకు సరిగా జ్ఞాపకము లేవు. అయినను కొంతవరకు చెబుతాను. ఈ ports క్రింద 28 లక్షలకు మించకుండా ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కొరకు Government of India వారు మనకు ఇస్తున్నారు. ఆ డబ్బు ఖర్చుచేసే నిమిత్తము మనము కాకినాడపోర్టు, బందరుపోర్టు ముఖ్యంగా తీసుకున్నాము. పనిగూడ కొంతవరకు జరుగుతున్నది. ఇదిగాక [illegible]అనే మరొక పోర్టునుకూడ ఆరంభము చేయాలని అనుకున్నాము. అది నెల్లూరుజిల్లా లోనిదే. దాని పేరు కృష్ణపట్టణము. ఆ జిల్లాలో అది చాలా [illegible]ంచే port గా ఉంటుందని, అది బాగా అభివృద్ధిచేస్తే మంచిదని experts కూడ అభిప్రాయమిచ్చారు. ఆ పోర్టు గూడూరు తాలూకాకు గూడ చాలా సమీపములో ఉన్నది. గూడూరు తాలూకాలో ఇనుముగనులు ఉన్నవి. అక్కడి నుంచి ఈ port ద్వారా ironore ను export చేసుకోవచ్చు. ఆ ఉద్దేశముతో దానిని గూడ బాగుచేయించాలని అనుకున్నాము. [illegible]

సమీపములో ఉన్న నాయుడుపేట, సూళ్లూరుపేట వద్ద mica గనులుకూడ ఉన్నవి. Mica కూడ export చేసుకోటానికి వీలుగా ఉండే port అది. దానిని బాగుచేయించితే, ముందు ముందు అది అభివృద్ధిలోకి వస్తుందని ఆశిస్తున్నాము. ఈ port ను గురించి కేంద్ర ప్రభుత్వానికి గూడ వ్రాసియున్నాము. బందరుపోర్టును ఎప్పుడో అరవై డెబ్బై సంవత్సరాల క్రింద experts సర్వే చేశారు. అప్పటినుంచి పరిస్థితులు మారిపోయినవి. Indian Navy వారు వచ్చి Hydrographic Survey జరిపారు. వారు సర్వేచేసిన రిపోర్టు కొంతకాలము ప్రభుత్వము దృష్టిలో ఉన్నది. అప్పటినుంచి యిప్పటి వరకు ఆపోర్టును గురించి ఏలాంటి చర్య తీసుకోకపోవడము వల్ల, ఆ పోర్టు అదే స్థితిలో ఉన్నది.

ఇకపోతే కాకినాడపోర్టుకు మంచి భవిష్యత్తు ఉన్నదని కేంద్ర ప్రభుత్వము వారుకూడ భావిస్తున్నారు. అది ఈ నాడు కాకపోయినా, కొద్దికాలములోనైనా ఒక Major Port గా తయారయ్యే అవకాశములున్నవని అందరు అభిప్రాయపడుతున్నారు. విశాఖపట్టణము Port వద్ద congestion చాలా ఎక్కువగా ఉన్నది. కాకినాడ port ను బాగుచేయించి అభివృద్ధి పరిస్తే, విశాఖపట్టణము port వద్దనున్న congestion చాలామటుకు తగ్గిపోతుందని అనుకుంటున్నాము.

ఇవిగాక మన రాష్ట్రములో ఇంకా చిన్న చిన్నపోర్టులు ఉన్నవి. బారువ, వాడ్రేవు వగైరాలు చాలా ఉన్నవి. ప్రస్తుతము ప్రభుత్వము వాటిని గురించి ఆలోచించడము లేదు. వీటినిగూడ బాగుచేయించవలసిందిగా స్థానిక ప్రజలు విజ్ఞప్తులు ప్రభుత్వానికి పంపియున్నారు. అయినను అవి ప్రభుత్వము పరిశీలనలోనే పెట్టుకుని ఉన్నది. ఇక ఇంతకంటె information నావద్దలేదు. ఈ రెండు డిమాండ్లను గౌరవ సభ్యులు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To request the Government to impress upon the Government of India, Railway Board to constitute a Railway Zone for Andhra Pradesh State.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the policy of Government on communi-cations.

Sri G. Suryanarayana (Gajapathinagaram-Reserved): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the neglect of the Government about construction of roads in Gajapathinagaram constituency.

Sri Baswa Maniah. Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To criticise the action of the Government in allotting the houses constructed for Government employees in city to the Andhra employees exclusively and charging the expenditure from the budget of Telangana.

Sri B. Narasimha Reddy (Suryapeta): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Electricity by Rs. 100/-

To discuss the Scheme for connecting Suryapet with Warangal - Khammam road and also the working of the Scheme for development of rural communications in Suryapet taluq.

Sri Krishnamachary (Sangareddy-General): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To criticise the policy of the Government.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the delay in respect of construction of a road from Sangareddy (Dt. headquarters town) to the Head-quarters of Narasapuram taluq via. Ismail Khan peta.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs, 100/-

To discuss the failure of the Government to construct so far a bridge over the canal known as Basawan wagu on the road between Chantkur village (Andol taluq) and Jogipeta.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to construct so far a road to Kondapur (Sangareddy taluq) a place of historical importance.

Sri B. Dharmabhiksham (Nakrekal): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to give the enhancement of Rs. 6/- to Highways employees and also the reasons for removal of temporary maistries without payment of gratuity.

Sri G. Ramulu (Huzurabad-Reserved): Sir, I beg to move:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to pay the enhancement of salary sanctioned to the coolies working on Highways roads.

To discuss the failure of the Government to repair the path way for which permission and licences for private bus routes have been given.

Sri B. Sriramamurthy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to construct a bridge across the Gosthani river in Srungavarapukota, Vizianagaram.

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to provincialise Srungavarapukota—Thamarapatti Road.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to provincialise Srungavarapukota-Thamarapatti road.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the Government's failure to improve the State of the District roads.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To criticise the Government's failure to eradicate corruption, wastage and mismanagement and also to criticise the Government's failure to abolish the contract system in favour of workers co-operatives.

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the Government's failure to lay a road from Gurla (Via) Kalavacherla and Kotagaindrada to Garekivalasa, in Vizianagaram taluk (Vizag District).

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to lay a road from Lakavarapukota (via Khasapeta, Kotyada to Alamanda in Srungavarapukota taluk (Vizag district).

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the Government's failure to form a road from Komatipalli to Garbham in Bobbili Cheepurupalli taluk of Srikakulam district and also the Government's failure to repair Salur-Duddigam road from Mamidipalli in Srikakulam district.

Sri B. Dharma Bhiksham. Sir, I beg to move :-

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100

To discuss the failure of the Government to prohibit Yetti (forced labour) obtained by the P. W. D. Officers from Highways gang workers.

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100

To discuss the failure of the Government to keep a proper check upon the Highways Officers contractors who are entering into mutual partnership agreements to deprive the Government of their funds property and materials.

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100

To discuss the failure of the Government to proceed with the construction of roads taken up last year in Nalgonda District and to take up the construction of roads on the basis of the needs

Demand No. XLV. Capital Outlay on Civil Works-
Rs. 3,74,41,400

Sri P. Sundarayya: Sir, I beg to move:-

To reduce the allotment of Rs. 3,74,41,400 for capital outlay on civil works by Rs. 3,74,41,400

The Government continuously, inspite of repeated reminders on the floor of the Assembly, put the items of expenditure on Governor and his pharapharnalia, as charged items though they exceed the allotted amount as found in the President's order and deprives the right of the Assembly to vote such items and as a matter of economy.

Sri Baswa Maniah: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3,74,41,400 for capital outlay on civil works by Rs. 100

To denounce the policy of the Government in raising the allotment of Rs. 14,45,900 for Police in 1957-58 by 31,69,100 in 1958-59 and thus increase it by 100%.

Mr. Speaker: All these cut motions are now before the House.

శ్రీ బి. ధర్మభిక్షమ్ :- అధ్యక్షా, ఈరోజున P. W. D. మంత్రిగారు ప్రతిపాదించిన రెండు డిమాండ్ల మీదనే cut motion ఇచ్చాను. మంత్రిగారు ఈ డిమాండ్లను గురించి చాలా కొద్ది వివరాలను ఇచ్చి వారి ఉపన్యాసమును తొందరలో ముగించారు కాని, గత సంవత్సరము ఈ డిమాండ్లకు సంబంధించిన కార్యక్రమములు ఎంతవరకు నిర్వహించారు, ఇంకా ఏమి మిగిలినవి అనే వివరాలు చెప్పలేదు. ఈ సంవత్సరము ఏవేవి చేయదలచారో, మాకు బడ్జటు బుక్కులు అందజేశారేగాని, ఆ వివరాలు ఏమీ మాకు వారు చెప్పలేదు. అయినను ఇదివరకు మా వద్దనున్న లెక్కల ప్రకారము, యీ buildings ను గురించి కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకుని రాదలచి మాట్లాడుతున్నాను. ఈ సంవత్సరము బిల్డింగులమీద మూడుకోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. బాగానే ఉన్నది. ప్రభుత్వము ఈ buildings మీద ఖర్చుచేసే విధానము ఎట్లా ఉన్నదిన్నీ, మంత్రిగారే చెప్పారు. ప్రభుత్వము చేసే ఖర్చు అంతా హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణములలో ఉన్న గవర్నుమెంటు బిల్డింగుల మీద పెట్టుతున్నట్లు స్పష్టమగుచున్నది. హైదరాబాదు

నగరములో ప్రభుత్వము యొక్క సిబ్బంది కొరకే 1100 భవనములు కట్టించటానికి డబ్బు కేటాయించామని, గవర్నరు భవనమునకు రిపేర్లు వగైరాలకు ఒక లక్ష పదివేలు కేటాయించామని చెప్పారు. అయితే యింత సొమ్ము యిక్కడ రాజధాని నగరములోనే ఖర్చు చేస్తూపోతే, యిక పల్లెలలోని buildings విషయము ఏమిచేస్తున్నారని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వము చేసే ఖర్చులు చూస్తే పల్లెప్రాంతాలు వారి దృష్టిలో ఉన్నట్లు కన్పించదు. అసలు అవి ప్రభుత్వముదృష్టిలో ఉన్నవా అని అడుగుతున్నాను. జిల్లాలలోని ప్రభుత్వము యొక్క భవనాలు ఏస్థితిలో ఉన్నవో ఒక్క పర్యాయము వారు వెళ్లిచూచారా అని అడుగుతున్నాను. ఆంధ్రప్రాంతానికి సంబంధించినంతవరకు యీ buildings ను గురించిన లెక్కలు నాకు దొరకలేదు కాని, తెలంగాణాకు సంబంధించిన లెక్కలు నావద్ద ఉన్నవి. తెలంగాణాలో 319 గవర్నమెంటుకు చెందిన స్కూలు buildings ఉన్నవి. కొన్ని స్కూల్సు rented buildings లో ఉన్నవి. వీటియొక్క మొత్తము 3,016. Rented buildings లో ఉన్నవి primary schools గాని middle schools గాని high schools గాని, అన్నీ చేరి 3,016 ఉన్నవి ఈ buildings మీద ప్రభుత్వము ఎంత సొమ్ము అద్దెకింద ఇస్తున్నదో మంత్రిగారు ఒక్కసారి అయినా ఆలోచించారా అని అంటున్నాను. ప్రభుత్వము ఇంతసొమ్ము ఎందువల్ల ఖర్చు చేయవలసివస్తుంది. Buildings కట్టించినట్లయితే ప్రభుత్వానికి ఎంతో డబ్బు మిగులుతుంది. ఒక ఉదాహరణ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. సూర్యాపేట తాలూకాలో గుమ్మడిపల్లి అనే గ్రామము ఉన్నది. అక్కడ ఉన్న స్కూలు బిల్డింగు యిప్పటికి 30 సంవత్సరాల క్రిందట పడిపోయింది బిల్డింగు గోడలతోసహా అన్నీ కూలిపోయి, యిప్పుడు భవనము ఉన్న గుర్తే లేకుండా పోయింది. ఇంతవరకు ఆ బిల్డింగును కట్టించలేదు. సూర్యాపేట తాలూకాలో అన్ని స్కూల్సు చేరి 107 దాకా ఉన్నవి. ప్రభుత్వము బిల్డింగులలో ఏడు స్కూల్సు ఉన్నవి. Donated buildings లో ఆరు ఉన్నవి. రెండు పోలీసుస్టేషనులలో ఉన్నవి. కొన్ని చావడిలో ఉన్నవి. ఒకటి బొత్తిగా చెట్టుక్రిందనే ఉన్నది. Rented buildings లో 89 ఉన్నవి. ఇలాంటి పరిస్థితులు ఆ తాలూకాలో ఉన్నవి. మంత్రిగారు యీ పరిస్థితిని గుర్తిస్తారని ఆశిస్తున్నాను, ఇలాంటి పరిస్థితులు గమనించకుండా ఎంతసేపటికినీ యిక్కడే రాజధాని నగరములో పెద్దపెద్ద ఆఫీసర్లకు బిల్డింగులు కట్టించడము, గవర్నరుబంగళాకు రంగులు వేయించడము, ఇలాంటి దుబారాఖర్చు చేసేబదులు, ఆ స్కూళ్లకు భవనాలు ఎందువల్ల కట్టించకూడదు అని అంటున్నాను. మంత్రిగారు ఈ విషయమునుగురించి ఆలోచిస్తారనుకుంటున్నాను. ప్రభుత్వము లెక్కల ప్రకారము హైదరాబాదు,

సికింద్రాబాదు నగరములలో 2,035 భవనములు ఉన్నట్లు తేలుతున్నది. తెలంగాణా జిల్లాలు అన్నింటిలోను కలసి 1653 భవనములు ఉన్నట్లు 1953 వ సంవత్సరపు లెక్కలవల్లనే కనబడుతున్నది. ప్రభుత్వమునకు ఇన్ని వేలు స్కూల్సు కొరకు బిల్డింగులు కట్టించడముగాని, శిథిలావస్థలో ఉన్న వాటిని రిపేరు చేయించడముగాని ప్రభుత్వము తలపెట్టకపోతే, యిక వాటిగతి ఏమి కావాలి అని అంటున్నాను. ఎంతసేపటికినీ, పల్లెప్రాంతాలవైపుకే చూడక యిక్కడ నగరముల లోని బిల్డింగులు కట్టించడమే కనబడుతున్నది. ప్రభుత్వము యిలాంటి విధానము అవలంబిస్తున్నందుకు చాలా విచారకరముగ నున్నది.

నేను ఆమధ్య సూర్యాపేట తాలూకాలోని ఒక గ్రామం వెళ్లినాను. అక్కడ ఒక shed లో రాత్రిళ్లు పశువులుంటాయి, పగలు school ఉంటున్నది. ఇది అక్కడ ఉండే పరిస్థితి. నేను buildings విషయం యిప్పుడు అట్టే చెప్పదలచుకోలేదు. రోడ్లకుసంబంధించి నాదగ్గర అనేక వివరాలు ఉన్నాయి. కాని నాకు యిచ్చిన time 12 నిమిషాలే కాబట్టి వివరంగా చెప్పుటకు అవకాశంలేదు. రోడ్లపరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. 1953 వ సంవత్సరం లెక్కల ప్రకారం తెలంగాణా ఏరియాలో 3,237 మైళ్ల రోడ్లు ఉన్నవి. అవిగాక వాటిలో 3,173 fair weather roads ఉన్నాయి. 1951-52 సంవత్సర కాలంలో military action సందర్భంలో వారిసౌకర్యాల కొరకు సెంట్రలు గవర్నమెంటు వారు 20 లక్షల రూపాయల ఖర్చుతో ఆరోడ్లను వేశారు. ఆరోడ్లులే తప్ప యీ మొదటి పంచవర్ష ప్రణాళికలో ఏమీ పెరగలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక యొక్క అభివృద్ధి పథకముల పుస్తకములో కొత్తరోడ్లు వేసినట్లు ఎక్కడా లేదు. ప్రధానమైన రోడ్డుపనులు చేయకుండా, dust proof, roads metalling మొదలైన వాటికి ఎక్కువ డబ్బు ఖర్చుచేస్తున్నట్లు తెలుస్తోంది. అవిధంగా తెలంగాణా ఏరియాలో, మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేసరికి 4,771 మైళ్లు ఉన్నాయని Second Five Year Plan book లో వ్రాయబడినది. అప్పటినుంచి యిప్పటికి 4,771 మైళ్లు పూర్తి అయినాయని చెప్పారు. 1952 వ సంవత్సరం నుంచీ మొదటి పంచవర్ష ప్రణాళికలో రోడ్డులు ఏమీతీసుకోబడలేదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో తీసుకోబడిన తెలంగాణా రోడ్డులన్నీ సగానికి సగం వదలివేయబడినాయి. తెలంగాణా ప్రాంతంలోని రోడ్డులు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. నేను జిల్లాలవారీగా వివరాలు చెప్పగలను. మెదక్ జిల్లాలో 359 మైళ్ల రోడ్లు మాత్రమే ఉన్నవి. ఇవి చాలా తక్కువ. ఒక తాలూకాలోని రోడ్లసంఖ్య చూస్తే 15 మైళ్లకంటె ఎక్కువలేవు. నిజామాబాద్ జిల్లాలో 37 మైళ్ల కంటె ఎక్కువ, లేవు. అదిలాబాద్ జిల్లాలోని రామారు

తాలూకాలో 16 మైళ్లకంటె ఎక్కువలేవు. నల్లగొండ జిల్లాలోని రామన్నపేట తాలూకాలో 16 మైళ్ల కంటె ఎక్కువలేవు. మహబూబ్ నగరంలోని కోల్హాపురంలో 28 మైళ్లకంటె ఎక్కువలేవు. కరీంనగర జిల్లాలోని మహాదేవపురంలో 15 మైళ్లకంటె ఎక్కువలేవు. వరంగల్ జిల్లాలోని పాఖాల్‌లో 25 మైళ్లకంటె ఎక్కువలేదు.

An hon. Member: It has gone to Bombay State.

శ్రీ బి. ధర్మభిక్షం : వరంగల్‌జిల్లాలో పాఖాల ఉన్నది. బొంబాయి రాష్ట్రానికి కలుపబడలేదు. హైదరాబాదు జిల్లాలోని ఇబ్రహీంపట్నంతాలూకాలో 25 మైళ్లు ఉన్నవి (హైదరాబాదు పట్టణం కలుపకుండా). ఈవివరాలను బట్టి తెలంగాణాలోని రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని తెలుస్తున్నది. తెలంగాణాలోని రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏయేపనులు చేస్తున్నదో అని పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన పుస్తకాలన్నీ చూచినాను. వాటిలో ఏమీ కనిపించలేదు. ఇప్పుడు నేను వివరాలన్నీ చెబితే 12 నిమిషాలలో నా ఉపన్యాసమును ముగించలేను. హైదరాబాదు నగరమును ఇతర రాష్ట్రాలతో కలుపుటకు వేయబడిన National Highways Roads తప్ప జిల్లాలతో connect చేసే roads చాలా తక్కువగా ఉన్నాయి. ఒక వేళ కొన్నిరోడ్డులు జిల్లాలను cross చేసినప్పటికిన్నీ అవి పట్టణాల దగ్గరగా ఉండవు, ప్రజలకు అందుబాటులో ఉండవు.

సూర్యాపేటనుంచి ఖమ్మం పోయే రోడ్డు, సూర్యాపేట జనగాం రోడ్డు మధ్యప్రాంతాలు ఎడారి ప్రాంతాలు. అట్లాగే జనగాంరోడ్డు మధ్యనుంచి సూర్యాపేట రోడ్డు మధ్యభాగం, చిట్యాలరోడ్డు మధ్యభాగం నుంచి భోన్‌గిరి మధ్యభాగం ఇవన్నీ ఒకమహా అరణ్యం లాంటిది. చౌటుప్పల ప్రాంతంలోని 2, 3 తాలూకాల ఏరియా పెద్దది. హైదరాబాదు రోడ్డుపైనున్న చౌటుప్పల మీదుగా మద్రుడ వరకు రోడ్డు ప్లాను. నాగుపల్లి వరకు రోడ్డు ఉన్నది. ఇదివరకున్న హైదరాబాదు ప్రభుత్వ కాలంలో ఈ శాంక్షన్ యిచ్చారు. ఇవన్నీ cover అవుతాయికదా అని యిదివరకు అనుకున్నాము. ఇప్పుడు token గా 1000 రూపాయలు 500 రూపాయలు అంటున్నారు. నేను ఉదాహరణగా కొన్ని విషయాలు చెబుతాను.

చండూరు నుండి చౌటుపల్లి, చౌటుపల్లి, నుంచి వలిగొండ, వలిగొండ నుంచి తిరుమలగిరి, తిరుమలగిరి నుంచి తొర్రూరు వీటిని వరంగల్లు తాలూకాలోని రోడ్డుకు connect చేయాలని తలపెట్టారు. కాని చండూరు నుంచి కలుపలేదు. వలిగొండ నుంచి అనాటి ప్రభుత్వంవారు తొర్రూరుకు కలిపే ప్లాను

వేశారు. నలుగొండనుంచి తొరూ్రరుకు కలిపిన రోడ్డు 44 మైళ్లు ఉంటుంది. దానికి 33 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాలని అంచనా వేసి 1956 57లో కొంత డబ్బు కేటాయించారు పైమొత్తాన్ని Second Five Year Plan లో ఖర్చు పెట్టాలనుకున్నారు. కాని famine area క్రింద నలుగొండ నుంచి అర్రూరు వరకూ 12 మైళ్లు మాత్రం తీసుకున్నారు. Famine area క్రింద వేయి రూపాయలు ఖర్చుచేశారు. అదేరోడ్డును బాగుచేయడానికి 5 వేలు ఖర్చు కావాలంటున్నారు తప్ప మూడు తాలూకాలను cover up చేసే పెద్దరోడ్లను తీసుకోవడం లేదు. అది వరంగల్ జిల్లాతో కూడా కలుపబడే పెద్దరోడ్డు. కాని ప్రభుత్వంవారు ఆరోడ్డును తీసుకోవడంలేదు. ఇంతవరకూ తీసికొన్న దాంట్లో token గా తీసుకొన్నదే మోగాని పూర్తి చేసేపరిస్థితిలో లేదు. అదేరకంగా, సూర్యాపేటనుంచి గరిడపల్లి హుజూర్ నగర్ తాలూకా మరియు మిరియాలగూడా కలిపేరోడ్డు ప్లాను ఉన్నది. అది 13 మైళ్ల రోడ్డు మాత్రమే. దానికి 13 లక్షల రూపాయలు మాత్రం ఖర్చు అవుతుంది, రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో దానికి 2 లక్షల రూపాయలు కేటాయించబడినవి. ఈసారి ఆరోడ్డు పేరే కనిపించలేదు. ఆరోడ్డుపై ఏమీ ఖర్చుచేయలేదు. Fair weather road వలెనే ఉండిపోతున్నది. ఆరోడ్డు ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించనేలేదు.

నల్లగొండనుండి నడుమనూరుకు ఒకచిన్న రోడ్డుఉన్నది. దానివి కూడా యిప్పుడు తీసుకున్నట్లు కనబడుటలేదు. ఖమ్మం నుంచి ఇల్లెందు వరకూ ఒక రోడ్డు. అది పెద్ద forest area. ఆరోడ్డును వేస్తే చాలా area ను cover up చేయ వచ్చునని plan లో ఉన్నది. వాటిని కూడా ఇప్పుడు token గానే తీసుకొన్నారు. కాని, పూర్తిచేయుటకు ఏర్పాటు జరుగలేదు. ప్రణాళికలోని ఈరోడ్ల విషయమై నాదగ్గర ఉన్న list ను సభ్యులకు చదివి వినిపిస్తే, బహుశా ఆశ్చర్యం కలుగుతుంది. కాని నాకు ఇప్పుడు సమయంలేదు. Dust proof black topping అనే పేరుతో national highways roads నే ఎక్కువగా తీసుకున్నారు. కాని తెలంగాణా ఏరియాను cover up చేసే roads లేవని మంత్రి గారికి చెబుతున్నాను.

రోడ్ల మెయింటెనెన్స్ క్రింద కొన్ని లక్షల ఖర్చు వేసినారు. కాని రోడ్లను maintain చేసే కూలీల విషయం ప్రభుత్వం ఆలోచించనేలేదు. రోడ్లమీద జరిగే దొంగతనాలకు కూడ గ్యాంగ్ కూలీలే బాధ్యులౌతారని అధికారులు చెప్పుతున్నారు. వంశపారం పర్యంగా ఈగ్యాంగ్ కూలీలు పనిచేస్తున్నా వారి జీతాలలో ఎలాంటిమార్పు చేయడంలేదు. వారి ఉద్యోగాలను కూడ ఖాయంచేయక ఎప్పుడంటె అప్పుడు వారిని పనినుండి తొల

గించడానికి వీలైన పరిస్థితిలో ఉంచినారు. తెలంగాణలో గ్రాట్యూటి మంజూరు చేసినారు. కాని ఆంధ్రలో అదిలేదు. అక్కడవారికి సెలవులు కూడ ఇచ్చుటకు సిద్ధంగాలేరు. కేంద్ర ప్రభుత్వం అన్ని డిపార్టుమెంటులలోని ఉద్యోగస్తులకు ఆరు రూపాయలు గ్రాంటుచేసినా నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లాలలోని వారికి ఇవ్వడం, మరల వాపసు తీసుకోవడం జరిగింది. అందువల్ల కార్మికులు చాలా ఆందోళన చెంది సమ్మెలు గూడా చేస్తున్నారు. మొన్న కార్మికులు సమ్మె నోటీసు ఇస్తే మంత్రిగారు, లేబర్ డిపార్టుమెంటు జోక్యం చేసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని వాగ్దానం చేసినారు. ఇప్పుడది పెండింగులో ఉన్నది. హైదరాబాదులో హింద్‌మజ్దూర్ సంఘం, A. H. T. U. C. సమావేశమై కార్మికుల కనీస కోర్కెలను అంగీకరించక పోయినచో జూన్ 27 నుండి సమ్మెచేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం వారి కనీస కోర్కెలను మన్నించక పోవడమేకాక వారిమీద action తీసుకోవడం కూడ జరుగుతున్నది. మొన్ననే నల్లగొండ జిల్లాలో ఒక రోడ్డుమీద కంకర దొంగతనం చేయబడ్డది. అది అక్కడ ఉన్న P. W. D. అధికారులు, కంట్రాక్టర్లు తీసుకపోయారు. గ్యాంగ్ కూలీలు ఈవిధంగా కంకర పోయిందని రిపోర్టుచేస్తే వారి హెడ్‌కూలీని ఉద్యోగం నుండి తొలగించడం జరిగింది. పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో దీనిని బట్టి తెలుసుకోవచ్చును. ఆంధ్రలో దాదాపు ఏడు వేలమంది, తెలంగాణలో మూడు వేలమంది గ్యాంగ్ కూలీలు ఉన్నారు. ఈపదివేలమంది కోర్కెలను ప్రభుత్వం ఆలోచించవలసి ఉంటుంది. బడ్జెటులో వారి విషయాలన్నీ అసెంబ్లీ ముందుకు రావలసి ఉన్నది. వారి జీతాలను రెగ్యులరైజ్ చేయాలి. వివరాలు చాలా ఉన్నప్పటికీ నాకు సమయం లేనందున సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదకూరుపాడు) : అధ్యక్షా, సివిల్‌వర్క్సు గురించి ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. రాష్ట్రంలో ఉన్న రోడ్లన్నీ చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. వాటిని సరిగా maintain చేయుటలేదు. రాష్ట్రంలోని ప్రధానమైన రోడ్లనన్నింటిని అనగా ఒక తాలూకాను మరొక తాలూకాకు కలుపు రోడ్లను బ్లాక్‌టాపింగుచేసి వాటిని సక్రమంగా maintain చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. దాని విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈనాడు ఏ ప్లానింగు చూచినప్పటికి గ్రామాలను సర్వతోముఖంగా అభివృద్ధి చేయాలని ఘోషిస్తున్నది. ఈ ప్లానింగులో అనేక పద్దుల క్రింద కేటాయించిన మొత్తం అంతా వృథా. వీటిమూలము గ్రామగ్రామానికి మధ్య రోడ్లను నిర్మించిన వారు పండించే పంటలను, ఉత్పత్తిచేసే ధాన్యాన్ని పట్టణాలకు సరఫరా చేసు

కుంటూ వారంతట వారే అభివృద్ధిచెంది దేశానికి సేవచేయుటకు వీలు ఉంటుంది. కాబట్టి ప్లానింగు దృష్ట్యాచూచినా, నాగరికత దృష్ట్యా చూచినా రోడ్లు ప్రధాన పాత్ర వహిస్తవనే విషయం ప్రభుత్వం గ్రహించాలి. ఈనాడు కొన్ని గ్రామాలకు వెళ్ళాలన్న ఒకటి, రెండురోజులు ఆలోచించి మనస్సును స్థిరంచేసుకోవలసినంత అధ్వాన్నంగా రోడ్లు ఉన్నాయి. నా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు రోడ్లు చాలా హీనస్థితిలో ఉన్నవి. కొన్ని గ్రామాలకు వివాహ సంబంధంలో ఆడపిల్లలను ఇచ్చుటకు కూడ భయపడుతున్నారు. రెండు మూడుసంవత్సరాల క్రితం Central Roads Aid Fund క్రింద ఆంధ్రరాష్ట్రానికి ఒకకోటి ఎనిమిదిలక్షల రూపాయలు ఇచ్చారు. దానిని సక్రమంగా వినియోగించలేదనితెలుస్తున్నది. గుంటూరు జిల్లాలో రాజుపాలెం,బోదన,అమరావతి, దొడ్లేరు ధరణికోట రోడ్లకు కొంత కేటాయించారు. ఈ ధరణికోట, దొడ్లేరు రోడ్డుకు దాదాపు లక్ష 80 వేలు ఖర్చుపెట్టి మట్టిపోసి రైతుల భూములను, డొంకలను సర్వనాశనం చేసివేశారు. వర్షాకాలంలో ఆమట్టి అంతా కొట్టుకపోయి కృష్ణానదీ గర్భంలో కలిసిపోయింది. ఆ ప్రాంతంలోని గ్రామవాసులకు ఉపయోగం లేకుండా పోయింది. ఈవిధంగా లక్ష 80 వేల రూపాయలు దుర్వినియోగమైపోయింది. కాబట్టి మరల ఈ రోడ్డును సెంట్రల్‌కు వ్రాసియో, central aid funds నుండో, లేక ఇతర జిల్లాలో ఖర్చుకాక lapse అయిఉన్న funds డైవర్టుచేసి, మెటల్ చేయవలసిన అవసరమున్నదని చెప్పుతున్నాను. ఇలాంటి రోడ్లను పూర్తిచేసిన తరువాతనే క్రొత్త రోడ్లను వేయుట ప్రారంభించాలి. అప్పుడే మన నిధులు సద్వినియోగమై అభివృద్ధి పథములో పురోగమించినట్లు ఔతుంది. ఇది వెనుకబడిన ప్రాంతం. కృష్ణాతీర ప్రాంతానికి ఇది ఒక్కటే రోడ్డు. ఈ రోడ్డు విషయం మంత్రిగారికి రెండు, మూడు పర్యాయాలు చెప్పుకున్నాం. కర్నూల్ దగ్గర నుండి చీఫ్ ఇంజనీర్‌గారికి పదిసార్లయినా చెప్పినాము. ఎప్పుడు అడిగినా చూద్దామనే గాని, మామెొరనుగాని, మేము ఇచ్చిన 5, 6 పెటిషన్లనుగాని ఆలోచించి శ్రద్ధతీసుకున్నట్లు కనబడుటలేదు. అక్కడ దాదాపు 20,30 గ్రామాలు ఉన్నవి. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి పోవుటకు అవకాశంలేదు. కాబట్టి ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఈ రోడ్డును త్వరగా నిర్మించాలని ప్రభుత్వమును కోరుచున్నాను.

ఈ పద్దుక్రింద కేటాయించిన మొత్తం చాలా స్వల్పంగా ఉన్నది. కొన్ని జిల్లాలలోని డివిజనల్ ఇంజనీర్సు ఆఫీసులలో ఉద్యోగులు డబ్బు అలాట్‌మెంటు చాలక పనిలేక మిన్నకున్నారు. రోడ్లయొక్క ప్రాముఖ్యతను గమనించి ప్రభుత్వం ప్రతిగ్రామానికి రోడ్ల సదుపాయ కల్గించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం - జనరల్): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తూ కొన్నివిషయాలను ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచాను. రోడ్ల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. దేశాభివృద్ధి కమ్యూనికేషన్ మీదనే ఆధారపడి ఉంటుంది. రోడ్డు రవాణా సౌకర్యాలు లేనిచో రైతులు పండించే పంటకు సరియైన ధరలు వుండవనే విషయం గమనించాలని కోరుతున్నాను. టెక్నికల్ ఇబ్బందులని మరికొన్ని సాకులతో శ్రీకాకుళంజిల్లాలో రోడ్లను అభివృద్ధిచేయక పోవడం చాలా విచారకరమైన విషయం. పాతపట్టణం తాలూకాలో అక్కడ ఉన్న మహారాజాగారు ప్రజల సౌకర్యార్థం రమారమి 50 మైళ్ళ రోడ్డును నిర్మించారు. ఇప్పుడు జమీందారీ పోయింది. దానిని ప్రభుత్వం వశపరచుకొన్నది. ఆ రోడ్డును ఈవేళ రెండు, మూడు లక్షలు ఖర్చుచేసి రిపేరుచేస్తే ఎంతో బాగుండేది.

ఎప్పటికైనా ఆరోడ్లను వేయక తప్పదు. అందుచేత ఆరోడ్డు జిల్లాబోర్డుకు సంబంధించినదా? గవర్నమెంటుకు సంబంధించినదా, సర్వే అయినదా ? లేదా అని ఆలోచించక వెంటనే పూర్తిచేయించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. జమీందారులు వేసినరోడ్లు వున్నవి. కల్వర్టులు వున్నవి వాటిని neglect చేయటం వల్ల అవి పాడైపోతున్నవి. 10 వేలతో బాగుపడే రోడ్లును ఈసంవత్సరం బాగు చేయకపోతే మరుసటి సంవత్సరానికి 50 వేలు ఖర్చుపెట్టినా బాగుకాని పరిస్థితులు వుంటాయి. వాటిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది, ఒకనాడు ఉద్యానవనమై ఈనాడు కరువుప్రాంతమైన ఉద్యానవనమునకు ఒక రోడ్డు వేశారు. పొలాకి చెలమర రోడ్డు అది. అది ఈనాడు ఏమరమ్మతులు లేక చెడిపోయిన పరిస్థితిలోవుంది. బ్లాక్ టాప్ చేయకపోయినా సిమెంటురోడ్డు వేయకపోయినా కార్లు, బండ్లు పోవటానికి వీలుగా మరమ్మత్తు చేస్తే ప్రజలు ఎంతో ఆనందిస్తారు. డోల అనే గ్రామములో ప్రజలు భూమిని ఖరీదులేకుండా ఇస్తామని, రోడ్డువేయమని కోరినా మంచి రోడ్డువేయటం జరగలేదు. ఏదో 40 వేలు ఖర్చుచేసి ఒకరోడ్డు వేశారు. దానికి కల్వర్టుకడితేగాని అదిఉపయోగపడదు. అక్కడే పాలకిఛానల్ వుంది. 25 వేలు ఖర్చుచేసి కల్వర్టుకడితే ప్రజలకు ఎంతో ఉపయోగముగా వుంటుంది. ప్రజలు ఎంతో సంతోషిస్తారు.

ఇంజనీరింగ్ డిపార్టుమెంటువారు సంవత్సరములనుండి ఎందుకు ఈ విషయములో ఆలశ్యము చేస్తున్నారో నాకు అర్థంకావటములేదు. తారు, సిమెంటు రోడ్లు వేయాలని నేను చెప్పటంలేదు. మన ఆర్థికస్థితిని బట్టి ఏరోడ్లయినా వేయవలసిన అవసరముంది. ప్రభుత్వము ఇంజనీరింగ్ డిపార్టుమెంటుపై ప్రత్యేకమైన

దృష్టిని నిలిపి ఆలశ్యమునకు కారణములు తెలుసుకొని అలా జరగకుండా చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

పాతపట్నము తాలూకాలో ఆఫీసును ఏర్పాటు చేయాలని 3 సంవత్సరములనుండి బడ్జెటులో allot చేయటం జరుగుతున్నది. ప్రస్తుతం ఆఫీసు అద్దె ఇంట్లో వుంటువున్నది. రివర్ కు అవతల ప్రక్కన వుంది. అందువల్ల ప్రజలకు చాలా కష్టముగా వుంటున్నది. అందుచేత స్వంత బిల్డింగ్ అవసరమని బడ్జెటులో డబ్బు కేటాయించటం జరుగుతున్నది కాని ఆ ప్రయత్నము లేపి ఈనాటివరకు జరుగుటలేదు. ఇటువంటి విషయములలో ప్రభుత్వం అశ్రద్ధ వహించటంవల్ల ప్రజలకు ప్రభుత్వముపై ద్వేషం కల్గుతున్నది. ఏ డిపార్టుమెంటులలో లోపంవున్నదో గమనించి, వారిపై కఠినచర్య తీసికోవాలని మనవి చేస్తున్నాను. 18 సంవత్సరములనుండి ఇస్తున్న అద్దెతోనే ఈ భవనము తయారై వుండేది. ప్రజలు ఆ ఆఫీసుకు పర్లాకిమిడి మీదుగా వస్తున్నారు. తహసిల్దారు కూడా పర్లాకిమిడిలో వుంటాను ఆనాడు పర్లాకిమిడిలో అల్లర్లు జరిగినపుడు ఉద్యోగస్థులందరు కర్ఫ్యూవల్ల ఆఫీసులోనే వుండిపోయిన సంగతి మీకు తెలుసు. బోర్డర్ విషయాలలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసికోవాలని మంత్రిగారికి మనవిచేశాను. జిల్లాబోర్డులలో ఇంజనీరు లేడు, టెక్నికల్ డిపార్టుమెంటు లేదు హైవేస్ కు జిల్లాబోర్డుల పనిచేయటానికి వీలులేకుండా వుంది. అందుచేత వారికా పని ఇప్పిస్తే ఎంతో ఉపయోగముగా వుంటుంది. ప్రజలకు తృప్తిగా వుంటుంది. పది సంవత్సరముల క్రింద మనవి చేసినా ఇంతవరకు మా ఊరిలో రోడ్లను వేయటంలేదేమని ప్రజలు అడుగుతున్నారు. గవర్నరుగారు వచ్చినప్పుడు ఏదో మన్నుతో తాత్కాలికమైన మరమ్మతుచేస్తారు. గవర్నరుగారు వస్తే కొద్దిగానైనా రోడ్లు బాగుపడతాయనే అభిప్రాయముతో గవర్నరుగారిని invite చేస్తున్నారు,

మరియొక ముఖ్యమైన విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరంవుంది. అది మనరాష్ట్రప్రభుత్వమునకు సంబంధించినది కాకపోయినా శ్రద్ధ తీసుకోవలసివుంది. పర్లాకిమిడిలో light railway వుంది. అది నౌపాడ నుండి పర్లాకిమిడివరకు వుంది. 100 సంవత్సరాల క్రితం రైల్వేను start చేసినపుడు ఏవిధంగావున్నదో ఈనాడు అది అదే పరిస్థితిలోవుంది. ఎప్పుడూ 12 మైళ్ళ స్పీడులో వెడుతుంది. రాత్రులు 50 మైళ్ళ దూరం ఆ రైలులో ప్రయాణం చేయడానికి 10 గంటలు పడుతుంది.

ఆ రైలులో, రాత్రి ప్రయాణంచేస్తే ఎలక్ట్రిక్ దీపాలు ఉండవు. ఒక్కొక్కప్పుడు మధ్యనున్న చైను తెగిపోయి, పెట్టెలు నేపాడ వరకు పోయిన

సందర్భాలు ఉన్నాయి. అది చాలా ప్రమాదమైన పరిస్థితి. ఆ rails పెద్దవి చేస్తే బాగుంటుంది. వర్షాకాలంలో అయితే దానిమీద ప్రయాణం చేయిడానికి వీలే ఉండదు, ఆ rails పెద్దవి చేయడానికి సామాన్లు మూడు సంవత్సరాల క్రింద తీసుకొనివచ్చి నేపడులో పెట్టారు. ఆ మరమ్మతు చేయడానికి యింత వరకు డిపార్టుమెంటు అంగీకరించలేదు, సంజీవరెడ్డిగారిని ఒకసారి ఆ ట్రయినులో తీసుకొని వెళ్లాలని చూచాము. కాని ఆట్రయిను ప్రక్కనుంచే వారి కారు వెళ్లుట చేత ఆపరిస్థితి వారు గ్రహించే ఉంటారు. తిమ్మారెడ్డిగారు కూడ చూచారు. అందులో travel చేశారు. అందుచేత ఈ train విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

కళింగపట్టణం పోర్టు ఉంది. అది వ్యాపారానికి చాలా ముఖ్యమైనది. మాజిల్లాలో కోట్ల విలువచేసే జూటు, వేరుశనగ, యింకా రా మెటీరియల్సు యితర ప్రాంతానికి పంపించడానికి సరియైన సదుపాయాలులేవు, వాటిని రైలు మీద పంపడానికి అవకాశాలులేవు. అందుచేత కళింగపట్టణం పోర్టును అభివృద్ధి చేసినట్లయితే బాగుంటుంది. ఆరేవు కొన్ని వందల సంవత్సరాలనుంచి ఉన్నది. ఈవిషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోనాలని కోరుతున్నాను. హైవేస్ డిపార్టుమెంటులో జరుగుతున్న ఆలశ్యం, neglect తగ్గించి, తప్పుచేసిన వాళ్లపై కఠినంగా చర్యతీసుకొని, దేశాభివృద్ధికి ముఖ్యమైన communication విషయంలో శ్రద్ధ తీసుకోవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు (ఎలమంచిలి) : అధ్యక్షా, ఈ డిమాండు మీద మాట్లాడే టప్పుడు, ముఖ్యంగా విశాఖపట్టణంలో ఉన్న హైవేస్ ట్రంకు రోడ్డు గురించి చాలా మనవిచేయవలసియున్నది. తుని నుంచి, విశాఖపట్టణం పోయేమార్గంలో 20 మైళ్ల సిమెంటురోడ్డు వేశారు దానికి 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఆ రోడ్డుమీద కొన్నివాగులు ఉన్నాయి. ఆవాగులకు బ్రిడ్జెస్ కట్టలేదు. వర్షాకాలంలో ఈ వాగులమీద ప్రయాణం చేసేటప్పుడు గంటలకొలది బండ్లు, మనుష్యులు నిలచిపోవలసి వస్తున్నది. మా విశాఖపట్టణానికి రావలసిన ఆహారదినుసులు అన్నీ తునినుంచి లారీలమీద ఈరోడ్డుమీదుగానే రావలసి యున్నది. దానికి కూడ చాలా ఆటంకాలు కలుగుతున్నాయి. ఒకసారి R. D. O. గారు కుటుంబంతో వస్తున్నప్పుడు ఈట్రంకురోడ్డుమీద వాగులోనే చిక్కుపడిపోయినారు. ఈ వాగుపై వంతెన విషయమై ప్రభుత్వానికి ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేశాము. ఎంక్వయిరి చేశామన్నారు. దానికోసం డబ్బు శాంక్షన్ కూడ చేసినట్లు చెప్పారు, కాని యింతవరకు ఆబ్రిడ్జి కట్టలేదు.

తరువాత విశాఖపట్టణం, ఎలమంచిలి రోడ్డు ఉన్నది అది. second class రోడ్డు. దానిని ప్రొవిన్షలైజు చేశారు. దానిని బాగుచేసినట్లయితే ట్రంకురోడ్డు మీద ట్రాఫిక్ తగ్గుతుంది. అనకాపల్లిని avoid చేసినందువల్ల పదిమైళ్ల దూరం కూడ తగ్గుతుంది. ఆరోడ్డును ప్రొవిన్షలైజు చేసినప్పటి నుండి ఒక్కపార మన్ను అయినా పోయలేదు. ఆరోడ్ల మదుములు పాడైపోతున్నాయి. ఆరోడ్డుమీద వేసిన slabs పోయినందువల్ల రెండు మూడు accidents గూడ జరిగినవి. ఇంకొక ట్రంకురోడ్డు విశాఖపట్టణం నుంచి, విజయనగరమునకు, పోయేది. ఈరోడ్డు విషయంలోనే, నాల్గురోజుల క్రితము పత్రికలలో చూచే ఉంటారు. ఆరోడ్డులో బ్రిడ్జిమీద ఉన్న slab పోతే, అడ్డు వేయనందువల్ల ఒక కారు అగండిలో పడిపోయింది. బ్రిడ్జీలు కట్టినా కట్టకపోయినా, అధమపక్షం ఒక లైటుగాని, obstruction గాని పెట్టినట్లయితే ఈ accident జరిగిఉండేదికాదు కదా! దానిని బట్టి ఆరోడ్లు ఎంతటి అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయో ఆలోచించండి మాజిల్లాలో famine roads పేరుతో 1948-49 లో రమారమి వందమైళ్లు రోడ్లు వేశారు. ప్రతిరోడ్డుకు కల్వర్టులు కట్టారు. కాని అవి యేపరిస్థితులలో ఉన్నవో సూపర్‌వైజ్ చేయడానికి యెవరూ లేరు. అప్పుడు ఆరోడ్లకు 7 లక్షల 50 వేలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు వేయాలంటే 10, 12 లక్షలు అవుతుంది. వేసినటువంటి రోడ్లను maintain చేయకపోయినట్లయితే, వృధా అయిపోతుంది. కొన్ని రోడ్లమీద బండ్లు పోవడానికి కూడ వీలులేకుండా ఉన్నది. ఆబండ్లు రోడు ప్రక్కనుండి పోతే రైతులు ఒప్పుకోరు. ఈపరిస్థితిని యెన్నోసార్లు. మంత్రులకు చూపించాము. మంత్రులు బడ్జెట్టులో డబ్బు కేటాయిస్తాము అంటారు. కాని ఈసంవత్సరం (1958-59) బడ్జెట్టులో యెక్కడా కనిపించలేదు. ఇసుకరోడ్డు అయినా సరియైన పరిస్థితిలో ఉండేటట్లు చేయమని మేము కోరుతున్నాము. బ్రిడ్జీలమీద slabs వేసి ప్రయాణానికి అనుకూలంగా ఉండేటట్లు చేయుమనికోరుతున్నాం. ఎలమంచిలి తాలూకా నుంచి 250 వేల ధాన్యం బస్తాలు, విశాఖపట్టణం వస్తాయి ఆహారధాన్యాలన్నీ యీరోడ్డుమీద నుంచే రావాలి. అక్కడ నాలుగుమైళ్ల రోడ్డుమీద ప్రయాణంచేయడానికి బస్తాకు రూపాయిన్నర పుచ్చుకొంటారు. ఇట్లా ఉంటే రైతులు యెక్కువ పండించినప్పటికి, ఏమి లాభం పొందగల్గుతారు?

ట్రావెలర్సు బంగళాలను జిల్లాబోర్డుల ఆధ్వర్యం నుంచి హైవేస్ శాఖవారు తీసుకొన్నారు. వారు తీసుకొన్నప్పటి నుంచి పాడైపోయిన ఒక్క కుర్చీని కూడా బాగుచేయలేదు. పైగా అక్కడనుంచి వాచరున్ను తొలగించారు. అర్ధరాత్రి వేళ యెవరైనా వెళ్లినట్లయితే, తాళంవేసి ఉంటుంది. వాటిని హైవేస్

శాఖ maintain చేయలేకపోయినట్లయితే రెవిన్యూ డిపార్టుమెంటుకు యిచ్చినట్లయితే బాగుంటుందని ఈమధ్య ఒక ప్రపోజల్ వచ్చింది రెవిన్యూ డిపార్టుమెంటుకు, ఏ తహశీల్దారుకో ఎవరికోయిచ్చి, ఉపయోగపరచేటట్లు చేయమని కోరుతున్నాను.

ఏజన్సీ డెవలప్‌మెంటుకు మా చింతలపల్లి తాలూకాకు రోడ్ల కోసమని నాలుగు లక్షల రూపాయలు ప్రొవైడు చేశారు. అందులో పదివేల రూపాయలు కూడ ఖర్చు పెట్టలేదు. నేను ఒక యింజనీరుగారిని అడిగితే "staff లేదు, staff ఉంటేగాని మేము యేమీచెయ్యలేమని" అన్నారు. Staff ను sanction చేసి మొత్తం బడ్జెట్టులో కేటాయించారా? లేకుండా కేటాయించారా? అది సక్రమంగా ఖర్చు కాకపోతే యెందుకు? బడ్జెట్టులో చదువుకొని సంతోషించడానికా వేస్తోంట? ఎల్లాటుచేసిన డబ్బు ఖర్చు అవుతున్నదీ, లేనిది చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై యున్నది.

ఎలమంచిలి విశాఖపట్టణంరోడ్డుపైన ఉన్న మూడు వాగులపైన వంతెనలను నిర్మించాలని, ప్రొవిన్షలైజు చేసినరోడ్లను సక్రమంగా maintain చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. వెంకయ్య (అద్దంకి): అధ్యక్షా, ప్రస్తుతం మన వ్యాపారానికి, మన ఉత్పత్తివస్తువులు ఎగుమతి దిగుమతులకు రహదారి సౌకర్యాలుగాని, రైల్వే సౌకర్యాలుగాని, మైనరురేవులు సౌకర్యాలుగాని చాలినంత లేవనుట స్పష్టము. చౌకగా ప్రయాణం చేయడానికి వీలుగా ఉండే మైనరు రేవులను, కాలవలను అభివృద్ధి చేయుట అవసరం. బందరునుంచి నెల్లూరు వరకు ఉండే మైనర్ రేవులలో తగిన సౌకర్యాలుకలుగ జేయాలి. ఈమధ్యలో నిజాంపట్టణం మైనరురేవుగాఉంటూ ఉండేది. కాని ఆప్రాంతంలో యిప్పుడు ఎట్టిసౌకర్యం లేదు. మైనరు రేవులుగా అభివృద్ధి చేయడానికి రామాయపట్టణం, క్రొత్తపట్టణం, వాడరేవులాంటివి చాలా ఉన్నవి. వాటిని అభివృద్ధి చేసినట్లయితే అక్కడ ఉండే ఇనుపరాయి, పొగాకు, మిర్చి యితర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి యితర ప్రాంతాలనుంచి అనేక వస్తువులు తెప్పించుకోడానికి అవకాశాలు ఉన్నాయి.

మన బియ్యం కేరళకు వెళ్ళాలి. కేరళనుంచి హెచ్చుగా కొబ్బరి ఇక్కడకు రావాలి. అందువల్ల మైనర్ రేవుగా ఏర్పాటుచేయబోతున్న బందరుకు, కాండ్లా రేవులకు మధ్య ఇంకొక ఓడరేవు ఉండటం చాలా అవసరం. దానికోసం క్రొత్తపట్టణాన్ని select చేసి, శ్రద్ధ తీసుకొని, అతి త్వరలో దానిని minor port గా మార్చడానికి ప్రయత్నించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రైల్వే మార్గాల వ్యవహారం ఈ డిమాండు ప్రతిపాదించిన మంత్రిగారికి సంబంధించినదే. ప్రస్తుతం మద్రాసు నుంచి హైదాబాద్‌కు రాకపోకలు చాలా కష్టంగా ఉంటున్నాయి. బెజవాడ నుండి రాకపోకల సౌకర్యాలు కొంచెం అభివృద్ధి అయ్యాయి. కానీ బెజవాడ తరువాత చాలా ఇబ్బందిగా ఉంది. ఒంగోలు నుంచి హైదాబాద్‌కు మాచర్లమీదుగా railway line ఏర్పడినట్లయితే, మదాసు ప్రయాణం నూరుమైళ్ళు తగ్గుతుంది. హైదాబాద్ మాచర్లకు ఒక వందమైళ్ళలో ఉంది, తరువాత ఒంగోలు నూరుమైళ్ళలో ఉంది. అందువల్ల దాదాపు 110 మైళ్ళు తగ్గించడానికి అవకాశం ఉంది దానివల్ల మాజిల్లాలకు హైదాబాద్‌తో రాకపోకలు చాలా సుకరం అవుతాయి. అదేవిధంగా సింగరేణి నుంచి విశాఖపట్టణానికి ఒక రైల్వేలైను వేస్తే ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యం. చాలా దగ్గరదారి ఏర్పడి హైదాబాద్‌కు రాకపోకలు వృద్ధిచెందడానికి చాలా అవకాశాలు ఉంటాయి. వీటివల్ల ఆంధ్రదేశం నలుమూలల చాలా సన్నిహితం కావడానికి, రాజధానికి రాకపోకలు సులభతరం కావడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ రెండు railway lines కొరకు తీవ్ర కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

మన రహదార్లపై పెట్టే ఖర్చు అవసరాలకు తగినట్లుగా లేకుండా, చాలా స్వల్పంగా ఉంది. కానీ ఉద్యోగులు మాత్రం గోళ్ళుగిల్లుకొంటూ కూర్చుంటున్నారనేది స్పష్టం. మదాసు రాష్ట్రంలో ఖర్చు పెడుతున్నదానికి మించి మనం ఇప్పుడు ఎక్కువేమీ ఖర్చు పెట్టడంలేదు. మదాసురాష్ట్రంలో building designing, town planning మొదలైన వాటన్నిటికి ఇద్దరు మాత్రమే ప్రధాన ఇంజనీర్లు ఉంటున్నారు. కానీ ఇక్కడ ప్రతి ఒకదానికి ఒకరు ఉండటమే కాకుండా "Additional" అని, "Special" అనీ కొందరిని ఇముడుస్తున్నారు. ఇంతమంది ప్రధాన ఇంజనీర్లు ఈ రాష్ట్రానికి ఎందుకు ? వీరిని తగ్గించడానికి అవకాశంఉన్న సందర్భాలలో అయినా ఎందుకు తగ్గించకూడదు? Retire అయ్యే వారినైనా ఎందుకు retire కానివ్వరాదు ? ఈ హెచ్చు సిబ్బంది భారాన్ని తొలగించకపోతే, రాష్ట్రానికి దుబారాఖర్చు తప్పదని నేను సూచిస్తున్నాను.

అలాగే ఈరోజున సూపర్‌వైజర్, అసిస్టెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీరు మొదలైనవారు ఎందరో ఉన్నారు. అసిస్టెంటు ఇంజనీర్ చేసే పని ఏమిటి ? కేవలం bills checking కు మాత్రమే అవసరం అవుతున్నారు. ఆ checking పనిని డివిజనల్ ఇంజనీర్ చేయకూడదా ? కేవలం టపాపని చేయడానికి అసిస్టెంటు ఇంజనీర్ అవసరమా ? Estimates ను final గా approve చేసే

అధికారం ఈ అసిస్టెంటు ఇంజనీరుకు లేదు. వీటి దృష్ట్యా ఈ department లో ఉద్యోగులు ఎందుకు హెచ్చుగా ఉండాలో నాకు అర్థంకావడంలేదు. Department యొక్క పనులు, వాటి estimates చూచినచో ఎంత ధనం దుబారాగా వ్యయపర్చబడుతోందో తెలుస్తుంది. డిపార్టుమెంటులో ఉన్న విపరీతమైన దురలవాట్లను ఈ పై officers మాన్పించ గలుగుతున్నారా ? ఇంత సిబ్బంది ఉండీ కూడా ఈ department ను చాలా పకడబందిగా నడపలేకపోతుంది. కాబట్టి ప్రభుత్వం ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని జాగ్రత్తగా run చేయించడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

చినగంజాం నుంచి ఒంగోలు వరకు రహదారి అత్యవసరం. Railway line కు ప్రక్కగా ఇంకొకదారి లేదు. కేంద్రప్రభుత్వం ఎంతైనా grant ఇవ్వడానికి సిద్ధపడి ఈ railway line ను sanction చేసింది. కానీ ప్రతి సంవత్సరం allotment చూపుతున్నారు. కానీ estimates తయారుచేసి ఎందుకు ఖర్చు పెట్టలేకుండా ఉన్నారు ? నాలుగు సంవత్సరాలనుంచి ఈ విధంగా జరుగుతోంది. కానీ ఈ ఇంజనీరింగ్ విజ్ఞానంలో ఏదో లోటు ఉన్నదనే అంశం వంతెన కొట్టుకుపోవడమువల్ల స్పష్టం అవుతోంది. గుండ్లకమ్మమీద కట్టిన బ్రిడ్జి రెండు సంవత్సరాలకే వరదకు కొట్టుకుపోయింది. ఈవిషయంలో అత్యంత శ్రద్ధ చూపవలసి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈరోడ్ విషయంలో ఎంతైనా grant ఇవ్వడానికి సిద్ధంగా ఉంది కానీ దానిని మనం సద్వినియోగం చేసుకోలేక పోతున్నాము.

అదేవిధంగా మన రహదార్లు ఎన్నో మధ్య, మధ్య నిలచిపోయాయి. ఎన్నోదార్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఎంతోకాలంనుంచి ఇంకొల్లునుంచి కడవకుదురు వరకు ఉన్నమార్గాన్ని high ways తీసుకొని అభివృద్ధి చేయించమని కోరుతున్నాము. కానీ దానిని ఇంతవరకు తీసుకోవడానికి ప్రయత్నం చేయడంలేదు. ఈమార్గం రెండు తాలూకాలను కలుపుతూ 10-15 మైళ్ళ దూరం కలసివచ్చేలా చేస్తుంది. ఈ రహదారిలో రొంపేరుమీద కట్టిన బ్రిడ్జి నిరుపయోగంగా ఉంది. వర్షాలు పడితే ఆరోజుల్లో రాకపోకలు నిలిచిపోతాయి. ఉత్తర ఒంగోలు తాలూకా ప్రజలు, అందులో నా నియోజకవర్గం ప్రజలందరు ఈమార్గం గుండానే ప్రయాణంచేయవలసి ఉన్నది. Railway line కు ఇంకొకదారిలేదు. అందుచేత Highways Department ఈమార్గాన్ని త్వరగా అభివృద్ధి చేయవలెనని కోరుతున్నాను.

చిన్న చిన్న buildings చాలా ఉన్నాయి. వాటికి మరమ్మతులు కూడా సరిగాలేవు. వీటి మరమ్మతుకు ఒక వందరూపాయిలైతే, ఇంజనీరింగు సిబ్బందికి ఇంకొక వంద ఖర్చవడం తథ్యం. అందువల్ల గ్రామాల్లో ఉండే ఈచిన్న చిన్న buildings repair వ్యవహారం Minor Irrigation Department కు వదిలితే చౌకగాను, త్వరగాను జరుగడానికి ఎక్కువ అవకాశం ఉంది. కాబట్టి ఆవిధంగా చేయించమని కోరుతున్నాను. చిన్నచెరువులు వగైరా repairs కు ఈ Department వారు వెళ్ళినపుడు, ఈచిన్న buildings యొక్క repairs కూడా చూసుకొంటారు. ఆవిధంగా చేయమని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. సత్యనారాయణరాజు (చీపురుపల్లి - జనరల్): అధ్యక్షా! ఈ civil works మీద డబ్బు ఖర్చు పెడుతున్న విధానం చూచిన తరువాత ఈ demand ను బలపచరడానికి ఎంతమాత్రమూ వీలు లేకుండా ఉన్నదని, మనవి చేస్తున్నాను. మొట్టమొదట నుంచి మేము పదే పదే, చెబుతూ వస్తున్న విష యాలపై, ప్రభుత్వ విధానం ఇప్పటివరకూ మారలేదు. ఎప్పుడుచూసినా, పెద్ద పెద్ద భవనాలమీద, తదితర హెచ్చుస్థాయిల్లో ఉన్న పనులపైనే ఖర్చు పెడు తున్నారు గాని, దిగువ స్థాయిలో ఉన్నవాటికి ఏమాత్రము ఖర్చు పెడుతున్నట్లు కనపడడంలేదు. ఒక్క భవనాల విషయంలోనే కాక, రోడ్ల విషయంలో కూడ పరిస్థితి ఈవిధంగానే ఉన్నది. మామూలుగా ఈపల్లెటూళ్లలో road communication, సదుపాయాలు లేక చాల ఇబ్బందులకు గురవుతున్నారని, గత సంవత్సరము నుంచి చెబుతూ వస్తున్నా ప్రస్తుతం డబ్బు లేదని సాకులు చెబుతూ ఉన్నారు. కొత్తగా ఇస్తున్న గ్రాంటులో నుంచి ముప్పాతిక పాళ్లు, ఈ ఉన్నరోడ్లమీద black toping కొరకు cement వేయుటకొరకు, concrete చేసే కొరకు ఖర్చు పెట్టడంవల్ల డబ్బు లేకపోతే లేకపోవచ్చు. అయితే మేము ఆ programme ను కొంచెం ఆపి, రోడ్లు లేనిచోట communications ను వృద్ధిచెయ్యమని అంటున్నాము. ఇదివరకు ఎన్నోసార్లు ఈవిధంగా చెప్పాము కూడా. కాని దానిని గురించి ఏమీశ్రద్ధ తీసుకున్నట్లు కనపడలేదు. పూర్తిగా ఖర్చు పెట్టవద్దని చెప్పడం లేదు. ఖర్చును కొంచెం తగ్గించమని దిగువస్థాయిలో ఉన్నవాటిని మరమ్మతు చేయమని, అత్యావసరమైన చోట్ల భవనాలను కట్టించమని, మేము కోరుతున్నాం. గత సంవత్సరం కంటె, ఈసంవత్సరం రోడ్ల విష యంలో, ఖర్చు తగ్గించారు. గత సంవత్సరం State Road Development క్రింద 8 లక్షల రూపాయలు ఖర్చు పెడితే, ఈ సంవత్సరం 2 లక్షల 40 వేలు

తగ్గించారు. ఒక్క National High Ways కు మాత్రం ఆ ఖర్చును సమాన స్థాయిలో నడిపిస్తున్నారు: ఎందుకంటే దానికి అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం వారు భరిస్తున్నారు కాబట్టి. ముఖ్యంగా పల్లెటూళ్లలో, school buildings లేక కొన్ని, ఉన్నవాటికి మరమ్మత్తులేక కొన్ని పడిపోయినవి. పడిపోవడానికి సిద్ధంగా ఉన్నవి కూడా కొన్ని ఉన్నాయి. ఇవన్నీ ఎన్నోసార్లు, జిల్లా officer కు Special Officer కు Collector గారికి, District Board వారికి, తుదకు ప్రభుత్వ inspecting staff కు కూడ చూపించినప్పటికినీ, వారు ఇప్పటి వరకూ, ఏవిధమైన శ్రద్ధ చూపలేదు సరికదా, వాటివిషయంలో చర్య తీసుకున్నట్లుకూడ కనిపించదు. School భవనాలు లేనందువల్ల అక్కడి ప్రాథమిక విద్య పూర్తిగా కుంటుపడుతున్నది.

గత సంవత్సరం 11 లక్షల రూపాయలు Road Fund క్రింద allot చేసినప్పటికినీ పూర్తిగా ఆ ధనాన్ని ఖర్చుపెట్టకుండా, ఏదో, 3 లక్షల రూపాయలు మాత్రం, ఖర్చుపెట్టి ఊరుకున్నారు. Road communications చాలా ఇబ్బందికరంగా ఉన్నవని, ప్రతిసభ్యుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తుంటే, కేటాయించిన ధనాన్ని పూర్తిగా ఖర్చు చెయ్యకుండా ఈ విధంగా మిగల్చడానికి కారణం ఏమిటో కనపడడంలేదు. మొత్తం జిల్లాలు అన్నింటిలోనూ, శ్రీకాకుళం జిల్లా, ఈ Road communications సందర్భంలో, చాల వెనుకబడి ఉన్నదని, ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పాము. ఎన్నో రహదార్లను వెయ్యడానికి, రమారమి, 20, 30 సంవత్సరాల క్రితమే స్కీములు మంజూరుచేసి, వాటికొరకు, lands acquire చేసినప్పటికినీ. ఇప్పటివరకూ అక్కడ రోడ్డు వెయ్యడం జరగలేదు. 10, 15 వేల రూపాయల విలువగలస్థలాన్ని తీసుకొని, survey చేయించి, రాళ్లు పాతించికూడ, అలాగే ఉంచివేశారు. ముఖ్యంగా major district roads ఒక దానికి ఒకటి కలిపి, bus లను నడిపిస్తే వాటివల్ల అదనంగా డబ్బురావడానికి అవకాశం ఉంటుందని, ఎన్నోసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినాము. 10, 15 సంవత్సరాల నుంచి ఒక్కరోడ్డుకూడ, వెయ్యలేదు. శ్రీకాకుళం జిల్లాలో మన ముఖ్యమంత్రి tour చేసినప్పుడు, వారికి చూపించాము. శ్రద్ధవహించి, వారు [illegible]ని చూచారుకూడా. అప్పుడే కోమటిపల్లి - గర్భం రోడ్డును కూడా చూపించాము. ఆ ప్రాంతం నుంచి manganese, ఎన్నో వేల టన్నులు ప్రతివేల ఎగుమతి అవుతున్నది దానివల్ల ప్రభుత్వానికి కూడ royalty మూలకంగా, చాల డబ్బు వస్తున్నది. నాటుబళ్లమీద manganese ను, ఆ గర్భం రోడ్డుమీదుగా, ఇటు గరివిడికి, అటు కోమటిపల్లికి తీసుకు వెళ్లడానికి చాల కష్టంగాఉన్నది. ఈ సంగతులన్నీ, శ్రీ సంజీవరెడ్డిగారికి వారు

Deputy Chief Minister గా ఉన్నప్పుడు చూపించి, చెప్పాము కూడా. ఇప్పటికి 3 సంవత్సరాలు అయినది, ఇప్పటివరకూ దానిని గురించి శ్రద్ధతీసుకో లేదు. అక్కడి రోడ్లపై పెట్టిన పెట్టుబడి, కనీసం 5 సంవత్సరా లలో తిరిగి వచ్చేస్తుందని కూడ చెప్పాము. అప్పుడు కొంత డబ్బు ఖర్చుపెట్టి గర్భం నుంచి ఒక మట్టిరోడ్డు వేశారు, culverts కూడ కట్టారు. వాటిని సకాలంలో మరమ్మత్తు చెయ్యకుండా, అలాగ వొదిలివేయడం వల్ల ఈమట్టి రోడ్డు అంతా wash out అయిపోయి, culvetrs మాత్రమే మిగిలి పోయాయి. ఈవిషయాలన్నీ ఎన్నిసార్లు చెప్పినప్పటికినీ, ఒకచే పాటగా అయిపోయిందిగాని, action మాత్రం ఏమీ తీసుకోలేదు. గనుక ఇప్పటికైనా ప్రభుత్వము తగు శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను.

మన ఆంధ్రప్రదేశ్ లో ఉన్న railways లో కొంతభాగం Central Railway కి, కొంత South Eastern Railway కి, కొంత Southern Railway కి, చెంది ఉండడంవల్ల తగినంత అభివృద్ధి చెయ్యడానికి అవకాశం లేకుండా ఉన్నది. కాబట్టి మూడు, ముక్కలు కాకుండా, అన్నిటినీ, సమీకరించి Waltair నుంచి Bezawada కు, Masulipatam నుంచి Guntakal కు, రెండు section లు అధమము ఈ ప్రాంతానికి కలిపి, ఒక central zone గా ఏర్పరచి, దానికి Secunderabad ను Headquarters గా పెడితే మన సోదరులు అటునెల్లూరు నుంచి, ఇటు విశాఖపట్నం నుంచి, మన Capital కు రావడానికి చాల అనుకూలంగా ఉంటుంది. అది జరుగనినాడు, ఏపని అయినా, అభివృద్ధి చెయ్యడానికి వీలుండదు. కాబట్టి, ఈ Railways ను కలిపి, ప్రత్యేకంగా ఒక zone ఏర్పాటుకుగాన, కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంకొకవిషయం ఏమంటే, Government Buildings యొక్క maintenance staff 25, 30 సంవత్సరాలనుంచి పనులు చేస్తుంటే వాళ్లకు notice లు ఇచ్చి, వాళ్ల services ను break చేస్తూ ఉన్నారు. ఈ రకంగా రమారమి 150 మంది workers ఉన్నారు. వాళ్ల service ను ఖాయం చెయ్యకుండా, break చేసుకుంటూ తీసుకువస్తున్నారు. ఇంత విపరీతంగా ఖర్చుపెట్టి కట్టించే ఆ buildings ను, మంచి స్థితిలో ఉంచడానికి ఏర్పాటు చేసిన ఆ staff యొక్క services ను ఖాయం చెయ్యకుండా, ఇలాగ ఉంచడం చాల అన్యాయము. కావున ఆ 150 మంది workers ను, ఖాయం చేసి, Government Service Rules, allowances వారికి కూడ వర్తించేటట్లు చెయ్యాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

श्री ज्ञान दा गांधी : (भकनाल–जनरल) माननीय अध्यक्षजी । अभी हमारे सा मने माननीय मंत्रीजी ने पी. डब्लू. डी. के जो मतालेबात पेश किये है वह असंतोशजनः मालूम होते है। यह महकुमा हर महकूमे से बहुत ज्यादा अहम समझा जाता है क्योंकि आमदोरफत के लिये यह कम्युनिकेशन ही हमारा मुख्य उद्देश्य है। लेकिन इ डिपार्टमेंट मे जितना करपशन होता है उसके लिये मै चाहता हूं कि माननीय मत्रीजं इसपर खास ध्यान दें। कंट्रेकटर्स पी डब्लू डी इजीनियर्स सुपरिनटेंडेंट्स वगेरा बहुत करपशन होता है। उसको खतम करनें के लियें खास इन्तजाम करन चाहिये ।

कम्युनिकेशन्स के तहत रेल्वे भी आता है। आंध्रप्रदेश कायम होने के बाद हम आंध्र प्रदेश के लियें अलग रेल्वे जोन चाहते थें। लेकिन वह अब तक कायम नही हुआ मै आपको बतलाता हू नार्थ इस्टर्न फ्रान्टियर के लिये एक अलग जोन है। उसक एरिया १७६० मुरब्बा मील है। उस से बढकर आंध्र प्रदेश का एरिया २८६० मुरब्ब मील हैं। यह उससे भी ज्यादा होने पर भी यहां जोन नही बनाया गया है। तो मं पूछता हूं हमारी हुकुमत सेन्ट्रल गवर्नमेन्ट को क्यूं फोर्स नहीं करती कि आंध्रप्रदेश के लिये अलग जोन बनाया जाये। मै हूकूमत से चाहता हू कि वह इस तरफ खास ध्यान दे।

तुंगभद्रा नदी पर हुंगेरी के पास एक पुल बनाया जा रहा है जो नेशनल हाइवेज मे शुमार किया जाता है। इसपर गवर्नमेन्ट खास ध्यान दे। क्यूकि यह नेशनल हाइवेज पर है। और एक स्टेट को दूसरी स्टेट से मिलाने का रास्ता हैं। इसपर खास ध्यान देने की जरुरत है।

इसी तरह गोदावरी नदी पर एक पुल बनाया जा रहा है। उसका काम बहुत ही सुस्ती से हो रहा है। मै कहूंगा कि १९५८–५९ का बजेट खतम होने तक उस काम को पूरा करवानें की कोशिश करें।

गुजश्ता बजेट सेशन मे माननीय मंत्रीजी नें एरलाइन्स के बारे मे बयान दिया था हमारा उद्देश्य कम्युनिकेशन का मतलब यही हैं कि जनता को कपिटल तक आने के लिये हर तरह की सहूलत हो। हमारे आंध्र प्रदेश मे विशाखापटनम बहुत बडी बन्दरगाह है वहां से हैदराबाद वया वेजवाडा एक एर लाइन कायम करने के लिये आंध्र प्रदेश की हुकूमत सेंन्ट्रल गवर्नमेंट सें पुर जोर अपील करें। मै आशा करता हू कि इस लाइन को जल्द ही जारी करवाया जायगा।

अब रहा तेलंगाना और आंध्र का मसला। बनिसबत आंध्र के तेलंगाना मे पी. डब्लू. डी. रोड्स बहुत कम है। हुकुमत इस तरफ कम तवज्जोह देती है। माननीय मंत्री जी भी तेलंगाना के एक मंत्री है। मै उनसें चाहता हुं कि वह तेलंगाने की तरफ तवज्जोह देकर यहां रोड्स ज्यादा बनाने की कोशिश करें। डिसट्रिक्ट बोर्डस के तहत जितने भी रोड्स हैं वह बिल कुल खराब और नाकिस हालत मे है। हुकुमत डिसट्रिक्ट

बोर्डस के जो फड्स है उसको पी. डब्लू.डी के तहत लेकर या नही तो पी. डब्लू.डी. के मद मे से डिस्ट्रिक्ट बोर्डस को देकर रोड्स मरम्मत करने में सहायता दे मै ऐसी आशा करता हूं। रोड्स के बाजू दरख्त नसब किये जाते है। यह हमारें सेंट्रल गवर्नमेंट का उद्देश्य भी है। वह महोत्सव भी मनाया जाता है और रोड्स के बाजू दरख्त लगाकर रोड्स को सायादार बनाने और मुसाफिरों को सहूलत पहुचाने का एक उद्देश हमारे सामने है मगर हम देखते हैं कि ओवरसियर्स और सब ओअरसियर्स जो दरख्त ज्यादा उम्र वाले हो जाते है उनको खतम करके उनकी लकडी अपने चूल्हे मे इस्तेमाल करलेते है। और गेंग कूली भी इन दरख्तों को तरफ तवज्जोह नही देते। मैं माननीय मंत्रीजी से प्रार्थना करता हूं कि वह इस बारे में खास ध्यान देकर ऐसी हर हरकत दूर करने की कोशिश करे।

इस साल के बजेट मे सिविल वर्क्स के तहत ताल्लुके मकथल की मकथल ता-नारायण पेट रोड के लिये १,७५००० रुपये एलाट किये गये है। सइके लिये रखम तीन साल से बजेट मे इसी तरह से आती रही है लेकिन काम नही होता वह बहुत ही बडा रास्ता है जो रायचूर और गुलबर्गा को मिलाता है। मैं माननीय मंत्रीजी से प्रार्थना करता हूं कि इस बजेट मे इस काम के लिये जो रखम एलाट की गयी है वह इसी साल पूरी खर्च करके उस काम को पूरा करवाये और इस काम पर खास निगरानी करे

उसी ताल्लुके के तहत मरकल ता मनासपूर रोड जो नारायनपेट जाती है और महबूब नगर को भी मिलाती है उस रोड कि बडी जरुरत है उसके बारे मे कयी बार माननीय मंत्रीजी को याद दिलाया गया है। इस बजेट मे उसके लिये १४६०० रूपये एलाट किये गये है। वह बहुत ही कम हैं। उसको ज्यादा करके उस रोड पर मेटलिंग करने की जरुरत है मै आशा करता हूं कि उसको पूरा किया जायगा।

ताल्लुके कोडंगल मे कुछ मौजे इंटीरियर के और हिल्ली प्लेस के हैं। वहा रोड्स नही है। उस तरफ भी ध्यान देने की जरूरत हैं। मैं माननीय मंत्रीजी से प्रार्थना करता हू कि वह इसपर ध्यान दें।

इसके बाद अजीज अहमद सीनियर असिसटेंट डाइरेक्टोरेट माइन्स दकन इन्डस्टेन्ड सेंडीकेट के जरये जो रोड्स बनवाये हैं गलत हिसाबात दाखिल करके लाखो रुपया तामीरात से हासिल किये है। उसके बारे मे सी आइ डी से तहकीकात करा रहें हैं। यह साहेब मौसूफ सी आइ डी को डरा धमका रहे है। मै माननीय मंत्रीजी सें चाहता हू कि वह इस करपशन को रोकने के लिये खास इंतेजाम करें।

(*Smt. T. Laxmi Kantamma in the Chair*)

गदवाल ताल्लुका इससे पहले रायचूर जिले के तहत था। अब आंध्र प्रदेश कायम होने के बाद वह आंध्र में आगया है। लेकिन गदवाल के लिये कोयी रास्ता

नही है। एक ही रास्ता गदवाल से रायचूर होता हुआ रायचूर पहुचता है। वह नाकिस रोड है। इसपर मिसनरीं वर्क के लिये मोरम अन्दाजी होती है। मगर पी. डब्लू डी. के इंजीनियर्स वक्त पर पानी न डालने की वजह से उस रास्ते पर से गुजरने वाले टी, बी मे मुबतेला होने का अन्देशा है। मै माननीय मंत्रीजी से चाहता हूं कि वह इंजीनियरों की इस गलती को देखें। और उस रोड को बहुत जल्द तकमील किया जाय तो अच्छा है।

निजाम सागर डेवलपमेंट आफिस के तहत २६० मील की एक रोड तामीर करने के लिये कअी बार स्टीमेट किया गया। इसमे से ६० मील पर काम हो गया है। अभी २०० मील का काम होना है। इसके जरये निजामसागर के कअी बडें बडें प्राजेक्ट्स को इंप्रु करने मे मदत मिलेगी। हुकुमत को इस तरफ खास ध्यान देकर इसको जल्द पूरा करना चाहिये।

मै आखिर में माननीय मंत्रीजी से यह चाहता हूं कि उनके डिपार्टमेंट मे जो बहुत ज्यादा करपशन है उसको रोकने की कोशिश करे। मै आशा करता हूं कि वह इस दृष्टिकोन का सामने रखेगें।

आखिर में मै यह भी कहूंगा कि जक्कल ता चिक्कडपल्ली रोड मिनिस्टर साहब की इनायत से मंजूर हो गअी है। लेकिन वहां काम नही होरहा है। इसपर मिनिस्टर साहब खास तवज्जोह करें। मुझे आशा है कि वह इस काम को पुरा करेंगे।

मै माननीय अध्यक्षजी का आभार मानते हुअे अपने शद्ब को समाप्त करता हूं।

* శ్రీ ఝస్. నారాయణప్ప (గూటి-జనరల్) :- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన రహదారులకు, బిల్డింగులకు, వంతెనలకు, సంబంధించినటువంటి పద్దును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచినాను. ఇపుడు హైవేస్ డిపార్టుమెంటుకు కేటాయించిన మొత్తము రోడ్ల మరమ్మతుకు చాలదనియు, దానిని ఇంకా హెచ్చుచేయమనియు మంత్రిగారిని కోరుచున్నాను. ఇపుడు దాదాపు రాయలసీమలో 2 సంవత్సరములకు 3 సంవత్సరములకు ఒకసారి వర్షాభావము వల్ల కరవు వస్తూవుంటుంది. కరవు వచ్చినపుడు వ్యవసాయ కూలీలకు, బీదలకు, హరిజనులకు పని కల్పించేనిమిత్తమై ప్రభుత్వము రోడ్ల మరమ్మతు కార్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంలో దాదాపు 2-3 వందల మైళ్ళ రోడ్లను ప్రభుత్వమువారు అనంతపురం జిల్లాలో వేయించినారు.

ఇప్పుడు అక్కడ మట్టిరోడ్లు మాత్రమే ఉన్నాయి. అక్కడ చెట్లు చేమలు మొలిచి అడివి పెద్ద గ్రామములై పోయినాయి, కాని ఆ రోడ్ల మరమ్మతు మాత్రం జరుగ

లేదు. ముఖ్యమంత్రిగారికి ఈ విషయం తెలుసును. ఎన్నోసార్లు ఆశాఖ మంత్రిగారికి చెప్పాను. ఒక సంవత్సరంలోనే ఈ famine రోడ్లనన్నింటిని మరమ్మతుచేసే ఆర్థికస్తోమతు మనకు లేదు కాబట్టి కనీసం అయిదు సంవత్సరాలో పది సంవత్సరాల లోపుగా ఈ రోడ్ల మరమ్మతు చేయడానికి ఒక విధమైన ప్రణాళికను ఏర్పాటుచేసి ప్రతిసంవత్సరం కొన్నివేలరూపాయలైనా కేటాయిస్తే కొంత పని జరుగుతుంది. కేవలం వెనుకబడిన ప్రాంతం కాబట్టి అక్కడ ఉండే మట్టి రోడ్లనైనా metal రోడ్లు చేయాలని కోరాము. విజ్ఞప్తులు పంపాము, దీనిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. గుత్తి తాలూకాలో నాగసముద్రం అని ఒక ఊరు కొండల ప్రాంతంలో ఉన్నది. అక్కడకు చాలా ప్రాంతాలనుంచి చాలా వేలు వందలు మైళ్ళ దూరంనుంచి ప్రతి అమవాస్య రోజున రోగులువచ్చి మందులు ఉచితంగా తీసుకుపోయే సాంప్రదాయం చాలవేలసంవత్సరాలనుంచి ఉన్నది. గుత్తినుంచి నాగసముద్రం మీదుగా వజ్రకరూరు పోయే రోడ్డును మరమ్మతుచేసే విషయం, గుంతకల్లునుంచి నాగసముద్రంమీదుగా పామిడికి ఒకరోడ్డు వేయించే విషయమై ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. వాటి విషయమై ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు. దయవుంచి మంత్రిగారు ఈ రెండు రోడ్లవిషయం దృష్టిలో పెట్టుకుని మరమ్మతుచేసే ప్రయత్నం చేస్తారు అని ఆశిస్తున్నాను. గుత్తిపట్టణం తాలూకా కేంద్రం. అక్కడనుంచి బళ్ళారిపోయేరోడ్డుపై తారువేయాలని ఇదివరలో కోరాము. కొంతవరకు తారువేయడానికి డబ్బుకూడా కేటాయించారు. పనిమాత్రం చురుకుగా జరగడం లేదు. కంట్రాక్టర్లు రేట్లు తమకు గిట్టటం లేదని ముందుకు రావడం లేదు అటువంటప్పుడు డిపార్టుమెంటుద్వారానే ఆ పని చేయిస్తే బాగుంటుంది, లేదా, రేట్లను revise చేసి కేటాయించిన మొత్తాలు lapse కాకుండా పని చురుకుగా జరిగే ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను. గుంతకల్లును జిల్లా కేంద్రం చేయాలని ఇదివరలో ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తులు ఇచ్చారు. గుంతకల్లు వ్యాపారకేంద్రం, రైల్వేకేంద్రం. రైతులు పండించే ముడి పదార్థాలను గుంతకల్లుకు తీసుకువచ్చే లారీలు, బస్సులు- వీటి traffic ఉరవకొండమీదుగా రావలసియున్నది. గుంతకల్లునుంచి ఉరవకొండ 22 మైళ్ళదూరం, ఈ రోడ్డును తారురోడ్డు చేయాలని కోరాము. ముఖ్యమంత్రిగారు దయతో లక్ష రూపాయలు కేటాయించారు, చీఫ్ ఇంజనీరుగారు కూడా ఆ రోడ్డు బాగుచేయించడానికి special interests చూపించారు. టెండర్లను పిలిస్తే కంట్రాక్టర్లు రేట్లు మాకు గిట్టడంలేదు, పనిచేయడానికి వీలుకాదు అని చెబుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరుగారితో చెబితే అవి షెడ్యూల్డు రేట్లు, revise చేయడానికి

వీలులేదు, అంటున్నారు. కంట్రాక్టర్లకు గిట్టకపోతే డిపార్టుమెంటుద్వారా చేయించి లేదా రేట్లను రివైజుచేసి కంట్రాక్టర్లకు ఇచ్చి వెంటనే కేటాయించిన మొత్తాలను అనుకున్న కాలంలోపల ఖర్చుపెట్టి ప్రజాసౌకర్యం కలుగజేయాలని మనవిచేస్తున్నాను. గుంతకలునుంచి బళ్ళారిపోయే రోడ్డులో రెండు వంతెనలు కడుతున్నారు. గడచిన సంవత్సరంలో అక్కడ పెద్ద వర్షాలు కురిసి రెండు మూడు లారీలు ప్రవాహంలో మునిగి కొట్టుకుపోవడం, నలుగురైదుగురు చనిపోవడం జరిగింది. ఈ దుస్సంఘటన కారణంగా రెండువంతెనలను కడుతున్నారు. ఇవి చాలవు. ఇంకా పెద్ద వంకలున్నాయి. అది నల్లరేగడిభూమి. అంచనహాలు దగ్గర వంతెన పని ప్రారంభం జరుగుతోంది. దోనేకల్లు, అంచనహాలుకు మధ్య ఒక వంతెన కడుతున్నారు. అది కాకుండా దోనేకల్లుకు గడేకల్లుకు మధ్య ఒక పెద్ద వంక ఉన్నది. అది బళ్లారిసరిహద్దు సమీపంలో ఉన్నది. మైసూరు ప్రభుత్వమువారు చక్కని రోడ్లు వేశారు, చెట్లునాటుతున్నారు. రోడ్లను బాగామరమ్మతుచేసి black top చేసి సుందరంగా, అందంగా చేస్తున్నారు. మన వైపురోడ్డు అధ్వాన్నంగా ఉన్నది. ఎందుకు అట్లా ఉన్నది అంటే కంట్రాక్టర్లు రావడం లేదని డిపార్టుమెంటువారు చెబుతున్నారు. ఈ రోడ్లను మరమ్మతుచేసి అటువైపురోడ్లకంటె ఇవి మిన్నగా ఉన్నవని చెప్పే ప్రయత్నం చేయవలెనని కోరుతున్నాను. డిపార్టుమెంటువారు శ్రద్ధగానే ప్రయత్నం చేస్తున్నారు. అయితే రేట్లు కారణంగా కంట్రాక్టర్లు ముందుకు రావడంలేదనే స్థితిలో ఏదో ఒక మార్గాన్ని వెదకి వెంటనే పనులు చేయాలని కోరుతున్నాను. మరొక విషయమేమంటే అనంతపురం జిల్లాబోర్డు భవనాలు మరమ్మతుకావడంలేదు. వీటికి కేటాయించే మొత్తం చాలా స్వల్పం. జిల్లాబోర్డు ఆధ్వర్యంక్రింద జరిగే పాఠశాలలు చాలా ఉన్నాయి. వందలకొలది పాఠశాలలున్నాయి. అవి ఈనాడు పడిపోతున్నాయి. వాటికి స్వల్ప మొత్తాలనైనా ఖర్చు చేసి మరమ్మతు చేయించి నిలుపుకుంటే బాగుంటుంది. వీటిని మరమ్మతుచేసే విషయమై శ్రద్ధతీసుకొని ప్రభుత్వం అనంతపురం జిల్లాబోర్డుకు building grants ఎక్కువ ఇవ్వాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి (అనవర్తి): అధ్యక్షా, మంత్రిగారు ఈరోజున రవాణా సౌకర్యాలగురించి ప్రభుత్వభవనాలగురించి పద్దును ప్రవేశపెడుతూ కొద్దిసేపు మాట్లాడారు. మాట్లాడుతూ ఈసంవత్సరంలో గతసంవత్సరం లోకంటె రోడ్ల మరమ్మతులకు, రవాణా సౌకర్యాలకు ఎక్కువఖర్చుచేస్తున్నామని చెప్పారు. కాని ఇక్కడ ఉండే కొన్ని పద్దులను చూస్తే ఆరీతిగా ఖర్చుపెట్టడం

లేదని తెలుస్తోంది. ముఖ్యంగా మనరాష్ట్రంలో రవాణా సౌకర్యాలు సరిగా లేవు. మనరాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. బడ్జెటును చూస్తే జాతీయ రహదారులక్రింద ఎక్కువ ఖర్చు చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. Major District Board Roads క్రింద 17 లక్షలు ఖర్చుచేస్తున్నారు. Ordinary రోడ్లక్రింద రెండు లక్షలు మాత్రం ఖర్చు చేస్తున్నారు. ఈ విధంగా ordinary రోడ్లమీద ఖర్చు చేస్తుంటే మన రాష్ట్రంలోని ప్రతిగ్రామానికి రోడ్ల సౌకర్యం అందచేయడానికి కొన్ని శతాబ్దాలు పడుతుంది. గతసంవత్సరం కర్నూలు డివిజన్‌లో కొన్ని పనులకు డబ్బు కేటాయించి దానిని ఖర్చుచేయకపోవడానికి కారణాలు తెలియడం లేదు. ఈ విషయమై మంత్రిగారు చెబుతారని అనుకుంటాను. కర్నూలు స్పెషల్ డివిజన్‌లో 'forming a by-pass at Dhone' అనే పనికి పోయిన సంవత్సరం లక్ష రూపాయిలు కేటాయించారు. Revised estimate చూస్తే అందులో 100 రూపాయిలు మాత్రం ఖర్చుచేసినట్లు తెలుస్తోంది. అదికూడా ఎందుకు ఖర్చుచేశారో తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. డబ్బు బడ్జెటులో కేటాయించి ఖర్చు చేయకపోవడం శోచనీయం. ఇక నా నియోజకవర్గం గురించి కొంచెం చెబుతాను. అందులో కృష్ణగిరిఫిర్కా అని ఒకటి ఉన్నది. ఆ ఫిర్కాలో కనీసం ఒకమైలు రోడ్డు అయినా లేదు. అది బీద ఫిర్కా. ఎక్కువమంది వేరుశనగకాయ పంట పండిస్తారు, రవాణా సౌకర్యాలు లేని కారణంచేత మార్కెటు రేటుకంటె ఒక రూపాయి తక్కువ అమ్ముకుంటుంటారు. ఫిర్కాచుట్టూ 9, 10 మైళ్ళలోపల రోడ్డే లేదు. ప్రభుత్వం ఈ విషయాల గమనించి ఈ ఫిర్కాలో కనీసం ఒక రోడ్డునైనా, ధోన్‌నుండి కోడుమూరు వరకు అయినా, వేయించాలని కోరుతున్నాను. ఈ రోడ్డు విషయం ఇదివరలో ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ధనాభావంవల్ల ఆ రోడ్డు వేయడానికి సాధ్యం కాదని అక్కడ అధికారులు చెప్పారు.

ఈ విషయములన్నింటినీ విచారించి కావలసిన డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. మేజరు డిస్ట్రిక్టురోడ్డుస్సకు గత సంవత్సరము కొన్ని లక్షల రూపాయలు కేటాయించారు. మైనరు రోడ్డుస్సకు కూడా కొంత కేటాయించడము జరిగింది. ఈ విధంగా కేటాయించిన డబ్బును సరిగా ఖర్చుచేయడము లేదు. ప్రతిసంవత్సరము డబ్బు మిగులుస్తూంటే రోడ్లు అభివృద్ధి చెందడం కష్టం. పత్తికొండనుండి ఆదోనికి పోయే రోడ్డులో ఒక వంతెనకు స్తంభాలు కట్టడం కూడా జరిగింది. మూడేళ్ళక్రిందట పెద్ద తుఫాను వచ్చి ఆ స్తంభాలు పడిపోయాయి. ఈ విధంగా ప్రభుత్వము డబ్బు సక్రమంగా ఖర్చుకావడంలేదు. ఖర్చు

చేసిన డబ్బు నీటిపాలవుతున్నది. ఇకముందు ఇట్లా జరగకుండా ఆ వంతెనను వెంటనే పూర్తిచేయవలెనని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ బి. రామారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, సివిల్ వర్క్సుకు సంబంధించిన బడ్జట్ మొత్తాన్ని ఆమోదిస్తూ మంత్రిగారికి కొన్ని సూచనలు తెలియచేయదలచుకున్నాను. హైవేస్ డిపార్ట్‌మెంటులో లోయస్టు టెండర్సుకే కాంట్రాక్టుల ఇవ్వవలెనని ఒక నియమము. ఇది చాలా సబబుగా కనిపించినప్పటికి ఇందులో ఉన్న కష్టములను ఆలోచించవలసియున్నది. కాంట్రాక్టరుకు సాధారణంగా పన్నెండున్నరనుంచి పదిహేను శాతమువరకు మార్జిన్ ఉంటుందని జనవాక్యము. ఐతే కొందరు కాంట్రాక్టర్లు 25 శాతము, 50 శాతమువరకూ కూడా తక్కువగా కోట్ చేస్తూ ఉంటారు. అట్టి సందర్భములో లోయస్టు టెండరును అంగీకరించినందువల్ల కొంత నష్టం వస్తుంది. పని సరిగా జరగడానికి అవకాశముండదు. ఇంత తక్కువ మొత్తానికి కాంట్రాక్టు తీసుకున్న ఆసామి పనిని కట్టుదిట్టంగా చేయడు కదా అనే విషయము ఆలోచించాలి. పని సక్రమంగా చేయడమయినా అతను మానాలి, లేదా ఉద్యోగులతో ఏవిధముగనైనా లాలూచి పడాలి, అతడు న్యాయంగా పనిచేయాలంటే ఆ మొత్తము సరిపోదు- 12 శాతము కాంట్రాక్టరుకు లాభమున్నది. ఎస్టిమేటు తయారుచేసినప్పుడు ఆ పనికి 40,50 శాతము తక్కువగా కాంట్రాక్టు తీసుకున్నట్లయితే అతనికి ఏ విధముగా గిట్టుబాటవుతుందో నాకు అర్థంకాదు. ఇంజనీర్లు వేస్తున్న ఎస్టిమేట్లను ఎక్కువగా ఉన్నాయని భావించి ప్రతి సంవత్సరమూ 10 శాతమువంతున ఎస్టిమేట్లను తగ్గిస్తున్నారు. ఇట్టి సందర్భములలో కూడా కాంట్రాక్టర్లు పోటీపడి చాలా తక్కువ రేట్లకు టెండర్లు పెట్టినందువల్ల ఎట్టి దుష్ఫలితాలు, దుష్పరిణామాలు సంభవిస్తవో గమనించవలసి ఉంది. వీటి కారణంగా పని సక్రమంగా జరుగకపోవడం సంభవిస్తుంది. రెండు సంవత్సరములుండవలసిన రోడ్డు 6 నెలలలోనో, 3 నెలలలోనో పాడైపోతున్నది. ఈ విషయములన్నింటిని గమనించి అధికారులు టెండర్లను అంగీకరించే సందర్భంలో విచక్షణ చూపవద్దని లోయస్టు టెండరు ఐనంతమాత్రాన దానిని అంగీకరించవలెననే నిర్బంధం ఉండరాదని మనవి చేస్తున్నాను. విచక్షణరహితంగా లోయస్టు టెండరుకు యీ పనులు అప్పగించినట్లయితే యీ నిర్మాణాలు సరిగా ఉండవు. ఐతే ఉద్యోగులకు ఇట్టి అవకాశము ఇచ్చినట్లయితే లంచగొండితనము పెరుగుతుందని అనవచ్చు. మనము మన ఉద్యోగులపై మానవత్వంపై నమ్మకముంచాలి. అట్టి నమ్మకము లేనట్లయితే ఇట్టి నిర్మాణాలు చేయించడం కష్టం.

జిల్లా బోర్డు క్రింద ఉన్న ఫామిన్ రోడ్డు వేసే సమయంలో కంట్రాక్టర్లు కట్టిన ధరావత్తు సొమ్ములను ఇంతవరకూ వాపసు చేయడంలేదు. 5, 6 సంవత్సరములనుంచి కూడా డబ్బు ఇవ్వని సంఘటనలున్నాయి. ఈ కంట్రాక్టర్లలో కూడా చాలా మంది బీదవారున్నారు. రెండు మూడు రూపాయల వడ్డికి కూడా అప్పుతెచ్చి కంట్రాక్టులు చేసినవారున్నారు. ఇట్టి వారి ఇబ్బందులను గమనించి వారికి వెంటనే ధరావత్తులు వాపసుచేసేటట్లు చూడగోరతాను. ఎన్. ఇ. యస్. బ్లాక్సు ఉన్నచోట రోడ్లు వేస్తున్నారు. రోడ్సును మూడు స్టేజెస్‌లో పూర్తిచేయవలసి యున్నది మొట్టమొదట మట్టిరోడ్డు వేయాలి. ఆ మట్టి సెటిల్ అయిన తర్వాత గ్రావెల్ పరచాలి. అది కూడా సెటిల్ ఐనతర్వాత కంకరరోడ్డు వేసినట్లయితే కొన్ని ఏండ్లపాటు ఆ రోడ్డు పనికివస్తుంది. ఈ విధంగా చేయడానికి రెండేండ్లు పడుతుంది. ఐతే ఈ ఎన్. ఇ. ఎస్. బ్లాక్సు ఉన్నచోట్ల రెండు, మూడు నెలల్లోనే అన్నిరకముల పనులు ముగించి రోడ్డునిర్మాణము పూర్తి అగుతున్నది ఇటి రోడ్డు రెండు నెలలు కూడా ఉండడము కష్టము. గట్టిగా వర్షము కురిస్తే అవి కొట్టుకుపోతాయి. అందువల్ల ఈ ఎన్. ఇ. ఎస్. రోడ్ల విషయంలో కూడ అన్ని సేజెస్‌ను పాటించి. కట్టుదిట్టంగా రోడ్డు వేయించగోరుతున్నాను. మా బద్వేల్ తాలూకా తరచు క్షామానికి గురవుతూంటుంది. ఆ సందర్భంలో కూలీలకు పనిచూపించే నిమిత్తం ఫామిన్ రోడ్సు వేస్తారు. ఐతే ఇదివరకున్న బండ్లబాటలమీద మట్టీ మశానం తెచ్చి వేయడమువల్ల వర్షాకాలములో బురద క్రింద మారిపోవడము, బండ్లు వెళ్ళడానికి కూడ అవకాశం లేకుండా ఉండడము సంభవిస్తున్నది. ఇందువల్ల ప్రభుత్వానికి, యీ పనులు చేయించిన ప్రజానాయకులకు ప్రజలనుంచి దీవనలకు బదులు తిట్లువస్తున్నవి. దైవదుర్విపాకంవల్ల యీ సంవత్సరము మా ప్రాంతములో క్షామపరిస్థితులేర్పడ్డాయి. కాబట్టి ఫామిన్ వర్క్సును ఏర్పాటుచేయించవలెనని మంత్రిగారికి తెలియచేశాను. నాగిశెట్టిపల్లి, సంగిరెడ్డిపల్లిరోడ్డు, సేమరాజుపల్లి- ముడుమూల రోడ్డు ముందుగా నిర్మించవలెనని కోరుతున్నాను

మా తాలూకాలో విరాట్‌స్వరూపం శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం ఉన్నది. బొంబాయి, మైసూరునుండి కూడా ఎంతోమంది భక్తులు అక్కడకు వస్తూఉంటారు. ఆ రోడ్డు చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నది. దానిని హైవేస్ డిపార్టుమెంటువారు తీసుకుని మేన్‌టేన్ చేయాలని కోరుతున్నాను. చెరుకుపల్లి వేలీ అనే ప్రాంతమున్నది. వర్షాకాలంలో అచటి ప్రజలకు ఇతర ప్రపంచంతో సంబంధమేమీఉండదు. ఆ ప్రాంతములో రహదారులను వేయవలెనని కోరుతున్నాను. ఈ పనులకు రోడ్డు డెవలప్‌మెంట్ స్కీము క్రింద

తీసుకోనవలెనని మంత్రిగారికి తెలియచేస్తున్నాను వారు దీనిని గురించి ఆలో చిస్తామన్నారు.

నంద్యాల—మైదుకూరు—కాడ్పాడి రైలుమార్గాన్ని నెల్లూరు ఇంకొక రైలుమార్గాన్ని వేయవలెననే ప్రపోజలు చాలకాలంనుంచి ఉన్నది. అది ఏ స్థితిలో ఉన్నదీ యీనాటికి తెలియడంలేదు. ఈ రైలుమార్గాలు వెనుకబడిన తాలుకాలగుండా పోతాయి కాబట్టి వీటినిగురించి మంత్రిగారు శ్రద్ధచేయవలెనని కోరుతూ నాకీఅవకాశమిచ్చినందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

* **శ్రీ యన్. పి. చెంగల్రాయనాయుడు (వేపంజేరి)** : అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జట్ పద్దును బలపరుస్తూ రోడ్లను గురించి కొన్ని సూచనలు ఇవ్వదలచుకున్నాను. కరువుపనులుగా మా జిల్లాలలో అనేక గ్రామాలకు రహదారులు ఏర్పాటుచేస్తున్నారు. ఈ రహదారులు చాలా అధ్వాన్న స్థితిలోఉంటున్నాయి వర్షములు వచ్చినప్పుడు గండ్లుపడినా వాటిని సరిచేయు డానికి ఎవరూ ముందుకు రావడంలేదు. జిల్లాబోర్డువారిని అడిగితే యీ రహదారులను ఇంకనూ వారికి స్వాధీనం చేయలేదని అందువల్ల వారు ఏమీ చేయలేమని అంటున్నారు. దీనినిగురించి ప్రభుత్వమువారు ఒక విస్పష్టమైన పద్ధతిని అమలు చేయాలి.

ప్రభుత్వమువారు యిందుకుగాను ఏమీ ఏర్పాట్లు చేయలేదు. 2 సంవత్స రాలముందు కొన్ని జిల్లాలలో, ఫామిన్ రోడ్లు మైన్‌టైన్ చేయడానికి కొంత డబ్బు యిచ్చారు. మరుసటి సంవత్సరం అటువంటి డబ్బు ఏమీ కేటాయించక పోయినందున, ఆ రహదార్లు చాలా అధ్వాన్నస్థితికి వచ్చాయి. చిత్తూరు జిల్లాలో షుమారు రు 20 లక్షలు ఖర్చుపెట్టి 500 మైళ్లు రహదార్లు వేశారు. అన్ని గ్రామాలకు సౌకర్యంగా ఉండేవి. కాని ఈ రోడ్లు యిప్పుడు బండ్లు పోయేందుకు వీలు లేకుండా చాలా అధ్వాన్నపరిస్థితిలో ఉన్నవి. వాటికి ప్రతి సంవత్సరం జిల్లాబోర్డుకు గ్రాంటుగానో, లేక ఏ రూపంగానైనా కొంతడబ్బు యిచ్చి ఆ రహదార్లకు పైన మట్టి పనైనా చేయించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ఈ రహదార్లు తమకు స్వాధీనం కాలేదని జిల్లాబోర్డ్సు చెప్పుట సబబు కాదు. ప్రభుత్వము, జిల్లాబోర్డుస ద్వారా యీ రహదార్లపనులు ప్రారంభించి పూర్తి చేయించారు. కాబట్టి గవర్నమెంటునుంచి రహదార్లను స్వాధీనం చేసుకొనే విషయంలో బాధు. అటువంటి యిబ్బందులేమైనా ఉంటే తొలగించి ప్రభుత్వంవారు స్పష్టంగా ఉత్తర్వులివ్వాలని కోరుతున్నాను.

మార్కెటింగ్ రోడ్సు జిల్లాలో అనేకం ఉన్నవి. జిల్లాబోర్డువారు మేన్‌టైన్ చేస్తున్నారు. పోయిన సంవత్సరం కొన్ని హైవేస్ తీసుకొంటామన్నారు. చిత్తూరుజిల్లాలో వాటిని జిల్లాబోర్డునుంచి హైవేస్‌వారు స్వాధీనం చేసుకోలేదు. పల్లెపట్టునుంచి నగరికి, దామంచర్లనుండి తిరుపతికి వచ్చేటప్పుడు నేండ్రగుంట వద్ద కలిసే రోడ్డు, చిత్తూరునుంచి అరగొండకు పోయే రోడ్డు—అధ్వాన్నస్థితిలో ఉన్నవి. జిల్లాబోర్డువారు అక్కడ ఎలాంటి పనులు చేయించలేకుండా ఉన్నారు. అక్కడకు కంటాక్టర్లు రావడంలేదంటారు. అందుకు కేటాయించిన డబ్బుకు వాయిదా పోతున్నది. కంటాక్టర్లు రాకపోతే ఆ రేట్సు 5, 10 పర్‌సెంట్ పెంచి కంట్రాక్టర్లు వచ్చేటట్లు చూడాలి. దామంచర్ల—నేండ్రగుంట రోడ్డు చూస్తే చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నది. బండ్లుకూడా పడిపోతున్నాయి. ముఖ్యముగా నేను యిప్పుడు చెప్పిన మూడు రోడ్లనైనా హైవేస్‌వారు తీసుకొని మేన్‌టైన్ చేయాలని కోరుతున్నాను.

చిత్తూరు జిల్లా నుంచి హైదరాబాదుకు రావాలంటే, రైలు సౌకర్యంగాని, రోడ్డు సౌకర్యంగాని లేక చాలా కష్టముగా ఉన్నది. కాశీకి పోవుటసులభ సాధ్యమేమో గాని హైదరాబాదుకు రావడం కష్టముగా ఉన్నది. రైలులో రావాలంటే రెండుమూడు చోట్ల మారాలి. రోడ్డుమీద రావాలన్నా, బెజవాడకు పోయి అక్కడనుంచి రావాలి. ఇటు కర్నూలు నుంచి హైదరాబాదుకు వచ్చే సౌకర్యం కలిగిస్తే బాగుంటుంది. తుంగభద్రపైన బ్రిడ్జి కట్టుటకు ప్రభుత్వం శాంక్షన్ చేసి కంట్రాక్టు యిచ్చారు. అది ఏ స్థితిలో ఉన్నదో తెలియదు. ఆ పనిలో యింతవరకు ఏమీ ప్రోగ్రెస్ కనబడుటలేదు. బెజవాడవద్ద కృష్ణా బ్యారేజి కంట్రాక్టు యిచ్చినప్పుడు పని చురుకుగా జరిగింది. తుంగభద్ర బ్రిడ్జి గురించి కంట్రాక్టర్లు శ్రద్ధ వహించి పని చేయనట్లయితే వారిని తీసివేసి పనులు చురుకుగా చేయగలిగిన వారికి, కొంత డబ్బు అధికమైనా యిచ్చి పనులు సక్రమంగా త్వరలో జరిగే ఏర్పాట్లు చేయించాలని కోరుతున్నాను. ఆ బ్రిడ్జి పూర్తిచేసి, కృష్ణపైన కూడా బ్రిడ్జి కట్టి రహదారి ఏర్పాటు చేస్తే చిత్తూరు జిల్లానుంచి హైదరాబాదుకు వచ్చేందుకు చాలా సౌకర్యముగా ఉంటుంది. ఇప్పుడు నాగార్జునసాగర్ వద్ద బ్రిడ్జి కట్టారు. దానిమీదుగా హైదరాబాదుకు రావచ్చును. కాని ఒంగోలునుంచి గుంటూరుకుపోయి మాచర్లనుంచి రావాలి. కాని ఒంగోలు నుంచి నేరుగా నాగార్జున సాగర్‌కు రహదారి ఏర్పాటు చేస్తే 50, 60 మైళ్ళ దూరం తగ్గుతుంది. ఆ రోడ్డునే వేస్తే చిత్తూరు, నెల్లూరు జిల్లాలనుంచి వచ్చేవారికి వీలుగా ఉంటుంది. అది అవసరమని మనవి చేస్తున్నాను.

ప్రతి సంవత్సరం హైవేస్‌వారికి కొంత అలాట్‌మెంట్ యిస్తున్నారు. అది ఖర్చు చేయలేక పోతున్నారు. ఆ డబ్బు ముందుగా యిచ్చి పనులు పూర్తి చేయమంటే చేయగలరుగాని జనవరిలో యిచ్చి మార్చి 31 లోగా చేయమంటే సాధ్యంకాదు. ఈ సంవత్సరం సెంట్రల్ గవర్నమెంట్‌నుంచి యింత రావచ్చును, మన ప్రభుత్వం యింత యివ్వవచ్చును అని అంచనాలు వేసుకొని పనులు ముందుగా ప్రారంభిస్తే మార్చి 31 లోగా పూర్తి చేయడానికి వీలుంటుంది. కాబట్టి ఆవిధంగా చేయవలెనని కోరుతున్నాను.

మునుపు జిల్లాబోర్డ్సు క్రింద ఉన్నప్పుడు ప్రజలు పోయి తమ కష్టసుఖాలు చెప్పుకునేందుకు వీలుగా ఉండేది. ఇప్పుడు ఏ రహదార్ల రిపేరు కావాలన్నా నేరుగా ప్రభుత్వానికి చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ప్రతి సంవత్సరం కొంత డబ్బు యీ జిల్లాబోర్డ్సుకు యిచ్చి చిన్న చిన్న రహదార్లు రిపేర్సు చేయించడానికి ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. ఇంతకు ముందు, తార్‌రోడ్లు కానివి, మెటల్ రోడ్సు—గాంగ్ కూలీలను పెట్టి మేన్‌టైన్ చేసేవారు. వారిని యిప్పుడు నిలిపి వేశారు. అలాట్‌మెంట్ డబ్బు ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో మార్చి నెలలో ఆ రోడ్లకు ప్రక్కన పాతగుంటలే తవ్వి కొంత మట్టి పోసి కొత్తగా చూపించడం జరుగుతోంది. డిపార్టుమెంటు వారే అన్ని రోడ్లూ చూడాలంటే సాధ్యంకాదు. మార్చి నెలలో జరిగే పనులు సక్రమంగా జరుగుట లేదు. అందువల్ల గాంగ్ కూలీస్‌ను పెట్టి అన్ని రోడ్లు మేన్‌టైన్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడు): అధ్యక్షా, ఈ డిమాండును నేను బలపరుస్తూ, కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తాను. ప్రభుత్వము రహదారి సౌకర్యములకొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమములు అమలు జరుపుతోంది. కొన్ని కోట్లు, లక్షలు ఖర్చుపెట్టి యిదివరకు మట్టి రోడ్లుగా ఉన్నవాటిని తారురోడ్లుగానూ, సిమెంటు రోడ్లుగానూ చేస్తున్నారు. అందుకు యీ ప్రభుత్వమునకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

శ్రీకాకుళం జిల్లాలో—చీపురుపల్లి, పాతపట్నం, ఇచ్ఛాపురం, సోంపేట యివి కరవు ప్రాంతాలు. పూజ్యులు ప్రధానమంత్రిగారుకూడా ఆ ప్రదేశంలో తిరిగి ప్రజల కష్టసుఖాలను స్వయముగా చూశారు. ఇరిగేషన్ వసతులకు [illegible] లక్షల రూపాయలు ఏప్రిల్ నెలలో ఖర్చు చేయడానికి శ్రీకాకుళం జిల్లాకు ఇచ్చారు. అందుకుగాను చాలా పనులు జరుగుతున్నట్లు భోగట్టా తెలిసినది. కూలివాళ్లకు చాలా పని కల్పించారని ప్రభుత్వమును అభినందిస్తున్నాను.

రోడ్ల మరమ్మతులుకూడా శ్రీకాకుళం జిల్లాలో చేయవలసినవి చాలా ఉన్నవి. పాతపట్టణం తాలూకాలో జమీందారీ రోడ్లు చాలా ఉన్నవి. అలాగే టెక్కలి తాలూకాలో ఉన్నవి. ఇచ్ఛాపురం, సోంపేట కరువుప్రాంతమని చెప్పి, రోడ్లు వేశారు. ఆ రోడ్లకు కూడా మరమ్మతు పని ఉన్నది. ఆ కరువు ప్రాంతాలలో రోడ్లకోసం యీ బడ్జెటులో కొంత డబ్బు కేటాయించి అక్కడ బీద ప్రజానీకమునకు పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

రహదారి సౌకర్యాల విషయంలో మా జిల్లాలో తారు రోడ్లు, సిమెంటు రోడ్లు వేయటం జరిగింది. అవి చాలవు. ఇంకా చాలా రోడ్లు వేయవలసిఉన్నది. శ్రీకాకుళం-పార్వతీపురం రోడ్డుమీద పాలవలస దగ్గర ఒక చిన్న గడ్డ పైవంతెన కట్టవలసి ఉన్నది దాని విషయం ప్రభుత్వం వారికి అనేక దఫాలు మనవిచేశాను. ఆ పాలవలస దగ్గర ఒక బ్రిడ్జి కడితే బస్సులు, బళ్ళు ప్రమాదం లేకుండా నడవ కలుగుతాయి. వంశధారా నదికి నవగాం దగ్గర బ్రిడ్జి కట్టించి పాతపట్నం తాలూకా ప్రజలకు సదుపాయం కలుగజేయవలసిందిగా కోరుతున్నాను. బాహుదా నదికి కొరసవాడ దగ్గర ఒక బ్రిడ్జి కట్టటానికి ఇంజనీర్ గారు అక్కడకు వెళ్ళి చూశారు. ఆ బ్రిడ్జినికూడ ప్రభుత్వంవారు కడతారని ప్రజలు భావిస్తున్నారు అక్కడకూడ ఒక బ్రిడ్జి కట్టటానికి ప్రభుత్వంవారు ప్రయత్నం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను. నారాయణపురం - పార్వతీపురం రోడ్డు సరైన పరిస్థితిలో లేదు. జనవరి 6 వ తేదీన ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు అక్కడి ఏజన్సీ ప్రజలు వారికి మెమోరాండాలు ఇచ్చారు. ఆ రోడ్డుమీద ప్రతి రోజు రెండు బస్సులు తిరుగుతున్నాయి. ప్రతి సోమవారం సంతకు 200, 300 బళ్ళు వెళుతున్నాయి. పార్వతీపురంనుండి 8 మైళ్ళవరకు ఒక రోడ్డు ఉంది. 3 వ మైలు రాయిదగ్గర బ్రిడ్జి కట్టవలసిఉంది. ఈ బ్రిడ్జి విషయంలో మనప్రభుత్వం వారు ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించి, ఆ బ్రిడ్జి కట్టేందుకు ప్రయత్నం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను. అక్కడి ప్రజలకు సౌకర్యం కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

పాతపట్నం తాలూకాలో ఉన్న ట్రామ్‌వే చాలా చిన్నది. అది ఎద్దుబండి వలె నడుస్తుంది. ఆ సంగతి ప్రభుత్వానికికూడ తెలుసు. దానిని మంచి ఇంజన్‌తో బాగా నడిపించేటట్లు చేయించి, గుణుపురంనుంచి పార్వతీపురంవరకు ఆ రైలును నడిపించినట్లయితే ఏజన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ప్రభుత్వంవారు సౌకర్యం కలుగజేసినవారౌతారు.

ప్రస్తుతం ఈ రోడ్ల పని పెద్దపెద్ద కంట్రాక్టర్సుకు ఇస్తున్నారు. ఆ పని కంట్రాక్టుకివ్వవచ్చును. పనిచేయించవచ్చును కాని అక్కడఉన్నఆఫీసర్సు, కంట్రాక్టర్ ఏదో లాలోచి పడుతున్నారని ప్రజలు అనుకొంటున్నారు. అది పోవాలంటే. ఇరిగేషన్ శాఖలో ఎడ్వయిజరీ కమిటీలు ఏర్పాటుచేసినట్లు, ఈ రోడ్ల నిర్మాణం విషయంలో కూడ, రాష్ట్ర స్థాయిలో చీఫ్ ఇంజనీర్ అధ్యక్షత క్రింద ఒక కమిటీ ఏర్పాటు చేయాలి. అలాగే జిల్లాస్థాయిలో అక్కడఉన్న పెద్దలతో, యం. ఎల్. ఏ లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి యీ డబ్బు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అయ్యేటట్లు ప్రభుత్వంవారు చేయాలని కోరుతున్నాను. ఆవిధంగాచేస్తే, ఆఫీసర్సులో ఉన్న చెడ్డతనము, కంట్రాక్టర్సులో ఉన్న చెడ్డతనము పోతాయని నేను ఆశిస్తున్నాను. ఈ రోడ్సు వేయటములో, యీ క్వారీలు మార్చమని మా జిల్లా ఇంజనీర్‌గారితో అనేక దఫాలు చెప్పాము. కొన్ని క్వారీలు మార్చకుండా తెల్లరాళ్ళు వేస్తున్నారు. దానిమీద బళ్ళు పశువులు తిరిగి నందువల్ల నాలుగు మాసాలు అయ్యేటప్పటికి, ఆ రాయి చితికిపోతోంది. నారాయణపట్నం వెళ్ళే రోడ్డులో మూడు మైళ్లవరకు నల్లరాయి వేయిమని అనేకసార్లు చెప్పాము. రిజాలు, జట్కాలుకూడ ఆ రోడ్డుమీద తిరిగి, విరిగిపోతున్నాయి. కొత్తపట్నం పార్వతీపురం మధ్య రాత్రి 10, 12 గంటలవరకు రిజాలవాళ్ళు తిరుగుతూనే ఉంటారు. అటువంటి రోడ్డుమీద మూడు మైళ్ళవరకు నల్లరాళ్ళు వేయించమని అక్కడ ఉన్నటువంటి అసిస్టెంట్ ఇంజనీర్, సూపరవైజర్ మొదలైనవారితో చెప్పాము. ఆ విధంగా చెప్పి రెండు సంవత్సరాలు అయినది. కాని ఇంతవరకు తెల్లరాళ్ళే వేస్తున్నారు. అది మెయిన్ రోడ్డుకు సంబంధించింది కాబట్టి, రెండు మూడు మైళ్ళు నల్లరాళ్ళు వేసి, దానిని బాగుచేయించి, అక్కడ ఉన్న ప్రజానీకమునకు తగిన సౌకర్యాలు కలుగజేస్తారని ఆశిస్తున్నాను. బొబ్బిలి తాలూకాలో బలిజిపేట నుండి ఉద్దవాలు, గంగాడ, రాజాం మీదుగా ఒక రోడ్డు వేయటానికి ఎన్నాళ్ళనుండో ప్రపోజల్సు ఉన్నవని మేము అనుకొంటున్నాము. జిల్లా బోర్డుకూడ ఈ రోడ్డు వేయాలని తీర్మానం చేసినట్లు వారు చెప్పారు. ఇంజనీర్సు ఇంతవరకు ఆ రోడ్డు పరిశీలించలేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇప్పటికైనా, చీఫ్ ఇంజనీర్‌గారు శ్రీకాకుళం జిల్లా వచ్చి, బలిజిపేటలో కేంప్ చేసి, బలిజపేటనుండి రాజాం పోవటానికి ఒక రోడ్డు వేయించాలని ప్రార్థిస్తున్నాను. జిల్లాబోర్డులో డబ్బు ఖర్చు పెట్టటానికి, జిల్లా బోర్డు రోడ్సు బాగుచేయించటానికి ఏవిధమైన అధికారం శాసనసభ్యులకు లేదు. ఆ అధికారం అక్కడి ప్రజలకుకూడ లేదు. ఆ అధికారం అంతా కలెక్టరుచేతిలో ఉంది. "జిల్లా బోర్డు ఎన్నికలు జరుగలేదు; బ్లాక్ కమిటీలు వస్తాయి" అని అంటున్నారు కనుక, ఆ బ్లాక్

కమిటీలు వచ్చేంతవరకు యం. ఎల్. ఏస్ లెవెల్‌లో ఒక కమిటీ ఏర్పాటుచేసి జిల్లాబోర్డు డబ్బు బాగా సద్వినియోగం అయ్యేటట్లు ప్రభుత్వంవారు చూస్తారని ఆశిస్తున్నాను.

ఇదివరకు మంత్రిగారితో రెండుమూడు దఫాలు నేను మనవిచేశాను. హైదరాబాదు రావాలంటే, పార్వతీపురంలో బండిఎక్కి ఒక రోజంతా విజయనగరంలోనో, విశాఖపట్నంలోనో ఉంటేగాని మేము హైదరాబాదు రైలు అందుకోటానికి వీల్లేకుండా ఉంది. హైదరాబాదు వచ్చే రైలుకు, రాయపూర్ మెయిల్‌కు కనక్షన్ ఉండేటట్లుగా టైమ్స్ ఏర్పాటు చేస్తే, మాకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఆవిధంగా చేసి మాకు ఇబ్బంది లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను బొబ్బిలినుండి విజయనగరం వరకు ఒక పాసింజర్ రైలు వేయమని బొబ్బిలి లేబర్ ఎసోసియేషన్‌వారు,సుగర్‌ఫ్యాక్టరీవారు అనేకసార్లు అడిగిఉన్నారు. సాలూరుకు ఎలాగూ పాసింజర్ వేశారు కాబట్టి, విజయనగరం వరకు ఆ బండిని నడిపించే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. బొబ్బిలి, సీతారాం సుగర్‌ఫ్యాక్టరీలు ఉన్నవి. వాటికి ప్రభుత్వం కొంతడబ్బు ఇస్తున్నట్లు తెలుస్తోంది. చెఱుకు ప్రతి గ్రామంలోను హెచ్చుగా పండించబడుతున్నది. 500 రూపాయలు పెట్టి పశువులు కొన్నప్పటికీ, అవి 20 టన్నుల చెరకు లాగేటప్పటికి పనికిరాకుండా పోతున్నవి. ఎందుకంటే అక్కడ రోడ్లు సరిగా లేవు. ఫ్యాక్టరీవారి దగ్గరనుండి ఈ రోడ్ల నిమిత్తం కొంతడబ్బు తీసుకొని, ప్రభుత్వంవారుకూడ కొంతడబ్బు ఈ రోడ్ల కొరకు ఖర్చుపెట్టి, బాగుచేస్తారని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ డి. నరసయ్య (హుజూర్‌నగర్) : అధ్యక్షా, ఈ పద్దు ప్రవేశపెట్టిన మంత్రిగారిని అభినందించలేకపోతున్నందుకు నేను విచారిస్తున్నాను. మనము ఈనాడు రెండవపంచవర్షప్రణాళిక గురించి మాట్లాడుకొంటున్నాము. రెండవ పంచవర్షప్రణాళిక ద్వారా, దేశంలో ఎన్నోమార్పులు తీసుకురావాలని అనుకొంటున్నాము. గ్రామాలలో ఉన్నటువంటి రోడ్ల సౌకర్యాలు, గ్రామాలలో ఉండే భవనాలు అభివృద్ధిపర్చటంద్వారా గ్రామాలలో మార్పుతీసుకురావాలని అనుకొంటున్నాము. ఇప్పుడుఉన్న రోడ్లపైన జాతీయరోడ్లపైన డబ్బు ఖర్చుపెట్టబడుతున్నదేగాని, కొత్తగా తీసుకువస్తున్న స్కీములేవీ ఇందులో లేనట్లు, మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దు చూస్తే తెలుస్తుంది. ప్రస్తుతం కమ్యూనికేషన్స్‌లేని ప్రాంతంలో కొత్తగా మనం కమ్యూనికేషన్స్ సౌకర్యాలు కలుగజేస్తున్నామనిచెప్పుకొనే అవకాశం కలుగజేయనందువల్ల, నేను మంత్రిగారిని అభినందించలేకపోతున్నాను.

ఈపరిస్థితినంతా వివరించటానికి నాకు ఇప్పుడు టైములేదు. కాని యీవిషయములన్నీ మంత్రిగారి దృష్టిలోనే ఉన్నవి వారు స్వయముగ యీ ఎసెంబ్లీలోనే సమాధానము చెప్పిన సందర్భములున్నవి. సూర్యాపేట నుంచి వరంగల్లుకు రోడ్డు సౌకర్యాలు కలుగజేయవలసిందని స్థానిక ప్రజలు చాలా కాలముగ ఆందోళన చేస్తూవచ్చారు. దీనిని గురించి క్రిందటి సమావేశములో చర్య తీసుకుంటున్నానని మంత్రిగారు చెప్పారు. కాని ఆవిషయము యీడిమాండును గురించి వారు చేసిన ఉపన్యాసములో ఏమీ కన్పించదు. దానిని యీడిమాండులో ఎందువల్ల చేర్చలేదో మంత్రిగారు వివరించాలని అంటున్నాను అన్నింటికంటె ముఖ్యంగా ఆ తాలూకా కేంద్రానికి నాలుగువైపుల నుంచి రావటానికి రోడ్డు సౌకర్యాలు ఏర్పాటును గురించి ఆలోచించవలసిన అవసరమున్నది. పూర్వము ఎప్పుడో వేసిన రోడ్లు ఉన్నవికాని వాటితో కలిసే రోడ్లు మూలప్రాంతాల నుంచి ఏవీ ఏర్పాటుచేయలేదు. ఒక జిల్లానుంచి ఒక జిల్లాకు పోవటానికి జిల్లాలో మూలప్రాంతాలనుంచి రావటానికి రోడ్డుసౌకర్యాలు బొత్తుగాలేవు. నల్లగొండజిల్లాకు సంబంధించిన విషయాలను గురించి బైటజరిగే చర్యలకు, ప్రచారానికి అనుగుణ్యముగ మంత్రులుకూడ ప్రవర్తిస్తున్నారు. నల్లగొండ జిల్లామీద మంత్రులు సీతకన్ను వేసినట్టుగా నేను భావిస్తున్నాను. దానికి రాజకీయాలే కారణమని స్థానికప్రజలు చెప్పుకుంటున్నారు. నిజపరిస్థితి మంత్రిగారికి తెలుసును. నలగొండ జిల్లాలోని సూర్యాపేట ముఖ్యమైన వ్యాపార కేంద్రము. సూర్యాపేటనుంచి వరంగల్లుకు పోతున్నప్పుడు, మధ్యన నగమునుంచి ఉత్తరమున మానికోట తాలూకాకు పోవటానికి రోడ్డు సౌకర్యాలు కలుగజేయమని ఎంతోకాలముగ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కానీమానుకోట తాలూకాకు రోడ్డు వేయటానికి స్కీము యిందులో చేర్చలేదు. అదేవిధముగ సూర్యాపేట నుంచి మిరియాలగూడెం పోవటానికి ఒక్కరోడ్డు అయినాలేదు. తరువాత హుజూర్ నగర్ తాలూకాలో కృష్ణాతీరపు ప్రాంతము ఉన్నది. అక్కడ దాదాపు 20, 25 మైళ్ల వరకు అనేక గ్రామాలు ఉన్నవి. ఆగ్రామాలనుండి తాలూకా కేంద్రానికి రావాలంటే, అటు జగ్గయ్యపేటకు అయినా పోవాలి. లేదా, యిటు హుజూర్ నగరముకైనా పోవాలి. ఈలోపల ఎక్కడచూచినా వ్యాపార కేంద్రాలు దగ్గరలోలేవు. రోడ్డు సౌకర్యాలు చూస్తే, సరైనవిలేవు. ఇలాంటి పరిస్థితి ఎందువల్ల ఏర్పడింది? ఆప్రాంతము చాలా సారవంతమైనది. దానికే కృష్ణాతీరపు ప్రాంతమంటారు. అక్కడ ధాన్యాన్ని, మిర్చి వగైరా వ్యాపార పంటలు లక్షలకొలది ఖరీదు చేసేవి పండిస్తున్నారు. ఈవ్యాపార పంటలు అమ్ముకోవాలంటే వ్యాపారకేంద్రానికి పోయి అమ్ముకోవాల్సిందే. దానికి 20, 25 మైళ్లలోపల ఎక్కడను రోడ్డు

సౌకర్యాలుగల కేంద్రాలులేవు. రోడ్డు సౌకర్యాలు బాగుగలేవు ప్రభుత్వము కోట్లకొలది, లక్షలకొలది డబ్బు ఎక్కడెక్కడో ఖర్చుచేసేబదులు అక్కడమంచిగ రోడ్డు సౌకర్యాలు ఎందువల్ల ఏర్పాటు చేయకూడదు? ప్రభుత్వము శ్రద్ధ వహించకము లేదని స్థానికప్రజలు గుర్తించగలిగిన పరిస్థితిలోనే ఉన్నారు. ప్రభుత్వము డబ్బు ఖర్చుచేయకూడదని నేను చెప్పడములేదు కాని, అవసరమైన అలాంటి చోట్లలో ముందు సరైనరోడ్డు సౌకర్యాలు కలుగజేయమని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వము ఎక్కడైనా రోడ్డు ఉంటే దానిమీద తారువేయండి లేకసిమెంటు రోడ్డు చేయండి, వద్దని చెప్పడములేదు. కాని ఏదిముందు, ఏది వెనుక అనే విచక్షణతో ఖర్చు చేయమని అంటున్నాను. పండించిన పంటలకైనా అమ్ముకొనటానికైనా రైతులకు ఈ రకపు సౌకర్యాలు అవసరము. ఇంతవరకు అలాంటిదిప్రభుత్వము ఆలోచించి చేయ పోవడము చాలావిచారకరముగ ఉన్నది. ఆవిధముగ చేయకపోవడమువల్ల ప్రభుత్వము దుబారా ఖర్చుచేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని చెప్పవలసివస్తున్నది. హుజూరనగరము తాలూకాలో కృష్ణా తీరపు ప్రాంతాన్ని కలపటానికి రోడ్డు వేయవలసిందిగా పూర్వము నైజాము ప్రభుత్వము ఉన్నప్పటి నుంచి ప్రజలు కోరుతూ, ఆందోళన చేస్తూవచ్చారు. ఆనాటి ప్రభుత్వము రోడ్డు వేస్తామని కూడ వాగ్దానము చేసింది కాని ఈనాటి వరకు అది జరగలేదు. మంత్రిగారు ఇప్పటికైనా దానియొక్క అవసరము ను గుర్తించి వెంటనే ఆరోడ్డు వేయుటానికి చర్యతీసుకుంటారని ఆశిస్తున్నాను. వరంగల్లు జిల్లాలో జనగాం తాలూకాలో బమ్మెర మొదలైన యాత్ర ప్రదేశములున్నవి. ఎ.తో మంది యాత్రీకులు వస్తూఉంటారు జనగాం తాలూకాలో గణాపురం నుంచి పాలకుర్తికి పోవటానికి రోడ్డు వేయమని ప్రజలు ఆందోళన చేశారు. ఇది చాలా ముఖ్యమైన యాత్రాస్థలము. ఇటీవల లోక్‌సభ స్పీకరు అనంతశయనము అయ్యంగారు వచ్చిచూచారు. వారితో అక్కడ ప్రజలు విజ్ఞప్తిచేశారు. వారు కూడ కేంద్రప్రభుత్వముతో సంప్రదిస్తానని వాగ్దానముచేసి వెళ్లారు.ఇలాంటి ముఖ్యమైన ప్రదేశమునకు రోడ్డువేయటానికిఒక స్కీమునైనా చేర్చలేదు.

[*Mr. Speaker in the Chair*]

ఇంకను మరికొన్ని ముఖ్యమైన ప్రదేశాలు రోడ్డు వేయవలసినవి ఉన్నవి. పాకాల, రామప్ప, లేతవోలు మొదలైనవి పెద్దపెద్ద చెరువులు ఉన్నవి. వాటికి ఆయకట్టురోడ్డు లేదు. ఆకారణము చేత ఆప్రాంతములో వ్యవసాయము దెబ్బ తింటున్నది. ఆయకట్టురోడ్డు ఏర్పాటు చేయకపోవడమువల్ల రెండవ పంటకు సాగుకావటములేదు. కాబట్టి ఈ ఆయకట్టు రోడ్డుకూడ త్వరలో నిర్మించటానికి మంత్రిగారు శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను.

నల్లగొండ జిల్లాకు ఉపయోగించే నాగార్జునసాగర్ ప్రాజెక్టు తయారవుతున్నది. అక్కడినుంచి బొగ్గుగనులకు పోవటానికి రైలుమార్గము వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అంతటికీ ఒకె రైల్వే జోను ప్రభుత్వం సాధించలేక పోయినందులకు విచారకరముగనున్నది కేంద్రప్రభుత్వమును ఒత్తిడి చేసి అయినా మనకు ప్రత్యేకంగా రైల్వే జోనును సాధిస్తారనుకుంటున్నాను. నల్లగొండ జిల్లాలో భువనగిరి ఒకమూలగ ఉన్నది. దానికి మాత్రమే రైలు సౌకర్యాలులేవు. ఈనాడు మనకు నాగార్జునసాగర్ అనేది ఒకటి జాతీయ ప్రాజెక్టును నిర్మించుకుంటున్నాము గనుక దానితో కలిపే రైలుమార్గమును ఏర్పాటుచేయటానికి అవసరమైన స్కీమును త్వరలో అమలు పరచటానికి ప్రభుత్వము శ్రద్ధ తీసుకుంటుందని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

* ఆర్. నరసింహారెడ్డి (గజ్వేల్—జనరల్) · అధ్యక్షా, గౌరవనీయులైన P. W. D మంత్రిగారు ఈ దినము ప్రవేశపెట్టిన డిమాండ్లను నేను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు వారి దృష్టికి తేదలచుకున్నాను. గజ్వేల్ తాలూకాలో ఒడ్డారం నుంచి గజ్వేల్ వరకు ద్వితీయ పంచవర్షప్రణాళిక క్రింద రోడ్డు వేయటానికి ప్రథమ పంచవర్షప్రణాళిక అమలు జరిగేటప్పుడే జిల్లాబోర్డువారు సిఫార్సుచేసి యున్నారు. కాని ఇది యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కూడ చేర్చబడియుండలేదు. ఎల్లాపురము వంతెన ఒకటి కట్టటానికి మూడు సంవత్సరముల పరిమితి అని నిర్ణయించారు. ఆ నిర్ణయముజరిగి యిప్పటికి 2 సంవత్సరములు జరిగినను అందులో ఎనిమిదవ వంతు పని అయినా జరగలేదు. పని ఎందువల్ల చురుకుగ చేయించడములేదని ఆ కంట్రాక్టరు పైన ఏలాంటి చర్యకూడ తీసుకోలేదు. అక్కడ జరిగే పని చూస్తే దినమునకు 10, 15 మంది కూలీలకంటే పని చేయడములేదు. ఇంత కొద్దిమంది కూలీలతో ఆ పని పూర్తికావటానికి ఎన్నాళ్లుపడుతోందో ఇంజనీర్లు అయినా గుర్తించి ప్రభుత్వానికి తెలియజేసినట్లులేదు. ఈ పని ఈ రేటున జరిగితే, అది పూర్తిఅయ్యేటప్పటికి ఏ పదిహేను ఇరవై సంవత్సరాలో పట్టేటట్లుగా ఉన్నది. ఇంత ఆలస్యము ఎందువల్ల జరుగుతున్నదని అక్కడ పని ఆజమాయిషీచేసే ఇంజనీరుకూడ ఏలాంటి చర్యతీసుకోకుండా మిన్నకొన్నాడు. ఇద్దరు షరీకు అయినట్లు అనుమానము కలుగుతున్నది. ఈ విషయమును గురించి మంత్రిగారు వెంటనే విచారణ చేయించి తగుచర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

గజ్వేల్ యీమధ్యనే తాలూకా కేంద్రంగా ఏర్పాటు చేయబడినది. కాని అక్కడ ఒక్క ప్రభుత్వ కార్యాలయానికి కూడా భవనంలేదు. తహసీల్దారు

ఆఫీసు ఉన్న ఇంటిలోనే పోలీసు కచేరీ, వ్యవసాయశాఖ ఆఫీసులు కూడా ఉంటు న్నాయి వాటికి వేరే buildings నిర్మించాలని యిదివరకెన్నోసారులు ప్రభు త్వానికి మనవిచేశాము. కనీసం తహసీల్దారు ఆఫీసుకు అయినా యీ రెండవ పంచవర్షప్రణాళికలో ఒక building నిర్మించాలని కోరుతున్నాము.

మెదక్ నుంచి ఎల్లుర్తి వరకూ (Local Fund Road)ఒక మట్టిరోడ్డు యిది వరకే వేయబడినది. సుమారు 10 సంవత్సరాలనుంచీ దానిని మరమ్మత్తులు చేయించకపోవడంవల్ల దానిపై బండ్లు పోవడానికి వీలులేకుండా ఉన్నది. కనీసం పక్కారోడ్డుగానైనా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఈ పని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కనిపించడంలేదు. దీనిని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేరుస్తారని ఆశిస్తున్నాను. సంగారెడ్డి నుంచి నర్సాపురం మీదుగా తూపరాకు ప్రభుత్వంవారే ఒక రోడ్డును ఏర్పాటుచేశారు. కాని యింతవరకూ ఆరోడ్డు విషయం ఏమి జరిగినదో మాకు తెలియలేదు. ఇక కొద్దిరోజులలో tenders పిలువబడుతుంది; contract ఇవ్వబడుతుంది అన్నారు. కాని ఇంతవరకూ contract కు ఇవ్వబడ లేదు, tenders పిలువలేదు. ఆరోడ్డుపని ఎప్పుడు పూర్తిచేయబడుతుందో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. దానిని ఇంతవరకూ పూర్తిచేయక పోవ డానికి కారణాలు ఏమిటి ?

మెదక్ తాలూకాలో సర్దెననుంచి ఘనాపూర్ వరకు Local Fund Road ఉన్నది. అది 10 సంవత్సరాల క్రితం వేయబడినది. అప్పటినుంచి మళ్లా ఆరోడ్డును మరమ్మత్తు చేయకపోవడంవల్ల అక్కడక్కడ కట్టినవంతెనలు అన్నీ రోడ్డుతోబాటు శిథిలమైపోతున్నాయి. రోడ్డు పనికిరాకుండా పోతున్నది. కాబట్టి దానిని పక్కా రోడ్డుగా అయినా తయారు చేయమని చెబుతున్నాను. లేక దానిని local fund నుంచి మరమ్మతు చేయించడానికి అవకాశాలున్నాయా, లేదా, చెప్పాలని కోరుతున్నాను. ఎల్లాపూరు రోడ్డు విషయంలో - ముందుగా ఇంకొక రోడ్డువేసి అది తీసివేసి మరల యింకొక రోడ్డు ఏర్పాటు చేసినందువల్ల ఎన్ని వేల రూపాయిలు వృథాగా ఖర్చు అయినాయో చెప్పలేదు. అట్లజరగడానికి కారణాలు ఏమిటి ? ఆపని-చేయించుటలో అక్కడి ఇంజనీరు ఎవరు ? ఆయనపైన ఏమిచర్య తీసుకొ న్నారు ? వీటిపైన మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేదు, కాబట్టి ఇప్పుడు ఆ ఇంజనీరుపైన ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతు న్నాను. నాకు యీ అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు ధన్యవాదాలర్పిస్తూ విర మిస్తున్నాను.

* శ్రీ జి. సూర్యనారాయణ: అధ్యక్షా, రోడ్లను, బిల్డింగులను గురించి మనం కొన్ని కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నాము. అయితే యీ Building Societies వలన మధ్యతరగతి వారికి పేదప్రజలకు ఏమైనా లాభం కలుగుతున్నదా అని ఆలోచిస్తే ఏమీలేదని స్పష్టంగా తెలుస్తుంది. అయితే, ఇది ఎవరికి లాభిస్తున్నదనేది నా ప్రశ్న. దీనివల్ల డబ్బున్నవారే ఇంకా డబ్బు సంపాదించుకోడానికి అవకాశాలు కల్పిస్తున్నారు, కాని పేదవారికేమీ సహాయం లభించడం లేదు. కొన్ని వంతెనలు నిర్మించడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. "విశాఖపట్టణంలో రెండు వంతెనల నిర్మాణం పూర్తి అయినది, యింకా కొన్ని వంతెనలు కట్టే విషయం ప్రభుత్వాలోచనలో ఉన్నదని మంత్రిగారు చెబుతున్నారు. కాని విశాఖపట్టణంలో రెండు వంతెనలు ఎక్కడ నిర్మించారో తెలియదు. ఈ వంతెనలు నిర్మించుటలో High Ways Department కు contract ఇస్తున్నారు. శృంగవరపుకోట తాలూకాలోని కోరుకొండ ప్రాజెక్టు 4 సంవత్సరములనుంచీ నిర్మాణంలో ఉన్నది. ఇప్పటికి రెండు మూడు కానాలు తయారుచేశారు, కాని పూర్తి కాలేదు. ఆపని పూర్తి అయిపోయినదని ప్రభుత్వదృష్టికి వచ్చినదనుకొంటాను. దానిని బట్టే విశాఖపట్టణంలో రెండువంతెనలు పూర్తి అయినాయని మంత్రిగారు ప్రకటించారు కాబోలును. కాని నిజంగా, ఆ వంతెన నిర్మాణం పూర్తికాలేదు. శృంగవరపుకోటలోని గొల్లపల్లివద్ద ఒక వంతెన నిర్మించాలని 1952వ సంవత్సరం నుంచీ ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తిచేస్తున్నాము. దానినిగురించి ప్రభుత్వం ఏవిధమైన చర్య తీసుకోలేదు. గజపతినగరం నియోజకవర్గంలోని చంపావతి నదికి వంతెన నిర్మించాలని ప్రభుత్వానికి అనేక మెమొరాండాలు పంపించగా, 3 లక్షల రూపాయలకు estimate చేసినట్లు, ప్రభుత్వం మంజూరుచేసినట్లు ప్రకటించారు. కాని ఈ మధ్య ప్రశ్నల సందర్భంలో దానిని గురించిన ప్రసక్తేలేదని మంత్రిగారు చెప్పారు. ఈ విధంగా పరిపాలనావిధానం సాగుతున్నది. విషయాలన్ని ప్రజలు తెలుసుకొంటున్నారు. ప్రకటనలు చేసినవిధంగానే, ప్రజలకు కావలసిన కార్యకలాపాలను కూడా చేస్తే మంచిది అనుకొంటున్నాను అట్లా చేస్తే ప్రజలు ఆనందంతో ప్రభుత్వాన్ని గౌరవిస్తారు. అంతేకాని, ఇదిగో జరిపిస్తున్నాము, అంచనాలు వేస్తున్నాము, కాగితాల మీద ఉన్నాయి" అని చెప్పడం చాలా విచారకరం.

విశాఖపట్టణం జిల్లా రోడ్ల విషయంలో చాలా వెనుకబడి ఉన్నది. విశాఖపట్టణం జిల్లా గజపతినగరం నియోజకవర్గంలోని గ్రామాలనుండి గరికవలస — యీమధ్య 25, 30 గ్రామాలవారు, స్థానికఉద్యోగులకు అందరికి ఒక రోడ్డు

వేయించాలని మెమోరాండాలు పంపించారు. ప్రభుత్వానికి పదే పదే చెబుతున్నాము. అదేవిధంగా గజపతినగరంనుండి ఆంధ్ర జమీందారు ఉండే గ్రామానికి ఒకరోడ్డు ఉన్నది. ఏజెన్సీప్రాంతం ప్రజలు ఎక్కువగా ఆ రోడ్డు మీద వస్తుంటారు. ఏజెన్సీప్రాంతం నుంచి ఆహారదినుసులను తీసుకొని విజయనగరం మార్కెట్టుకు పోవడానికి అదే త్రోవ. అనేకవేలమంది ఆత్రోవన వెళ్ళవలసి యున్నది. చాలా కాలం నుంచీ ఆ రోడ్డు పాడైపోయిఉన్నది. దానిని గురించి అక్కడ జిల్లాకలెక్టరు లగాయితూ, ఇక్కడ మన ప్రభుత్వం దృష్టికికూడా తెచ్చాము. కాని ఇంతవరకూ దానిని గురించి ఏవిధమైన చర్యలూ తీసుకోలేదు. ఆ రోడ్డు అట్లానే ఉండిపోయింది. ప్రభుత్వం మాటలు చెప్పడంకంటె అక్కడి ప్రజలకు కావలసిన కార్యములు వెంటనే చేయవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. "ఏదో సోషలిస్టు పార్టీవారు, కమ్యూనిస్టు పార్టీవారు చెబుతున్నారు. మేము దానిని రాజకీయ పార్టీలవారిగా గుర్తించము. వారు అబద్ధాలన్నీ తీసుకువచ్చి అసెంబ్లీలో అరుస్తున్నారు" అనే దృష్టితో కాకుండా ప్రజా ప్రతినిధులు చెబుతున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. "Opposition party వారు కాబట్టి oppose చేస్తున్నారు" అనే విషయం ఎల్లప్పుడూ వస్తూంటుంది. కాని మాకు అటువంటి దృక్పథం లేదు. ప్రజాసౌకర్యాలను గురించి మేము చెబుతున్నాము. ప్రజలకు సౌకర్యాలు కలుగజేయకపోతే ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అనిపించుకోదు 'ప్రజాస్వామ్యం' అని ఒక ప్రక్కన అంటూ ఉంటారు. ప్రజలకు సౌకర్యాలు కలుగజేస్తున్నామని చెప్పుతున్నారు. అయితే ఏప్రజలకు సౌకర్యాలు కలుగుతున్నాయి అని ప్రశ్నిస్తున్నాను. Building Societies వలన పేద ప్రజలు ఇండ్లు కట్టుకోడానికి అవకాశాలు కల్పిస్తున్నాము అని చెబుతున్నారు. ఎంతమంది పేదప్రజలు యీ బిల్డింగులలో నివశిస్తున్నారో, ఎంతమంది యీ సౌకర్యాలను అనుభవించుతున్నారో ప్రభుత్వానికీ తెలుసును. ప్రజాప్రతినిధులందరికీ తెలుసును. పేదప్రజలకు ఏమాత్రమూ ఉపయోగించటలేదు. ఎక్కువగా డబ్బుఉండి, contracts పొందినవారికి వాటివలన సౌకర్యాలు కలుగుతున్నాయి ఇంకా డబ్బును సంపాదించుకొంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అవలంబించే పద్ధతి సరైనదికాదు. సమగ్రంగా ఆలోచించి ఒక చక్కని విధానాన్ని అవలంబించాలని పదే పదే చెబుతున్నాము. ఇట్లా అయితే ఇది ప్రజాప్రభుత్వం అనిపించుకోదు అనుకొంటున్నాను. ఉన్నవాడికే తిండిపెట్టి లేనివాడి పొట్టమాడ్చడం అనేది ప్రజాస్వామికం కానేరదు.

అందువల్ల ఒక చక్కని మార్గాన్ని ఆలోచించి పేదలకు ఇండ్లసౌకర్యం, తిండి సౌకర్యం కలుగజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయుచున్నాను.

భీమునిపట్టణం ఒక ప్రధా స్థానం. అక్కడఓడరేవు పురాతనకాలంలో ఉండేది. కాని మధ్యకాలంలో ఏకారణంవల్లనో పోయింది. అది మంచిరేవు. అంతేగాక చిట్టివలసలో Ju'e Mill ఉన్నది. రాకపోకలకు ప్రధానమైన స్థలం కాన భీమునిపట్టణంలో ఒక కేంద్రమును ఏర్పాటుచేసి అక్కడఉన్న ప్రజలకు వృత్తులు కల్పిస్తారని ఆశిస్తున్నాను.

గజపతినగరం నియోజకవర్గంలోని చంపావతి నదిమీద ఒక వంతెన కట్టడం చాలా అవసరం. విశాఖపట్టణం, పెద్దాపురం, కాకినాడ, బెజవాడమొదలైన ప్రాంతాలనుండి సరకులు బొబ్బిలి, రాయగడ మొదలైన ప్రాంతాలకు పోవుచున్నవి. ఈ చంపావతినది పొంగి నీరు ప్రవహించుచుండుటచే రాకపోకలు, రవాణా స్తంభించిపోతున్నవి. కాబట్టి వచ్చే సంవత్సరమైనా ఈవంతెనను నిర్మించాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

తర్వాత గోపాలపల్లివద్దకూడ ఒక వంతెనను నిర్మించాలి. శృంగవరపుకోట ఏజెన్సీ ప్రాంతంనుండి విజయనగరం మార్కెట్టుకు కొండప్రజలు దినుసులు తీసుకువచ్చుటకు ఈవంతెన నిర్మాణం చాలా ముఖ్యం. అదేవిధంగా కోనాడు నుండి శ్రీకాకుళమునకు పోయేరోడ్డు చాలా పాడైపోయింది కోనాడులో Salt Factory ఉన్నది. ఆరోడ్డును బాగుచేయాలని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జి. తిమ్మయ్యశెట్టి (కాసిగి): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈపద్దును సమర్థిస్తూ ఈదిగువ సూచనలు చేయదలచుకున్నాను.

కర్నూల్‌నుంచి ఆదోనికి 62 మైళ్ళు ఉన్నది. ఇదివరకు కర్నూల్ ముఖ్యపట్టణంగా ఉన్నప్పుడు ఆరోడ్డును బ్లాక్‌టాపింగు చేస్తామని ప్రభుత్వంవారు అన్నారు. కాని ఇంతవరకు చేయలేదు. అది హైవేస్‌రోడ్డు అది చాలా పాడైపోతున్నందువ ట్రాఫిక్ ఇబ్బందిగా ఉన్నది. కాన త్వరగా దానికి బ్లాక్‌టాపింగు చేయించాలని కోరుతున్నాను.

ఆదోని - మంత్రాలయంరోడ్డు దాదాపు 35 మైళ్ళు ఉన్నది. అది పవిత్రమైన యాత్రాస్థలం. అచ్చటికి ఉత్తర, దక్షిణ దేశంనుండి చాలామంది యాత్రికులు వస్తుంటారు. ఆరోడ్డు చాలా హీనస్థితిలో ఉన్నది. ఆరోడ్డులో కొంత డిస్ట్రిక్టుబోర్డు క్రింద, మరికొంత హైవేస్‌క్రింద ఉండేది. మొన్ననే పూర్తిగా

హైవేస్ క్రిందికి మారినట్లు మంత్రిగారు తెలిపినారు. అది చాలా సంతోషం. ఆరోడ్డులో మూడు నాలుగు బ్రిడ్జిలు ఉండేవి. వాటిలో రెంటిని 1947-48 లో abandon చేసి foundation మాత్రం వేసి వాటిని అలాగే వదలివేసినారు. బ్రిడ్జీలను కట్టనందువల్ల అక్కడ వాటి డైవర్షన్ సరిగా చూపనందువల్ల మూడు నెలల క్రితం దాదాపు 30 వేల ఖరీదు చేసే ఒక క్రొత్తలారీ తాటిచెట్టుతో ఢీకొని లారీ భస్మంకావడం, నలుగురు మరణించడం జరిగింది. డిపార్టుమెంటువారు అశ్రద్ధగా ఉండి ఆబ్రిడ్జీలపని జరపనందున డైవర్షన్ సరిగాలేనందున అంత అఘాయిత్యం జరిగింది. అందువల్ల పదియేండ్ల క్రితం abandon చేసిన ఈ బ్రిడ్జీలను త్వరలో కట్టించాలని ప్రభుత్వమును కోరుచున్నాను. మంత్రాలయ గ్రామానికి మంత్రాలయ రోడ్డు రైల్వేస్టేషన్ తొమ్మిది మైళ్ళు ఉంటుంది. అక్కడ తుంగభద్రా నది పాత హైదరాబాదును, బళ్ళారి జిల్లాకు విభాగం చేస్తుంది. దానిమీద ఉన్న రైల్వే బ్రాడ్‌గేజ్ బ్రిడ్జి దాదాపు 1230 అడుగులు ఉంటుంది. దానిప్రక్కనే పిల్లర్స్ కూడా ఉన్నవి. పిల్లర్సుమీద ఒకరోడ్డు బ్రిడ్జినివేసిన బొంబాయి రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్‌ను లింకు చేయుటే కాకుండా అది బొంబాయి - మద్రాసు హైవే క్రింద మారుతుంది. దానివల్ల ఆదోని రాయచూరు మీదుగా హైదరాబాదుకు దగ్గర ఔతుంది. ఆరోడ్డు బ్రిడ్జి నిర్మించిన వ్యాపారం ఎక్కువగా సాగుతుంది. లారీల రాకపోకలు ఎక్కువ ఔతాయి. అందువల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఆబ్రిడ్జి లక్ష రూపాయలు కూడా చేయదని ఇంజనీర్లు చెప్పుతున్నారు. కాబట్టి త్వరగానే ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఆదోని తాలూకాలో కేతాళం ఫిర్కా ఒకటి ఉన్నది. కేతాళం దాదాపు 20 గ్రామాలకు కేంద్రం. కాని ఆ గ్రామానికి ఒక రోడ్డు కూడ లేదు. వర్షాకాలంలో అది ఒక island గా తయారౌతుంది. అప్పుడు ఆ గ్రామానికిగాని, అచ్చటినుండి ఇతర గ్రామాలకుగాని పోవుటకు వీలుండదు. కాబట్టి ఆ గ్రామాలకు పోవుటకు రోడ్లు కట్టించాలని ప్రభుత్వమును కోరుతున్నాను. అక్కడ ఉరుకుంది వీరన్న అనే గ్రామదేవత ఉన్నది. శ్రావణ, కార్తీకమాసాలలో ఆ జిల్లాలోని అన్నిప్రాంతాల నుండి ప్రజలు వందలకొలది బండ్లమీద వచ్చి దేవుని దర్శనంచేసుకొనే ఆచారం ఉన్నది. ఆగ్రామానికిపోయే ప్రతి పదిబండ్లలో రెండు, మూడు బండ్ల ఇరుసులు విరిగిపోవడమో లేక ఎద్దుల కాళ్ళు విరిగి ఎద్దులు చనిపోవడమో జరుగుతున్నది. దానివల్ల పంచాయతి, జిల్లాబోర్డులకు ఆదాయం ఉన్నది. కాని ఆ రోడ్డును బాగుచేయుటకు జిల్లాబోర్డుగాని, ప్రభుత్వంగాని ఏమీ చర్య తీసుకోవడంలేదు. ఆ గ్రామానికి నీటివసతి గూడ లేదు. ఆ రస్తాను బాగు

చేసి, అక్కడ సౌకర్యములు కలుగజేయాలి. 5,6 ఏండ్ల క్రితం famine రోడ్డు వేసినారు. కాని అది గుంటలు పడిపోయింది.

పాత బళ్ళారి జిల్లాలో జిల్లాబోర్డు క్రింద చాలమంది కంట్రాక్టు చేసి డబ్బు పొందకుండా ఉన్న సందర్భములు ఉన్నవి. 1953 నుండి అర్జీలు పెట్టుకొని డిపాజిట్సు వగైరా డబ్బు చెల్లించమని కోరినా ఇంతవరకూ రాక చాలామంది ఇబ్బందిపడుతున్నారు. మామూలుగా జిల్లాబోర్డులలో చిన్నచిన్న కంట్రాక్టర్లు ఉంటారు కనుక వారి పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నవి. వారికి రావలసిన డబ్బును బళ్ళారి డిస్ట్రిక్టు బోర్డునుండి ఇప్పించుటకు ప్రభుత్వం త్వరలోనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మా కర్నూల్ జిల్లాబోర్డుకు ప్రభుత్వం ఐదులక్షల రూపాయలు శాంక్షన్ చేసింది. ఈ ఐదులక్షలలో ఒక లక్ష రూపాయలు ఆదోని, ఆలూరు తాలూకాల రోడ్ల రిపేరుకు వచ్చినది. కాని ఈ గ్రాంటు ఇంకా కొంచెం ముందుగా ఇచ్చి ఉండిన పనులు జరుగుటకు వీలుఉండేది. ఒక నెలక్రిందటే గ్రాంటు వచ్చినందున కంట్రాక్టర్లు సకాలంలో దొరకరు. అందువల్ల గ్రాంటు lapse అయ్యే అవకాశమున్నది. కాబట్టి అలాంటి గ్రాంటులు వీలైనంత త్వరగా మంజూరుచేయాలని ప్రభుత్వమును కోరుతున్నాను.

*శ్రీ ఇ. చిన్నప్ప (మహబూబ్‌నగర్) :- అధ్యక్షా! మీరు అవకాశము తక్కువ ఇచ్చారు కనుక అతిముఖ్యమైన విషయాలు మాత్రమే నేను మీద్వారా మంత్రిగారికి తెలుపదలచుకున్నాను.

రోడ్ల నిర్మాణ విషయములో P.W.D. వారు ఎస్టిమేట్లను చాలా ఆలస్యముగా తయారు చేస్తున్నారు. టెండర్లను పిలువటములోను, మార్కెటింగ్ సౌకర్యములు కల్గించటములో ఆలశ్యము అవుతున్నందువల్ల దానికి కేటాయించిన డబ్బు లాప్స్ అయిపోతున్నది. బడ్జెటు పాస్ అయిన ఒకటి, రెండు నెలలలోపుననే, వర్షాకాలం ప్రారంభమగుటంవల్ల పనులు జరగటానికి ఇబ్బంది కల్గుతుంది. అందుచేత వెంటనే ఎస్టిమేట్లను తయారుచేయించే విషయములో ప్రత్యేకశ్రద్ధ మంత్రిగారు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

మహబూబ్‌నగర్ తాలూకా బూద్యాల నుండి బిజనాపల్లివరకు రోడ్డు సౌకర్యము లేదు. దానివల్ల రెండువిధముల నష్టము కలుగుతున్నది. ప్రభుత్వ బస్సు సర్వీసులేక దానిని కంట్రాక్టర్లకు ఇవ్వటంవల్ల ప్రభుత్వమునకు రావలసిన ఆదాయం రావటంలేదు. సమీపములో వున్న వనపర్తి తాలూకా,

నాగర్ కర్నూలు తాలుకా, అమీరాబాద్ తాలుకా, కొల్లాపురం తాలూకాలోని ప్రజలకు ఎంతో ఇబ్బంది కలుగుతున్నది. 7, 8 మైళ్ళువున్న ఈ రోడ్డు ఉపయోగం నరిశింగరావుగారికి తెలుసును. ఈ రోడ్డు అవసరాన్ని గురించి తాలుకా ప్లానింగ్ కమిటీలో అనేకసార్లు చెప్పినా ఇంతవరకు ఆపని జరగలేదు.

పల్లెటూరి వారికి కొంత విజ్ఞానమును కలిగించటానికి సంచారగ్రంథాలయము వుంటే చాలా బాగుంటుంది. ఈ గ్రంథాలయం ద్వారా గ్రామ గ్రామముల ప్రజలకు పుస్తకాలను అందించటానికి మనం నిజముగా కృషిచేస్తేనే ఇది ప్రజాస్వామ్య పరిపాలన అనిపించుకొంటుందని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

* శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం):— అధ్యక్షా, ఒక కొత్త విషయం ఈ డిమాండులో కనిపిస్తోంది. Charged items అనేవాటిని గురించి మనం చర్చించటానికి వీలుంది కాని, వోటింగ్‌కు పెట్టటానికి వీలులేదనే రూపంలో గవర్నరుగారి పద్దును మంత్రిగారు తీసుకువచ్చారు. షెడ్యూల్ ప్రకారము, కాన్‌స్టిట్యూషన్ ప్రకారము 4,25,000 ఆయన ఖర్చుపెట్టాలని పరిమితి వున్నప్పటికి ఈనాడు దానికంటె పెద్దమొత్తాన్ని ఇక్కడ వుంచటం జరిగింది. స్టాఫ్‌కు బిల్డింగులకు, తోటలకు, ప్రయాణాలకు ఇంత పెద్ద మొత్తమును ఎందుకు కేటాయించారో నాకు అర్థం కావటము లేదు. గతసంవత్సరపు బడ్జెటులో ఈ మొత్తమును చూపలేదు. కాని ఈ సంవత్సరం charged items అని చూపవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందో నాకు తెలియటం లేదు. షెడ్యూల్‌ను మించి కేటాయించటం చూస్తే 10 సంవత్సరాల క్రింద బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ పెత్తనం క్రింద తమ అధికారదర్పానికి ఏవిధంగా డబ్బును వినియోగిస్తున్నారో ఆవిధంగా ఈనాడు కూడా చేస్తున్నారని స్పష్టమౌతుంది. ఆరోజులు ఈనాడు కూడా గుర్తుకు వస్తున్నవి. ఈనాడు కూడా డాబు దర్పములు జాస్తిగా జరుగుతున్నవి. ముఖ్యమంత్రిగారు ఒక సందర్భములో "మన State Head ను మనం గౌరవించుకోవాలి" అని చెప్పారు. ఈనాడు కూడా ఆడాబు దర్పాలను చూస్తుంటే స్వాతంత్ర్యం పొందిన ప్రజాస్వామ్య యుగములోనే మనం వున్నామా అని అనిపిస్తుంది. బెజవాడకు చాలా పర్యాయములు (గవర్నరు) వారు వచ్చారు. వారు వస్తున్న సమయంలో రోడ్లపై ట్రాఫిక్‌ను గంటలకొలది ఆపటం జరుగుతున్నది. వారు రావచ్చును. ప్రజల అవసరాలను వారు దృష్టిలో వుంచుకోవచ్చును. కాని ఇలా గంటల తరబడి ప్రజానీకాన్ని ఆపటం మాత్రం అన్యాయమని, ఆ పద్ధతిని మానిపించాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొని, కాంగ్రెసు సేవకులుగా వున్నవారే మన State Head గా వున్నారు కాబట్టి వారు కూడా simple గా వుండే పద్ధతిని అవలంబిస్తే మనం చెప్పుకునే బీదరికం పోదుపు ఉద్యమాలకు ఆదర్శప్రాయంగా వుంటుదని మనవిచేస్తున్నాను

సామాన్యంగా ఏరోడ్లకు కేటాయించిన డబ్బు ఆ రోడ్లకు వినియోగింప బడటంలేదు. అది సరైనపద్ధతి కాదు. కనుక ఏరోడ్డుకు కేటాయించిన డబ్బును ఆ రోడ్డుకే ఖర్చుపెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను."State roads of economic and Inter-State importance"అనేదాని క్రింద 13,66,000రూపాయలు కేటాయించినా దానికి 5,65 000 రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది సుమారు 8 లక్షలను ఎందుకు ఖర్చుచేయలేదో నాకు అర్థంకావడంలేదు. రోడ్ల పరిస్థితి ఏమీ బాగాలేదు. గత శాసనసభలో చెప్పినట్లుగా విమానాలమీదనేకాక రోడ్లమీద ప్రయాణంచేసేటప్పుడు కూడా ఇన్సూర్ చేసుకోవలసిన పరిస్థితి కూడా ఈనాడు ఏర్పడింది.

రిపేరుచేసే రోడ్లకు అడ్డుకట్టలుగాని సైన్ బోర్డులు కాని వుండటంలేదు. దాని వల్ల అనేక ప్రమాదములు జరుగుతున్నవి. అనేకమంది చనిపోయిన సంఘటనలు వున్నాయి. Closed roads అనే బోర్డులు లేకపోవటంవల్ల, అడ్డకట్టలు లేకపోవ టంవల్లనే ఈ ప్రమాదములు జరుగుతున్నవి. క్రింది ఉద్యోగస్థులు అజాగ్రత్తగా వుంటే వారిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

ఎండనక, వాననక రోడ్లపై పనిచేసే కూలీలు ఉన్నారు. వారిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు లేదు.

ఆంధ్ర ప్రాంతంలో జిల్లా బోర్డులలో గత 20, 30 సంవత్సరాలనుంచి పని చేస్తున్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న తరువాతకూడ, వారు పనిచేస్తు న్నారు. అయినప్పటికి వారి సర్వీసు రెగ్యులరైజ్ చేయలేదు. ఎందుకు చేయలేదని అడుగుతున్నాను? ఇంతవరకు వారిసర్వీసు రెగ్యులరైజ్ చేయలేదంటే, వారి విషయంలో ఆలనాపాలనా లేదని చెప్పవలసివస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, "వారిని సంవత్సరానికి యింతమంది చొప్పున మొత్తం అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని" ముఖ్యమంత్రిగారు చెప్పారు. అనేక వేలమంది ఉన్నా ఇప్పటికి 350 మందిని మాత్రమే regularise చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ, వాగ్దానం ప్రకారం అయినా చేయలేదంటే వారిని బాధపెట్టడానికి ప్రభుత్వం చేస్తున్నారని అనుకోవలసివస్తుంది. ఆంధ్రప్రాంతంలో సంవత్సరాలనుంచి పనిచేస్తున్నప్పటికీ ఈ సిబ్బందిని వాళ్ళను work charged establishment అని పేరు

పెట్టారు. వాళ్ళకు 38 రూపాయల చొప్పున యిస్తున్నారు. అందులో మళ్ళీ 10% కోతకోస్తున్నారు. ఆ కోతకోసిన డబ్బు మళ్ళీ వాళ్ళకు ఇస్తారో లేక ప్రభుత్వ ఖజానాకు జమ కడుతున్నారో తెలియదు. ఒక్కొక్కప్పుడు గ్రాంట్సు సరిగా రాలేదని work charged కూలీలను పనిలోంచి మానిపిస్తారు. తిరిగివారిని పనిలో పెట్టుకొనేటప్పుడు 38 రూపాయలు కాకుండా 34/- 30/- రూపాయలు ఇస్తున్నారు. ఎందువల్ల అట్లా తగ్గించి యిస్తున్నారు? 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నవారికి అలా 30/- 34/- రూపాయలు యివ్వడం న్యాయమేనా ? సీనియారిటీని బట్టి ఉద్యోగాలు యివ్వాలని ప్రభుత్వ రూల్సులో ఉన్నాయి ఎందుకు ఆ రూల్సును అమలు జరుపరు? ఎండఅనక, వానఅనక రాత్రింబగళ్లు పనిచేసిన దానికి ప్రతిఫలము ఇదేనా అని అడుగుతున్నాను. మనరోడ్లను కాపాడాలంటే సురక్షితంగా ఉంచాలంటే ఆ బాధ్యతను నిర్వహించేవారి విషయంలో, శ్రద్ధ వహించవలసిన అవసరం ఉన్నది. అందుచేత వెంటనే వాళ్ళకు సర్వీసు ఖాయపరచి, జీతాలను నిర్ణయించాలని కోరుతున్నాను. వాళ్ళకు ఆదివారం శెలవులుగాని, C. L. గాని, P. L. గాని యేమీలేవు. అంటే నెలపొడుగునా పనిచేయాలి. రోడ్డుమీద పనిలేకపోతే యే అసిస్టెంటు యింజనీరు యింట్లోనో, డివిజనల్ ఇంజనీరు యింట్లోనో వాళ్ళ స్వంతపనులు చేయాలి. అక్కడ పని చేస్తూన్నప్పటికి ఒక్కొక్కప్పుడు ఆబ్సెంటు వేయడంకూడ జరుగుతోంటుంది. వీటి అన్నింటిని ప్రభుత్వంవారు దృష్టిలో పెట్టుకొని వెంటనే వారందరిని ఖాయపరచవలెనని కోరుతున్నాను.

ఇక తెలంగాణాలో కూలీలు మూడురకాలుగా ఉన్నారు. మజ్దూర్ కూలీలు boy కూలీలు, స్త్రీకూలీలు అని. స్త్రీలు అయినా, పురుషులు అయినా పనిని బట్టి వేతనాలు యివ్వాలని అంటున్నాం. ఆ విధంగా యివ్వాలని పార్లమెంటు ఒక శాసనంకూడ చేసింది. కాని స్త్రీ కూలీలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారు. ఇదివరకు మంత్రులు ప్రశ్నల సందర్భంలో చెబుతు "ఆడకూలీలు తట్టలతో మన్ను మోస్తారు కాబట్టి తక్కువకూలీ యివ్వడం జరుగుతోంది" అన్నారు. రోడ్డు బాగు చేయడానికి, పురుషుడు యెంత అవసరమో, స్త్రీకూడ అంత అవసరము. కాబట్టి స్త్రీ పురుషుల మధ్య ఈ తారతమ్యం లేకుండా వారి జీతాలను పెంచాలని కోరుతున్నాను.

ఇక boy కూలీల సిద్ధాంతం ఒప్పుకొన్నాను. ఏనాడో 15 సంవత్సరాల వయస్సులో వారిని boy కూలీలుగా చేర్చుకొన్నారు. వారు యిప్పుడు పెద్దవాళ్ళయ్యే యున్నారు. ఒక్కొక్కరికి 25 సంవత్సరములు పైగా ఉన్నాయి.

కాబట్టి వాళ్ళ జీతాలనుకూడ పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇంకొక ముఖ్య విషయము. ప్రభుత్వోద్యోగులందరికి 100/– రూపాయల లోపుల్లో ఉన్నవారికి 6 రూపాయలు ఇవ్వాలని ప్రకటించారు. అది ప్రభుత్వోద్యోగులందరికీ వర్తింపజేయాలని కోరుతున్నాను. ఇది కొంతమందికి వర్తింపజేయ లేదు. కేంద్ర ప్రభుత్వం సహాయంచేసే కేటగరి క్రిందకు రాదని చెబుతున్నారు. కొన్ని డివిజన్సులో కూలీలకు ఈ 6 రూపాయలు యిచ్చారు. కొన్ని డివిజన్సులో యివ్వలేదు. రోడ్డు రోలర్సుమీద పనిచేసేవారికి యిచ్చారు. T. M. yard లో పని చేసేవారికి బెజవాడలోను, రాజమండ్రిలోను, ఈ 6 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ ఆరురూపాయలు అందరికి యివ్వాలని అడుగుతే, ఆ యిచ్చేది ఆపు చేసి, యిచ్చినటువంటిది మినహాయించాలని ఆర్డర్సు యిచ్చినట్లు తెలిసినది. అట్లా మినహాయించినట్లయితే వారు పడే బాధ చెప్పడం కష్టం. అందుచేత ఆవిధంగా మినహాయించవద్దని, మిగతా అందరికికూడ ఆరు రూపాయలు యివ్వవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందుచేత ఈ కూలీల విషయమై ప్రభుత్వం శ్రద్ధ వహించినట్లయితే ఈ రోడ్డు చాలావరకు బాగుపడే అవకాశాలు ఉన్నాయి.

మా కృష్ణాజిల్లాలో ఇబ్రాహీంపట్టణంనుంచి, తిరువూరువరకు ఒక హైవేస్ రోడ్డు ఉంది. అది State Highways road. ఇది సుమారు 52 మైళ్లు ఉంది. ఈ రోడ్డుమీద నాలుగు వాగులు ఉన్నాయి. ఒక్క వాగుమీదకూడ బ్రిడ్జికట్టలేదు. ఎందుకు కట్టలేదో అర్థంకావడం లేదు. ఇది భద్రాచలంనుంచి బెజవాడకుపోయే పెద్ద రోడ్డు. బెజవాడకుపోయే కట్టెల లారీలు అన్ని ఈ రోడ్డుమీద నుంచే పోతాయి. కాని ఆ రోడ్డుకు మరమ్మతులు చేయడం కాని, ఆ వాగులమీద బ్రిడ్జీలు కట్టడంగాని జరుగలేదు. వెంటనే కట్టాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

* శ్రీ యమ్. నరసింగరావు : అధ్యక్షా, ఈ రోజు చర్చలో 18 మంది గౌరవ సభ్యులు పాల్గొన్నారు. వారందరికి నా కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను. మొదట రెండు మూడు విషయాలుచెప్పి తరువాత తక్కిన విషయాలు తెలుపుతాను.

Village roads గురించి, Building గురించి ఒక చిన్న misunderstanding ఉన్నట్లు ఉంది. దానిని తొలగించడం మంచిది. ఇద్దరు సభ్యులు మాట్లాడుతూ "భవనాలపై కోట్లకొలది రూపాయలు ఖర్చుచేస్తున్నారు, కానీ పల్లెలలో ఉండేవారిని దృష్టిలో ఉంచుకొని ఈ ఖర్చు జరగడం లేదన్నారు." వారికి నేను మనవిచేసేది ఏమిటంటే — ఈ భవనాలు క్రింది తరగతివారికో,

మధ్యతరగతి, లేక పైతరగతి ప్రజలు ఉండటానికో కట్టేవికాదు. వీటిని ప్రభుత్వ officers కోసం కట్టించినారు. ఈ విషయాలు వేరే Local Administration మంత్రిగారి Demand వచ్చినప్పుడు చర్చకు రావచ్చు, కానీ P.W.D. కే ఈ Low income group, Middle income group housesకు సంబంధం లేదు. ఏదైనా Department "మాకు ఇన్ని ఇండ్లు కావాలని" request ను పంపుతుంది. అప్పుడే మేము ఆ పనిని తీసుకొంటాము. అంతే కాని ప్రభుత్వం వీటివిషయంలో అనవసరంగా ఖర్చు చేసేదేమీ లేదు. గౌరవ సభ్యులు ఈ విషయంలో పొరపాటు అభిప్రాయంతో ఉన్నారని మనవి చేస్తున్నాను.

ఈ డబ్బులోనుంచి రాజభవనం పైన ఖర్చుపెడుతున్నారని చెప్పారు. ఈ విషయంపైనచర్చ ఇదివరకు కర్నూలులోను, ఇప్పుడిక్కడ వచ్చింది. క్రొత్తగా రాష్ట్రాలు ఏర్పడినప్పుడు Governors కు భవనాలు నిర్మించినారు. హైదరాబాద్ State లో నిజామ్‌నవాబు ఉండేవారు గవర్నరుగా. వారికి స్వంత భవనాలు ఉండేవి. అందువల్ల బొంబాయిలోను, కలకత్తాలోను, లక్నోలోను ఉన్నట్లుగా, ఇక్కడ గవర్నరుకు భవనంలేదు. అందుచేత ముఖ్యమంత్రిగారి official residence అయిన "షామంజిల్"ను గవర్నర్‌కు residence గా నిర్ణయించారు ఈ "షామంజిల్"లో ముఖ్యమంత్రిగారు ఉండటానికి ఏవో నాలుగు గదులు ఉండేవి. దీనిని రాజభవనంగా మార్చిన తరువాత గవర్నరుగారి వద్దకు వచ్చే visitors కు, "very important personnel" కు సౌకర్యాలు కలిగించాలి కదా ? వీటన్నిటికి "షామంజిల్" సరిపోనందున, దానికి extenstions చేయాలనే proposals వచ్చాయి. గత సంవత్సరం కొంత పని జరిగింది. ఈ సంవత్సరం కొద్దిగా డబ్బు కేటాయించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఒకసారి సెలవిచ్చి ఉన్నారు "Governor యొక్క dignity ని maintain చేయవలసిన బాధ్యత మనపైన ఉంది" అని నేను కూడా అదే భావంకలవాణ్ణి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం ఖర్చు చేస్తోంది, దుర్వినియోగం మాత్రం కావడం లేదు. గౌరవ సభ్యులు నాతో ఏకీభవిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య: President's order కు వ్యతిరేకంగా charged item గా ఎందుకు చూపిస్తారు? మామూలుగా Budget item గా కాక charged item గా చూపవలసిన అవసరం ఏమొచ్చింది? గత Budget లో మామూలు item గా చూపించి, ఈ సంవత్సరం charged item గా ఎందుకు చూపిస్తారు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ప్రతిసంవత్సరం buildings యొక్క maintenance కోసం చేసే ఖర్చంతా charged item క్రిందకే వస్తుంది. క్రొత్త expenditure ప్రెసిడెంటుగారి order లేకుండానే- extension of buildings etc. State Budget లోనికే వస్తవి. I have not seen the figures. This is the slight difference. రొటీన్‌గా ప్రతిసంవత్సరం జరిగే ఖర్చు అయితే it is charged item, over which we cannot vote. క్రొత్త buildings, ఈలాంటి extensions ఉంటే, they are not recurring expenditure for every year. అవి సహజంగా మీముందుకు వస్తూ ఉంటాయి, అంతే difference ఉంటుందనుకొంటాను

శ్రీ పి. సుందరయ్య: Difference లేదండి. అందుచేతే గత సంవత్సరం కూడా Capital expenditure క్రింద మామూలు budget లో చూపించారు.

Sri N. Sanjeeva Reddy: Last year we could not spend it.

శ్రీ పి. సుందరయ్య: గత సంవత్సరం కొంతఖర్చుపెట్టినా, ఈ సంవత్సరం మరికొంత ఖర్చుపెట్టబోతున్నారు. కానీ ఇది నిజంగా charged item కాదు. వీలులేని రీతిగా charged item గా పెట్టారు. Accounts ప్రకారం, constitution ప్రకారం, అది print చేసినంతమాత్రాన, charged item కాదు. అందుచేత దానిపైన Speaker గారు cut motion allow చేశారు. ఈలాంటి irregular procedure ను ఈ ప్రభుత్వం తీసుకువస్తోంది. ఈ విషయం యొక్క merit పైన sanction ఇవ్వడమా ? లేదా ? అనేప్రశ్న కాదు. ఈవిధంగా చేయడం పొరపాటనే విషయం ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావలసి ఉంటుంది.

శ్రీ యమ్. నరసింగరావు : ఈ విషయమై కేంద్రప్రభుత్వంతో కొంత correspondence చేశాము. వారివద్దనుంచి సమాధానం వచ్చింది. అది ఇప్పుడు కనిపించడము లేదు. మళ్ళీ కావలిస్తే గౌరవ సభ్యులకు చూపిస్తాను. ఈ పద్దు ఏ head క్రింద పెట్టవలెనో, ఆ ప్రకారమే చేయబడిందని మనవి చేస్తున్నాను, [illegible] ఎక్కువ ఏమీ చెప్పలేను.

[illegible] విషయం village roads గురించి చెప్పారు. Village roads [illegible] ప్రతిపాదించిన demand కు ఎట్టిసంబంధంలేదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. Village and District roads ను గ్రామ [illegible] ఇది గౌరవ సభ్యులకు తెలిసిన

విషయమే, క్రొత్తది ఏమీకాదు. N. E. S. Blocks లో తయారయ్యే రోడ్లను గురించి కొంతమందిసభ్యులు చెప్పారు. వీటి విషయమై Planning మంత్రిగారి Demand వచ్చినపుడు మాట్లాడండి, ఇది వారికి సంబంధించిన విషయం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Village roads, co-operative scheme క్రిందఉన్నాయి. దానిలో కేంద్ర ప్రభుత్వం ఒక వంతు, రాష్ట్ర ప్రభుత్వం ఒక వంతు, గ్రామప్రజలు ఒక వంతు ఇవ్వాలి. దీని విషయమై తెలియ చేయమని కోరుచున్నాను.

శ్రీ యమ్. నరసింగరావు : కేంద్ర ప్రభుత్వం village roads అభివృద్ధి చేయడానికి రు. 26 లక్షలు కేటాయించింది. ఈ రెండవ ప్రణాళికా కాలానికి, ప్రతి సంవత్సరం దీనికోసం కొద్దో, గొప్పో ఇస్తూనే ఉన్నారు. 1958-59 వ సంవత్సరానికి రు. 8 లక్షలు కేటాయించబడ్డాయని మనవి చేస్తున్నాను త్వరలోనే ఇంకో రు. 5 లక్షలు జిల్లాబోర్డులకు ఇస్తున్నారు. గ్రామపంచాయితీలు కోరినప్పుడు జిల్లాబోర్డువారు ఇందులో నుంచి ఇస్తారు.

మిస్టర్ స్పీకర్ : Grants to some body else. వారు ఆ village roads కు ఇస్తారు. కాబట్టి మేనేజిమెంటు వారిదే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రభుత్వం జిల్లాబోర్డులకు ఇస్తుంది. వారు గ్రామపంచాయితీలకు ఇస్తారు.

మిస్టర్ స్పీకర్ : Department కు ఇస్తున్నారు. The village roads do not belong to the Government. అవి Highway లోకి రావు. Grants ఇవ్వవచ్చు కదా ?

శ్రీ యమ్. నరసింగరావు : అదే నేను మనవి చేస్తున్నాను. అది మునిసి పాలిటీలకుకూడా ఉపయోగపడాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. 1958-59 సంవత్సరంలో రు. 15 లక్షలు కేటాయించడం జరిగింది. District Board roads మంచి స్థితిలో లేవని నేను మొదటే మనవి చేశాను. District Board roads అన్నింటిని ప్రభుత్వం వారు ఎందుకు తీసుకోరని సభ్యులు పదే పదే అడుగు తున్నారు. District Boards క్రింద ఇంకా రెండు వేలమైళ్లకు పైగా roads ఉన్నాయి. వాటి అన్నింటిని తీసుకొని సక్రమంగా maintain చేయడం [illegible] ప్లాను ప్రకారం జరగాలే కాని. ప్లాను లేకుండా తీసుకొని, చేసేది ఏమీ

లేదని సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. ప్రతి సంవత్సరం రెండు వందల మైళ్ళ roads ను తీసుకొంటామని మనవి చేశాము. అదే policy ప్రకారం నడుస్తున్నాము. ఈ సంవత్సరం District Boards కు ఈ roads maintenance చేసేదాని కొరకు రు. 25 లక్షలు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. దీనిని వారు సక్రమంగా వినియోగించుకో గలుగుతారని ఆశిస్తున్నాను. కొందరు సభ్యులు, పల్లెలలో schools కట్టించే సందర్భంలో, కొంత డబ్బు ఖర్చుపెట్టాలని చెప్పారు. అది నిజమే, కాని, Education Department నుంచి ఆ proposals వస్తాయి. వాటిని మీరు budget లో చూచి ఉండవచ్చును. ఈ సంవత్సరపు Education Department Budget లో 57 లక్షల 75 వేల రూపాయలు education క్రింద, దానికి సంబంధించిన భవనాలకు కేటాయించబడిఉన్నది. తెలంగాణాలో ఇదివరకు primary schools కు తప్ప, secondary schools అన్నింటికి ప్రభుత్వమే డబ్బు ఇస్తూఉండేది. కొన్ని సందర్భాలలో కొంత డబ్బు district board ఇస్తుండేది. కొంత public contributions ద్వారా, కొంత ప్రభుత్వము, ఈ విధంగా ఇప్పుడు schools కట్టడానికి provide చెయ్యబడుతుందని మనవి చేస్తున్నాను. కొందరు ఏమంటున్నారంటే, ఈ డబ్బును ఎప్పుడూ వృధాగా ఖర్చు పెడుతున్నారని, పనులు సరిగ్గా జరగడంలేదని, చెబుతున్నారు. దీని విషయంలో మొదట తెలంగాణాకు సంబంధించినవి మనవి చేస్తాను.

మిస్టర్ స్పీకర్: Constitution లోని 202 Article లో, Governor, Speaker and Judges కు సంబంధించి యిలా వుంది: The salaries and allowances of the Speaker and the Deputy Speaker and the Chairman and Deputy Chairman come under charged items. So also, expenditure in respect of the salaries and allowances of Judges of the High Court.

ఇక పోతే, "the emoluments and allowances of the Governor, and other expenditure made on his office" గురించి ఈ ప్రశ్న. other expenditure made on his office క్రింద, చెయ్యదగిందా? న్యాయమో, [illegible]మో, అన్నది, మీరు discuss చెయ్యడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ [illegible] సుందరయ్య: ఈ పద్దు క్రింద ఖర్చుపెట్టింది అంతా ordinary items [illegible]. President's order కు లోబడి ఖర్చుపెట్టేది అంతా. [illegible] Officers residence క్రింద ఇచ్చింది 20 వేల రూపాయలు [illegible] buildings [illegible] ఖర్చు పెట్టింది 30 లక్షల 25 వేలు. ఈ

సంవత్సరం ఖర్చుపెట్టేది నాలుగులక్షల పైచిల్లర, ఈ order క్రిందకు రాదు. అందుచేత అది votable item.

మిస్టర్ స్పీకర్: సరే.

శ్రీ ఎమ్. నరసింగరావు: ఇక పోతే, రోడ్లకు సరిగ్గా డబ్బు ఇవ్వడంలేదని కొందరు అంటున్నారు. రోడ్లు ఎక్కడ వేస్తున్నారో, జిల్లాలను అసలే చూడడం లేదు. ఎప్పుడూ పట్టణాలనే చూస్తున్నారని, అంటున్నారు. గాని, తెలంగాణాకు సంబంధించినంతవరకు

The amount allotted for these works is Rs. 218 lakhs in Telengana in which proper distribution has been made to all Telengana Districts in the Second Five-Year Plan as follows:–

Medak	Rs. 40,68,000
Mahbubnagar	Rs. 28,35,000
Hyderabad	Rs. 20,43,000
Nizamabad	Rs. 7,15,000
Warangal	Rs. 8,63,000
Khammam	Rs. 30,95,000
Karimnagar	Rs. 19,98,000
Adilabad	Rs. 12,55,000
Nalgonda	Rs. 35,14,000
TOTAL	Rs. 2,03,86,000
Survey Divisions	Rs. 8,70,000

రెండవ పంచవర్ష ప్రణాళికలో ప్రతిజిల్లాకు ఈవిధంగా ఇవ్వాలని ఒక నిర్ణయం చెయ్యబడింది. గనుక, జిల్లాలకు ఇవ్వడంలేదని అనడం చాల పొరపాటు అని మనవి చేస్తున్నాను.

ఇక ఆంధ్రలో, ఈ 5 సంవత్సరాలలోను, కొత్తరోడ్లు ఎక్కడ వెయ్యాలి, జిల్లాబోర్డు రోడ్లు ఎన్ని తీసుకోవాలి, అనే దానిని గురించి, నాదగ్గర రెండు G. O. లు ఉన్నాయి. జిల్లాబోర్డు రోడ్లు ప్రతి సంవత్సరం, ఏ జిల్లాలో ఎన్ని తీసుకుంటామో, milage తో సహా fix చేసి పెట్టాము. దానిప్రకారంగానే నడుస్తున్నామని మనవిచేస్తున్నాను. తయారుచేసిన works list ప్రకారంగానే అమలు జరుపుతాము.

తెలంగాణాలో ఉన్నరోడ్ల గురించి, ఆంధ్రప్రాంతంలో ఉన్న రోడ్ల గురించి, ప్రతి గౌరవ సభ్యుడు, తమ తమ నియోజకవర్గాలలో రోడ్లు ఏవిధంగా develop కావాలో కొన్నిసూచనలుచేశారు. వారికి నేను చాల కృతజ్ఞుడను.

నేను మొదటే మనవిచేశాను, రోడ్లు బాగాలేవని, వంతెనలు సరిగా లేవని, ఇవన్నీ నేను ఒప్పుకున్న విషయాలే. వీటినన్నింటినీ సరిచెయ్యడానికి ఒక plan ప్రకారంగా నడవాలి. అక్కడక్కడ కొన్ని పొరపాట్లుకూడ ఉండ వచ్చును. ఒకేసారి వీటిని అన్నింటినీ సరిచెయ్యాలంటె చాల కష్టమని మనవి చేస్తున్నాను. ఏవైతె plan లో ఉన్నవో అవి అన్నీ వదలకుండా తప్పక take up చేస్తామని మనవిచేస్తున్నాను. ఖమ్మం- ఎల్లందు రోడ్డు plan లో ఉన్నది. అక్కడ శీఘ్రంగా పనిప్రారంభించేటట్లు చూస్తాము. సూర్యాపేట నుంచి హుజూర్‌నగర్ రోడ్డు, plan లో లేదు. వాటిని take up చెయ్యమంటే plan యొక్క cieling హెచ్చు అవుతుందని మనవిచేస్తున్నాను. ఇదే విధంగా ఎన్నో రోడ్లు ఉన్నాయి. ప్రతిరోడ్డు గురించి చెప్పుకుపోతే చాల time అవుతుంది.

శ్రీ డి. నరసయ్య: అధ్యక్షా! ఒలిగొండ- తుఱ్ఱూరు రోడ్డుగురించి ఇదివరకు మంత్రిగారు చెప్పారు. కాని, ఈసారి దానిని ఎందుకు తీసుకోలేదు ?

శ్రీ ఎమ్. నరసింగరావు: ఈసారి తీసుకుంటామా లేదా అనేప్రశ్న అంత ముఖ్యమైనదికాదు. ఒలిగొండనుంచి తుఱ్ఱూరు రోడ్డు plan లో ఉన్నది. దాని alignment కొంత మార్చాలని కొందరు మిత్రులు ఒక representation ఇచ్చారు. దానిని examine చేయిస్తున్నాను. దానివల్ల plan expenditure కొంత పెరుగుతుంది. ఇదంతా ఆలోచించవలసి ఉన్నది. అందువల్ల మేము తీసుకోమని అనడంలేదు. దానిని examine చేయిస్తున్నామని మాత్రము మనవి చేస్తున్నాను.

శ్రీ బి. ధర్మభిక్షం: తుఱ్ఱూరురోడ్డు విషయమై plan లో వుంది. డిస్ట్రిక్టుప్లానింగ్ కమిటీ, గవర్నమెంటు దీనిని అంగీకరించారు. కాని ఇంతవరకు దాని విషయమై ఏమీ తలపెట్టలేదు. దీనినిగురించి పునరాలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యమ్. నరసింగరావు:- ఒలిగొండ- తొఱ్ఱూరు రోడ్డు ప్లాన్‌లో వుంది. కాని అలైన్‌మెంట్ మార్చాలని representation రావడంవల్ల మళ్ళీ కొంచెము ఆలోచనలో పడినాము. దీనిని plan లో నుంచి తీసివేయడం

లేదు. ఈ రోడ్డును తీసికొంటామని హామి యిస్తున్నాను. ఇక జగ్గయ్యపేట తాలూకాలో మున్నేరు విషయమై పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పినారు. నేను cut motion ను move చేయడం లేదు. కాని దాని విషయమై మీరు చెప్పండి అని అన్నారు, కనుక మనవిచేస్తున్నాను. దానిని ఇండియా గవర్నమెంటుకు పంపినాము. అది వచ్చినవెంటనే పని ప్రారంభము చేస్తామని మనవి చేస్తున్నాను ఇక ఒంగోల్ నుంచి చిన్నగంజామ్ రోడ్డును గురించి కొందరు చెప్పినారు. అది ప్లాన్‌లోవున్న ప్రకారం తీసికొని దాని మరమ్మతుకోసం ఇండియా గవర్నమెంటుకు కూడా వ్రాసినాము. కాని ఉయ్యూరులో ఖర్చు పెట్టవలసిన డబ్బును ఒంగోలు-చిన్నగంజామ్ రోడ్డుపై ఖర్చు పెట్టడానికి కూడా ఒప్పుకొన్నారు. ఎందుకంటే sugar cane సెస్సు నుంచి కొంతడబ్బు వస్తుంది. Sugar cane cess నుంచి వుయ్యూరు రోడ్డు బాగుచేయవచ్చును. కనుక ఈ డబ్బును ఒంగోలు-చిన్నగంజామ్ రోడ్డుకు ఖర్చు పెట్టడానికిగాను ఇండియా గవర్నమెంటుకు పంపించినాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: On a point of information, Sir. ఈ sugar-cane cess fund తాలూకు డబ్బు అంతా కూడా Sugar Factory చుట్టు వున్న రోడ్లకు మాత్రమే ఖర్చుపెట్టాలని Highways కు ఆ డబ్బు ఖర్చుపెట్ట కూడదని లోగడ వాగ్దానాలు చేస్తూవచ్చారు. కాని ఆ వాగ్దానానికి విరుద్ధంగా ఇపుడు Highways రోడ్లకు ఖర్చుపెట్టడం సరికాదని చెప్పుచున్నాను. ఆ డబ్బును ఫ్యాక్టరీకి చుట్టువున్న రోడ్లకు మాత్రమే ఖర్చుపెట్టడానికి ఆలోచించ మని మంత్రిగారిని కోరుచున్నాను.

శ్రీ యమ్. నరసింగరావు : Sugar Factory అక్కడ లేకుండావుంటే sugar cane cultivation ఇంత హెచ్చుగా వుండేదికాదు. Highways రోడ్లు యింతగా చెడిపోవుకూడా. Heavy traffic వల్ల ఈ రోడ్లు చెడిపోతున్నవి. అందువల్ల sugar cane cess fund నుంచి కొంతభాగము రోడ్లకుగాను ఇవ్వాలని. తతిమ్మాదానికి మేమే ఖర్చు పెట్టుకొంటాము. ఈ సంవత్సరం 30 లక్షలు, మరి 3 సంవత్సరాల వరకు 20 లక్షల రూపాయల చొప్పున మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ని sugar cane factories వున్నవో వాటిసమీపమున వున్న areas ను develop చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వము వచ్చింది. ఆ విధంగా ప్రభుత్వము చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు: Sugar cane fund ఒక్క Highways కేనా లేక branch రోడ్లకు కూడానా?

మిస్టర్ స్పీకర్ : రెంటికి అని వారు చెప్పారు.

శ్రీ యమ్. నరసింగరావు : ఫ్యాక్టరీకి 20 మైళ్ళ లోపున వుండే ఏ రోడ్డు కైనా ఇది వర్తిస్తుంది. నిజామాబాదు area లో sugar factory వుండడము వల్ల నిజామాబాదునుంచి బోధన్‌వరకు కూడా సిమెంట్‌రోడ్డు వేస్తున్నారు. ఇక ప్రతివిషయం చెప్పడము చాల కష్టము. కొన్ని ముఖ్యమైన విషయాలున్నవి. రైల్వే సౌకర్యాల గురించి సభ్యులు మాట్లాడినారు ఇదివరకే ఈ సభలో నేను మనవిచేశాను. అది ఏమంటే - మన ఆంధ్రప్రదేశ్‌లో ఒక రైల్వే జోన్‌ను వేరే ఏర్పాటు చేయడానికి, అది ఈ ప్రభుత్వానికి ఏలాంటి అభ్యంతరము లేదు అని నా మనవి. అదేప్రకారం ఇండియా గవర్నమెంటుకు మళ్ళీ వ్రాసినాము— "మాకు ప్రత్యేక రైల్వేజోన్ యివ్వవలసిందని, లేదా కనీసము ఇప్పుడు బొంబాయిలోవున్న Central Railway జోనల్ Headquarters ను హైదరాబాద్‌కు గాని, సికందరాబాద్‌కు గాని మార్చవలసింద"ని. ఇక్కడ వున్న సౌకర్యాలను గురించి కూడా వ్రాసినాము. ఇక రైల్వే లైన్సును గురించి చెప్పారు. నాగార్జునసాగర్ నుంచి సింగరేణివరకు కొత్తగూడెమ్‌నుంచి విశాఖపట్టణం వరకు ఇంకా ఎన్నెన్నో చెప్పినారు. నేనొక్కటిమాత్రం మనవిచేస్తాను. ఇండియాగవర్నమెంటులో ఇదివరకు హైదరాబాద్ పంపిన proposals ఆంధ్ర గవర్నమెంటు పంపిన proposals వున్నవి. వాటినన్నిటిని వారు చూచి ఏమన్నారంటే — ఎక్కడైతే plan development కోసం industries develop అయినాయో అక్కడ తప్ప మరెక్కడ మేము రైల్వేలైనులు వేయడం లేదని చెప్పినారు. కనుక దీనిని మనము రెండవ పంచవర్షప్రణాళికలో వదలు కొన్నట్లే అని అర్థము. ఈ విషయమై ఇండియా గవర్నమెంటును ఎక్కువ ఒత్తిడిచేసి లాభము లేదని నా అభిప్రాయము. తర్వాత పోర్టుల విషయమై మాట్లాడినారు కొందరు మిత్రులు. కళింగపట్టణము, కొత్తపట్టణము పోర్టులగురించి కొందరు చెప్పారు. నేను మొదటనే మనవిచేసినాను. మన coastal area చాలపెద్దది. పోర్టులు ఎన్నోవున్నవి. అవన్నిటిని develop చేయడం సాధ్యమా ? Traffic అంత వుందా ? అనే ప్రశ్నలు వస్తాయి. కనుక అందులో ముఖ్యమైనవాటిని రెండు లేక మూడు పోర్టులను develop చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. Corruption విషయంలో ఇద్దరు, ముగ్గురు మిత్రులు మాట్లాడినారు. అందరు దేవతలు, అందరూ 'ఫరిస్తే' నని నేను మనవిచేయడం లేదు. ఈ డిపార్టుమెంటులో లంచగొండితనము వుండవచ్చును. దీనిలో తీసేవానికి ఎక్కువ అవకాశముండవచ్చును. పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటులో ఎక్కువ లంచగొండితనముంటుందంటే దానిని [illegible] అంగీకరించడానికి సిద్ధంగా లేను. అన్ని డిపార్టు

మోటులలో వున్నట్లు దీనిలో కూడా వుండవచ్చును. లంచగొండితనము వున్నదని చెప్పడమువల్ల లాభములేదు. నేను ఒకటిమాత్రము సభ్యులకు మనః చేస్తున్నాను. Specific instances ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. అప్పుడు చర్య తీసుకోకపోతే ప్రభుత్వాన్ని అనండి. ఎక్కడైనా specific instance ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లయితే తప్పకుండా చర్య తీసుకుంటాము. గవర్నమెంటు departmental గా enquiry చేయిస్తుంది. తర్వాత సి.ఐ.డి. ex-Branch కి పంపిస్తున్నాము. తర్వాత tribunal కు పంపిస్తున్నాము.ఇవన్నీ జరుగుతున్నాయి. ఇక contract system పై మాట్లాడినారు. నిజమే contract system చాల రోజులనుంచి వున్నది. Contract system తీసివేస్తే వేరే system ఏదైనా వున్నదా అనేది ఒక పెద్ద సమస్య. Labour co-operatives బాగా organise ఐతే ఏదో కొంతవరకు చూడవచ్చును. ఈ contract system లో కొన్ని లోపాలు వున్నవి. ఒక మిత్రుడు "మీరు lowest tender rates పై యిస్తున్నారు. దానివల్ల పని త్వరగా సాగడము లేద"ని చెప్పినారు. ఇందులో కొన్ని కష్టాలు వుండినా అవి తప్పవని మనవిచేస్తున్నాను.

Avenue trees (చెట్లు) విషయంకూడా చెప్పారు. Famine రోడ్ల గురించి చెప్పారు. ఇది పెద్దసమస్య. ఆంధ్రలోను తెలంగాణాలోను కూడా ఇటువంటి రోడ్లున్నాయి. కరువుకాలంలో relief works క్రింద రోడ్లువేయించారు కొంత సామగ్రి అక్కడ ప్రోగుచేశారు, కంకర అక్కడ వేశారు. తరువాత కంకరను ఎత్తుకు పోతుంటారు. ఎవరికి ఆవిషయం పట్టదు. ఈ సమస్యను ఆలోచించవలసినదే. ఈ విషయమై ఇక ఏమీచెప్పకుండా ఆలోచిస్తామని మాత్రం చెబుతున్నాను. ఏమి ఆలోచించవలెనో ఏమో, చూడవలెను. విశ్వేశ్వరరావుగారు highways gangmen గురించి చెప్పారు. మిత్రులతో ఈ విషయాలు చర్చిస్తూనే ఉన్నాము, Highways మేస్త్రీలను provincialise చేయాలనే తీర్మానం తెచ్చామని అన్నారు. కొంతమంది మేస్త్రీలును provincialise చేశాము. నాదగ్గర ఉన్న అంకెలను బట్టి 700 మంది పైచిల్లర మేస్త్రీలున్నారు. ఇందులో 240 మందికి confirm చేశారు, provincialise చేశారు. లోగడచేసుకున్న పరిష్కారం ప్రకారం 421 మందిని కూడా provincialise చేస్తామని మనవిచేస్తున్నాను. మిగిలిన సుమారు 300 మంది విషయంలో seniority మొదలైన విషయాలు చూడవలసి ఉంటుంది. ఆవిషయం కూడా పరిశీలన చేస్తామని మనవిచేస్తున్నాను.

కూలీల విషయం ; వారిని తీసివేస్తుంటారు, మరల ఉద్యోగంలో వేస్తుంటారు. మరల వేసినపుడు తక్కువ జీతంమీద పెట్టుకుంటారు. వారికి సెలవులు లేవని అన్నారు. వారికి కూడా ఆదివారం సెలవు; ఉగాది మొదలైన పండుగలకు సెలవు. వారు work charge establishment కు చెందినవారు. గౌరవ సభ్యులు కోరేది ఏమిటంటే-ఇతర ప్రభుత్వోద్యోగులకు ఉన్న అన్నిహక్కులు - పెన్షన్, సెలవు మొదలైనవి- ఇచ్చి వారిని regularise చేయాలని. ఇది కొంచెం కష్టమైన సమస్య అని నేను భావిస్తాను. తెలంగాణా highways gangmen, ఆంధ్రప్రాంత highways gangmen సర్వీసులను ఒకే పద్ధతిలోనికి తీసుకురావలసియున్నది. కనుక ఏవిధంగా చేయవలెనో ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను. వారివారి నియోజకవర్గాలలోని విషయాలను తెలియజేసిన మిత్రులందరికి విడివిడిగా జవాబుచెప్పడం కష్టం. ఈ డిమాండు మొత్తం తక్కువగా ఉన్నదని కొంతమంది చెప్పారు. రోడ్ల ప్రాముఖ్యం విషయమై ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరంలేదు, ఒప్పుకుంటాము. గౌరవ సభ్యులను తమ కోత తీర్మానాలను ఉపసంహరించుకుని ఈడిమాండును ఏకగ్రీవంగా అమోదించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : 801 కోత తీర్మానాన్ని గోపాలకృష్ణయ్యగారు ఉపసంహరించుకుంటారా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆంధ్రప్రదేశ్ కు ఒక రైల్వే zone ఏర్పాటు చేసే విషయంలో అందరికి ఏకగ్రీవమైన అభిప్రాయం ఉన్నది కాబట్టి ఆవిషయమై specific గా, Central Railway ఆఫీసులు కొన్ని ఇక్కడకు తరలించాలనే విషయంతో కలపకుండా వ్రాయడానికి అంగీకరిస్తారా ?

శ్రీ ఎమ్. నరసింగరావు : ఆవిధంగా వ్రాస్తున్నామని మనవి చేస్తున్నాను.

Demand No. XXVIII-Civil Works Rs. 6,41,89,800

Shri Vavilala Gopalakrishnayya: Mr. Speaker Sir, I beg leave of the House to withdraw my cut motion.

The cut motion, was with leave of the House, withdrawn

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil Works by Rs. 100/-

To discuss the policy of Government on communications.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil Works by Rs. 100/-

గజపతినగరం నియోజక వర్గములో రోడ్ల నిర్మాణమును గురించి ప్రభుత్వం అశ్రద్ధచేసినందులకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil Works by Rs. 100/-

పట్టణములో ప్రభుత్వ ఉద్యోగులకు గురించి గృహములు నిర్మించి, ఆంధ్ర ఉద్యోగులకేయిచ్చి, తెలంగాణా బడ్జెటులో ఖర్చు రాసే ప్రభుత్వ విధానమును విమర్శింపగలందులకు—

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil Works by Rs. 100/-

సూర్యాపేటకు వరంగల్లు ఖమ్మం రోడ్డుతో కలిపే రోడ్డు పధకం గురించి, సూర్యాపేట తాలూకాలో విలేజి రోడ్సు డెవలప్మెంటు స్కీము గురించి.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil Works by Rs. 100/-

ప్రభుత్వ విధానమును విమర్శించుటకు

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

సంగారెడ్డి జిల్లా హెడ్క్వార్టర్సునుండి ఇస్మాయిల్ఖాన్పేట గ్రామము మీదుగా నర్సాపురము తాలుకా హెడ్క్వార్టర్సు వరకు రోడ్డు వేయుటలో ఆలస్యము చేయుచున్నందులకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

చౌటకూరు గ్రామము తాలుకా అందోలు మరియు జోగిపేట మధ్య రోడ్డుపై గల బసనవాగనబడు కాలువపై ఇంతవరకు వంతెన నిర్మించనందులకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

చరిత్రాత్మకమైన కొండాపురం గ్రామమునకు సంగారెడ్డి తాలూకా వెళ్లుటకు ఇంతవరకు రోడ్డు నిర్మాణము జరుగనందుకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

హైవేస్ ఎంప్లాయీస్‌కు 6 రు. లు పెంచకపోవడం గురించి చర్చించుటకు గాను, టెంపరరీ మేస్త్రీలను గ్రాట్యుయిటీ యివ్వకుండా ఉద్యోగాలనుండి తొలగించుటకు గల కారణాలను చర్చించుటకుగాను.

The motion was negatived.

Sri B. Dharma Bhiksham: I demand a division Sir.

The House then divided.

Ayes: 39; Noes: 88;

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

రాకపోకల రహదారుల రోడ్లపై పనిచేసే కూలీలకు ఎక్కువ జీతము మంజూరి అయినది యివ్వకపోయినందులకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to construct a bridge across the Gosthami river in Srungavarapukota, Vizianagaram.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to provincialise Srungavarapukota-Thamarapatti road.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to provincia lise Srungavarapukota—Thamarapatti Road.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the Government's failure to improve the State of the District roads.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To criticise the Government's failure to eradicate corruption, wastage and mismanagement and also to criticise the Government's failure to abolish the contract system in favour of workers co-operatives.

The motion was negatived.

Sri B. Sriramamurthy : I demand a division, Sir.

The House then divided.

Ayes: 39; Noes: 89.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the Government's failure to lay a road from Gurla (Via) Kalavacherla and Kotagandredu to Garikivalasa, in Vizianagaram taluq (Vizag District).

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89 800/- for Civil works by Rs. 100/-

To discuss the failure of the Government to lay a road from Lakkavarapukota (via, Khasapeta, Kotyada to Alamanda in Srungavarapukota taluk (Vizag district).

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800/- for Civil works by Rs. 100/-

To discuss the Government's failure to form a road from Komatipalli to Garbham in Bobbili Cheepurupalli taluq of Srikakulam district and also the Government's failure to repair Salur-Duddigam road from Mamidipalli in Srikakulam district.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100/-

ష్రావేను గ్యాంగు వర్క్‌ర్సులో పి. డబ్ల్యు. డి. అధికార్లు తమ స్వంత పనులకై తీసుకొంటున్న వెట్టిని నిరోధించకపోవడం గురించి చర్చించుటకు

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100/-

హైవేసు అధికార్లు కాంట్రాక్టర్సు, వాటాదార్లుగా చేరి ప్రభుత్వ ధనాన్ని ఆస్థిని, వస్తువులను కాజేస్తున్నా చర్య-ను ప్రభుత్వం చెకప్‌చేసి శిక్షించకపోవడం గురించి చర్చించుటకు గాను.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 6,41,89,800 for Civil works by Rs. 100/-

నల్లగొండ జిల్లాలో గత సంవత్సరం నిర్మాణానికై తీసుకోబడినా రోడ్ల నిర్మాణం తీసుకోకపోవటం, జిల్లా ప్రజల అవసర రీత్యా రోడ్ల నిర్మాణం జరుపక పోవటం గురించి చర్చించుటకుగాను.

The motion was negatived.

Demand No. XLV—Capital Out-lay on Civil Works
Rs 3,74,41,400

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 3,74,41,400 for Capital Outlay on Civil works by Rs. 3,74,41,400

The Govt. continuously, inspite of repeated reminders on the floor of the Assembly, put the items of expenditure on Governor and his pharapharnalia, as charged items though they exceed the allotted amount as found in the President's order and deprives the right of the Assembly to vote such items and as a matter of economy.

The motion was negatived.

Sri P. Sundarayya: I demand a division Sir,

The House then divided.

Ayes 39; Noes : 90.

The motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs. 3,74,41,400 for Capital Outlay on Civil Works by Rs. 100/-

1957-58 లో పోలీస్ గురించి 14,45,900 ఉంటే 1958-59 లో 31,69,100 లు చేర్చి నూటికి నూరు పెంచిన ప్రభుత్వ విధానమును ఖండించగలందులకు.

The motion was negatived.

Mr. Speaker: The question is:

That Government be granted a sum not exceeding Rs. 6,41,89,800- under Demand No. XXVIII-Civil Works.

The motion was adopted.

Mr. Speaker: The question is:

That Government be granted a sum not exceeding Rs. 3,74,41,400 under Demand No. XLV - Capital Outlay on Civil Works.

The motion was adopted.

The House then adjourned till Half Past Eight of the Clock on Tuesday, the 25th March 1958.